అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :184 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 07 - జనవరి - 2026

## కోనసీమ జిల్లా ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావి బ్లోఅవుట్



రెండో రోజూ అదుపులోకి రాని మంటలు

భద్రతా చర్యల్లో భాగంగా 500 కుటుంబాల తరలింపు

సీఎం, డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షస్తున్నారని తెలిపిన ఎంపీ

కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెండో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో రిపేర్ పనులు చేస్తుండగా అధిక పీడనంతో గ్యాస్, ముడి చమురు బయటకు చిమ్మి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో సమీప గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. ఓఎన్‌జీసీ సాంకేతిక నిపుణులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ నిపుణుల సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మిగతా..2లో

## హైదరాబాద్‌కు నిరంతరాయంగా నీరు.. రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్!




ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 140 కిలోమీటర్ల

వాటర్ రింగ్ మెయిన్ నిర్మాణం

ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసిన జలమండలి

త్వరలో ప్రభుత్వానికి డీపీఆర్ సమర్పించి పరిపాలన,

ఆర్థిక అనుమతులు కోరనున్న అధికారులు

గోదావరి, కృష్ణా సహా అన్ని నీటి వనరులను అనుసంధానించి సరఫరా

హైదరాబాద్: భాగ్యనగర ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జలమండలి (ఎవీబొూదీ) ఒక బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. నగరానికి నిరంతరాయంగా, మిగతా..2లో

## కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు



- బాల్కనీలో నిలబడి అందరికీ అభివాదం చేసిన కవిత
- కిందకు వచ్చి అందరినీ పలకరించిన వైనం
- మీరే నా బలం అంటూ కవిత భావోద్వేగం

హైదరాబాద్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో ఆమె అభిమానులు చేరుకున్నారు. ఃతెలంగాణ జాగృతిఃని రాజకీయ శక్తిగా మార్చబోతున్నామని ఆమె ప్రకటించిన వెంటనే, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నేతలు, ఉద్యమ కార్యకర్తలు భారీగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా కవిత తన ఇంటి బాల్కనీలో నిలబడి అందరికీ చేతులు జోడించి అభివాదం చేశారు. తర్వాత కిందకు వచ్చి ప్రతి ఒక్కరినీ పలకరించారు. "ఎలా ఉన్నారు? ఇంట్లో అందరూ బాగున్నారా?" అంటూ యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కాలం నుంచి తన వెన్నంటి ఉండి, మిగతా..2లో

### మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే రైజింగ్ 2047

## శాసనసభలో భట్టి విక్రమార్క

- కఠినమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకెళ్తున్నాం
- క్యూర్, ప్యూర్, రేర్ లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది
- కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్న భట్టి




హైదరాబాద్: మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే తెలంగాణ రైజింగ్-2047 అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మనం కీలమైన మలుపు 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వద్ద ఉన్నామని అన్నారు. 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణకు భారీగా స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని కఠినమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్తున్నట్లు తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ అనే లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, తెలంగాణ రైజింగ్ 2047పై చర్చించాలని ప్రతిపక్షలను కోరుతున్నట్లు చెప్పారు. ఇది రాష్ట్ర, పిల్లల భవిష్యత్‌కు చాలా ముఖ్యమని, 2047పై సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే రైజింగ్ 2047. మనం కీలమైన మలుపు వద్ద నిలబడి ఉన్నాం. 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వద్ద ఉన్నాం. 1.2ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. తెలంగాణకు భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. కఠినమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకెళ్తున్నాం. క్యూర్, ప్యూర్, రేర్ లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించుకుంది. కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. తెలంగాణ రైజింగ్ 2047పై చర్చించాలని ప్రతిపక్షలను కోరుతున్నాం -భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి భవిష్యత్? తరాల కోసమే : పూర్వీకులు స్వచ్ఛమైన ప్రకృతిని వారసత్వంగా అందించారని మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో మాట్లాడారు. రేపటి తరానికి స్వచ్ఛమైన ప్రకృతిని అందజేస్తున్నామా? లేదా అని ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.

- ఉప్పు, నిప్పుగా ఉండే కేసీఆర్, రేవంత్ రెడ్డి భిన్న వైఖరీలను అవలంభిస్తున్నారు.
- ఒకరు పూర్తిగా సైలెంట్ కాగా, మరొకరు దూకుడుగా వ్యవహరిస్తున్నారు.

తెలంగాణ రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే, పార్టీలు, పథకాలు, సంఖ్యలు మాత్రమే కాదు, నాయకత్వ మానసిక శాస్త్రం ను చూడాల్సిందే. ఎందుకంటే ప్రజలు చివరికి ఓ విధానాన్ని కాదు, తమ భావోద్వేగాలకు దగ్గరగా ఉన్న స్వరాన్ని ఎంచుకుంటారు. ఈ కోణంలో చూస్తే, కేసీఆర్ మరియు రేవంత్ రెడ్డి ఇద్దరూ రెండు భిన్నమైన మానసిక ధోరణుల ప్రతినిధులు. ఒకరు ఆత్మనియంత్రణ, మౌనం, సంకేతాల రాజకీయాన్ని నమ్మిన నాయకుడు. మరొకరు ఆవేశం, మాట, బహిరంగ భావోద్వేగాన్ని ఆయుధంగా చేసుకున్న నాయకుడు. ఈ తేడా కేవలం వ్యక్తిగత శైలిలో కాదుబీ అది తెలంగాణ ప్రజల మారుతున్న రాజకీయ మానసికతకు ప్రతిబింబం.

**ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష**

నిన్నటివరకు ఒక లెక్క.. ఇప్పటి నుంచి

## అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!



ఇంకో లెక్క.. రెండేండ్లు ఓపిక పట్టిన.. ఇక నుంచి తోలుతీస్తా, ఇది సర్వ భ్రష్ట ప్రభుత్వం.. తెలివి తక్కువ సర్కారు, మా ప్రభుత్వం పోయాక తట్టెడు మట్టి తీయలేదు. ఇక కాచుకోః అని....బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్... మాటల తూటాలు ఒకవైపు. మరో వైపు... ఃకేసీఆర్.. రాసిపెట్టుకో..నీ కుటుంబాన్ని ఇక అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం...నీది, నీ పార్టీ చరిత్ర ఖతమే.. ఇక గతమే..నన్ను అనవసరంగా గెలకొద్దు..నీ ఫాంహౌసే నీకు జైలు.. చుట్టూరా నా పోలీసులే.. ఇక నిన్ను ప్రత్యేకంగా జైలులో ఎందుకు దమ్ముంటే అసెంబ్లీకి రా.. అన్నింటి పై చర్చిద్దాం....2029లోనూ మళ్లీ మాదే అధికారం.. కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వాగ్ధాటితో మిగతా..2లో

### బీజేపీ అభివృద్ధి చేసిన అప్లికేషన్స్‌నే లో

## ఈసీ ఉపయోగిస్తోంది




- బంగాల్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై మమతా బెనర్జీ ఫైర్?
- ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని ఆరోపణ

ఢిల్లీ : బంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ప్రక్రియపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బంగాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం బీజేపీ ఐటీ సెల్ అభివృద్ధి చేసిన మ్బైల్ అప్లికేషన్స్‌ను ఈసీ వినియోగిస్తోందని సీఎం ఆరోపించారు. మిగతా..2లో

### తొక్కిసలాట కేసు

## టీవీకే అధినేత విజయ్‌కు సీబీఐ

- 41 మందిని బలిగొన్న విషాదంపై సీబీఐ దర్యాప్తు
- జనవరి 12న హాజరుకావాలంటూ టీవీకే చీఫ్‌కు ఆదేశాలు - సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ




ఢిల్లీ : తమిళనాడు ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగంః అధినేత విజయ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ నుంచి పిలుపు వచ్చింది. గత సెప్టెంబర్‌లో కరూర్?లో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఆయనను విచారించేందుకు సీబీఐ సిద్ధమైంది. ఈ కేసులో వివరణ ఇచ్చేందుకు జనవరి 12న (సోమవారం) తమ ఎదుట హాజరుకావాలని విజయ్‌కు సీబీఐ అధికారులు సమన్లు జారీ చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ విషాద ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విచారణ వేగవంతం చేసిన అధికారులు ఇప్పుడు ఏకంగా పార్టీ అధినేతకే నోటీసులు జారీ చేశారు.

**అసలేం జరిగింది?**

సెప్టెంబర్ 27న కరూర్ వేదికగా జరిగిన టీవీకే బహిరంగ సభ పెను విషాదంగా మారింది. ఆ రోజు జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. భద్రతా వైఫల్యాలే దీనికి కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పుడు ఈ మరణాలపై సీబీఐ కూపీ లాగుతోంది.

**సామర్థ్యానికి మించి జనం**

### బాధ్యతను నిర్వర్తించడంలో విఫలం

## దిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థపై ప్రశ్నల వర్షం కురిపించిన సుప్రీంకోర్టు
- రెండు వారాల్లో నిపుణుల సమావేశాన్ని నిర్వహించాలని ఆదేశం



ఢిల్లీ : దిల్లీలో ఎయిర్ పొల్యూషన్ నివారణ విషయంలో ఃవాయు నాణ్యత నిర్వహణ కమిషన్ పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దిల్లీ సరిహద్దుల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి టోల్ ప్లాజాల తాత్కాలిక మూసివేత లేదా తరలింపుపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం జాూవీపై అసహనం వ్యక్తం చేసింది. టోల్ ప్లాజాల తరలింపు లేదా మూసివేత అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కమిషన్ రెండు నెలల సమయం కోరగా, కోర్టు దానిని తీవ్రంగా తప్పుబట్టింది. సీఏక్యూఎం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోంది. ముందు కాలుష్యానికి గల కారణాలను గుర్తించాలని, ఆ తర్వాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. జనవరి 2న సమావేశం నిర్వహించి, మళ్లీ రెండు నెలల సమయం కావాలని అడగడం ఆమోదయోగ్యం కాదు. రెండు వారాల్లో నిపుణుల సమావేశం నిర్వహించాలి. కాలుష్యం తీవ్రత పెరగడానికి గల ప్రధాన కారణాలపై నివేదిక సమర్పించాలి. ఇన్ని రోజులు గడిచినా కాలుష్యానికి గల అసలు కారణాలను గుర్తించారా? పబ్లిక్ డొమైన్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉందని

### ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులు నిర్లక్ష్యం..

## జగన్‌పై మంత్రి నిమ్మల ఫైర్



- రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో మాజీ సీఎం జగన్‌పై మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులను జగన్ నిర్లక్ష్యం చేశారని విరుచుకుపడ్డారు.

అమరావతి, జనవరి 6: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు (వీఅఅఅర్‌వతీ చీఅఎఖ్రీఖ ఘఖఖఖఅఎబ) తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మిగతా..2లో

### కుటుంబం అన్నాక

# సమస్యలు ఉంటాయి

- ఎన్నికల్లో ఎవరికి అవకాశం వచ్చినా అందరూ కలిసి పనిచేయాలన్న కేటీఆర్
- ట్రిక్కెట్ వచ్చే వరకే అసంతృప్తులు ఉండాలన్న కేటీఆర్
- ఫామ్ ఇచ్చాక అందరు కలిసి ముందుకు సాగాలని సూచన



కుటుంబం అంటే సమస్యలు సహజమని, చిన్న చిన్న మనస్పర్థలు, అభిప్రాయ భేదాలు సర్వసాధారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలా లేకపోతే అది కుటుంబమే కాదన్నారు. ఒక ఇంట్లో నలుగురు ఉంటేనే సాయంత్రం వంట విషయంలో ఒకరు వంకాయ, మరొకరు బెండకాయ అని వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తారని, కుటుంబంలో చిన్నపాటి పంచాయితీలు కూడా ఉంటాయని, అయితే వాటిని ఇంటికే పరిమితం చేసి ఆ తర్వాత కలిసిపోవాలని ఆయన సూచించారు. జనగామ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ పోటీకి ఒకరికే అవకాశం ఉంటుందని అన్నారు. ట్రిక్కెట్ వచ్చే వరకు మాత్రమే పార్టీలో అసంతృప్తులు ఉండాలని, ఒకరికి బీఫామ్ ఇచ్చిన తర్వాత అందరూ కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

### జ్యోతి యర్రాజీకి రూ.30 లక్షలు ఆర్థిక సాయం

## అండగా ఉంటామని మంత్రి లోకేశ్ హామీ




- ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 12.96 సెకన్లలోనే లక్ష్యన్ని చేరి సరికొత్త చాంఫియన్‌షిప్ రికార్డు
- వచ్చే ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్న మంత్రి లోకేశ్

అమరావతి : దక్షణ కొరియాలోని గుమి వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం గెలిచిన విశాఖకు చెందిన స్టార్ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్?ను కలిశారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్?లో 12.96 సెకన్లలోనే లక్ష్యన్ని చేరి సరికొత్త చాంఫియన్?షిప్? రికార్డు నెలకొల్పిన జ్యోతి యర్రాజీని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మిగతా..2లో

విజేత



## మొదటి పేజి తరువాయి

### కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి: కేటీఆర్ వ్యాఖ్యలు

మనం ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నామని, బీఫామ్ ఇచ్చిన తర్వాత కూడా పార్టీలో అసంతప్తులు ఉంటే కాంగ్రెస్, బీజేపీలకు విమర్శించే అవకాశం ఇచ్చినట్లవుతుందని ఆయన అన్నారు. బీఫామ్ ఒక్కరికే వస్తుందని, పార్టీ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని టికెట్ ఇస్తుందని కేటీఆర్ అన్నారు. టికెట్ ఎవరికి ఇచ్చినా కళ్ళు మూసుకుని కారు గుర్తుపై ఎవరున్నా వారినే కేసీఆర్‌లా భావించి ఓటు వేయాలని ఆయన కోరారు. కాగా, కవిత బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తూ, కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### హైదరాబాద్‌కు నిరంతరాయంగా నీరు.. రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్!

ఎలాంటి అంతరాయం లేకుండా నీటిని సరఫరా చేసే లక్ష్యంతో ఏకంగా రూ.8,000 కోట్ల అంచనా వ్యయంతో భారీ ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఒక వాటర్ రింగ్ మెయిన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలన్న ఈ ప్రతిపాదనకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) కూడా పూర్తయింది. త్వరలోనే దీన్ని పరిపాలన, ఆర్థిక అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రస్తుత సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రస్తుతం హైదరాబాద్‌లో పాక్షికంగా లీనియర్ పైప్‌లైన్ వ్యవస్థ అమల్లో ఉంది. దీనివల్ల ప్రధాన పైప్‌లైన్‌లో ఎక్కడైనా మరమ్మతులు వచ్చినా లేదా ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినా, ఆ లైన్‌పై ఆధారపడిన లక్షలాది మందికి గంటల తరబడి, కొన్నిసార్లు రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోతోంది. ఉదాహరణకు, ఎల్బీ నగర్ జోన్‌లోని కొన్ని ప్రాంతాలు అక్కంపల్లి రిజర్వాయర్‌పైనే ఆధారపడటంతో 3 నుంచి 4 రోజులకు ఒకసారి మాత్రమే నీటిని పొందుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించి, నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఈ రింగ్ మెయిన్ వ్యవస్థను ప్రతిపాదించారు. కోటిన్నర జనాభాకు చేరువవుతున్న నగరానికి ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది.

ప్రాజెక్ట్ స్వరూపం ఇదే

ఈ ప్రాజెక్టులో భాగంగా ఓఆర్ఆర్ చుట్టూ 140 కిలోమీటర్ల పొడవునా ప్రధాన పైప్‌లైన్ (రింగ్ మెయిన్) నిర్మిస్తారు. దీనికి అనుబంధంగా, ఓఆర్ఆర్‌కు సమీపంలోని అంతర్గత ప్రాంతాలకు నీటిని చేరవేసేందుకు 98 కిలోమీటర్ల పొడవైన రేడియల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ ద్వారా నగరానికి నీటిని సరఫరా చేస్తున్న ఐదు ప్రధాన వనరులైన గోదావరి, కృష్ణా, మంజీరా, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను పరస్పరం అనుసంధానిస్తారు. ఈ అనుసంధానం వల్ల నగరంలోని ఏ ప్రాంతమూ కేవలం ఒకే నీటి వనరుపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఒక మార్గంలో సరఫరాకు అంతరాయం కలిగితే, తక్షణమే మరో మార్గం నుంచి నీటిని మళ్లించి సరఫరాను స్థిరీకరించవచ్చు.

### బాధ్యతను నిర్వర్తించడంలో విఫలం దిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రజలు తమ అభిప్రాయాలను మాకు మెయిల్ చేస్తున్నారు. కమిషన్ ఏం చేస్తోంది? భారీ వాహనాలు కాలుష్యానికి పెద్ద ఎత్తున కారణమవుతున్నాయని అందరికీ తెలుసు. అయితే వాటిని ఎలా నియంత్రించాలి అనేదే మొదటి ప్రశ్న. కాలుష్య సమస్యకు సంబంధించి దశలవారీగా దీర్ఘకాలిక పరిష్కారాలను పరిగణనలోకి తీసుకోవాలి. టోల్ ప్లాజాల అంశాన్ని కూడా సమగ్రంగా పరిశీలించాలి. టోల్ ప్లాజాల సమస్యతో పాటు, కాలుష్య నివారణకు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా దీర్ఘకాలిక పరిష్కారాలను దశలవారీగా అమలు చేయాలిః అని సుప్రీంకోర్టు సూచించింది.

రైతులను నిందించడం సరికాదు : సుప్రీం కోర్టు

బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల దిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలు సులభమని పేర్కొంది. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య పౌరులు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని సీఏక్యూఎంను ఆదేశించింది. కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టారని, అయినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది.

### బీజేపీ అభివృద్ధి చేసిన అప్లికేషన్స్‌నే లో ఈసీ ఉపయోగిస్తోంది

దక్షిణ 24 పరగణ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె ఓటరు జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని అన్నారు. అర్హత కలిగిన ఓటర్లను చనిపోయిన వారిగా పేర్కొంటూ ఓటరు జాబితా నుంచి వారి పేరును తొలగిస్తోందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆరోగ్యం క్షీణించిన వారిని బలవంతంగా విచారణకు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ చర్యలు అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమని మమత తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఈసీకి వ్యతిరేకంగా టీఎంసీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సర్ ప్రక్రియను చట్టవిరుద్ధ, ఏకపక్ష విధానాలతో ఈసీ చేపడుతోందని పిటిషన్‌లో పేర్కొంది. మరోవైపు ఎస్?ఐఆర్? ప్రక్రియ రాష్ట్రంలోని ఓటర్లను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఈసీ అన్ని రకాల తప్పుడు విధానాలను అవలంబిస్తోంది. అర్హత కలిగిన ఓటర్లను ఃచనిపోయినః వారిగా గుర్తించి, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని, వికలాంగులను విచారణలకు హాజరు కావాలని బలవంతం చేస్తోంది. ఈ ప్రక్రియ కోసం ఈసీ, బీజేపీ అభివృద్ధి చేసిన ఐటీ మొబైల్? అప్లికేషన్?లను ఉపయోగించుకుంటోంది. ఇది చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం. ఇది ఇలా కొనసాగకూడదు--

బీజేపీ మార్గదర్శకత్వంలోనే ఎన్నికల సంఘం(ఈసీ) పనిచేస్తోందని అంతకుముందు కూడా మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అదే విధంగా బంగాల్?లో నిర్వహించిన ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చాలా తప్పులున్నాయని పేర్కొన్నారు. చట్టపరంగా ఓటు హక్కు కలిగిన అనేక మంది ఓట్లను తొలగించారని మండిపడ్డారు. కనీసం రెండేళ్లు పట్టే ఓటరు గణన ప్రక్రియ కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటంటూ ప్రశ్నించారు. ఏకపక్షంగా, లోపభూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు (ఎస్?ఐఆర్)?ను బంగాల్‌లో నిలిపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు మమతా ఇదివరకే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత రూపంలో సర్‌ను కొనసాగిస్తే చాలా మంది తమ ఓటుహక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

### తొక్కిసలాట కేసు - టీవీకే అధినేత విజయ్‌కు సీబీఐ సమన్లు

ఘటన జరిగిన రోజు అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. సభ నిర్వహించిన మైదానం సామర్థ్యం కేవలం 10,000 మంది మాత్రమే. కానీ అక్కడికి ఏకంగా 30,000 మందికి పైగా జనం పోటెత్తారు. నిర్వాహకులు సరైన అంచనా వేయలేకపోయారు. కనీసం ఆహారం, తాగునీటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో జనం ఆకలిదప్పులతో అలమటించారు. ఇది కూడా తొక్కిసలాట తీవ్రత పెరగడానికి ఒక కారణమైంది.

విజయ్ ఆలస్యం, సహనం కోల్పోయిన జనం

విజయ్ రాక ఆలస్యం కావడం వల్లే పరిస్థితి చేయి దాటిపోయిందని అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం విజయ్ మధ్యాహ్నం 12 గంటలకు వేదిక వద్దకు రావాల్సి ఉంది. కానీ ఆయన వచ్చేసరికి సాయంత్రం 7 గంటలు అయ్యింది. దాదాపు 7 గంటల పాటు జనం ఎండలో, ఆకలితో పడిగాపులుగాశారు. ఆయన వచ్చే సమయానికి జనసంద్రం వెల్లువలా మారింది. ఆయన ప్రచార రథంతో పాటు బయట నుంచి కూడా జనం ఒక్కసారిగా తోసుకువచ్చారు.

చెప్పులు విసిరారు, చెట్లు ఎక్కారు

విజయ్ రాకతో అక్కడ గందరగోళం నెలకొంది. ఆయన్ను చూసేందుకు జనం చెట్లు, ఇళ్ల పైకప్పులు ఎక్కారు. కరెంట్ స్తంభాలు కూడా ఎక్కడంతో, షాక్ కొట్టకుండా అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చీకటి పడటం, తోపులాట జరగడంతో పరిస్థితి అదుపు తప్పింది.

### కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు

ఇప్పుడు కష్టకాలంలో కూడా మద్దతుగా నిలిచిన ఉద్యమకారులను చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు. కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆమె గొంతు కంపిస్తూ "మీరు లేకపోతే నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. మీరు నా బలం" అంటూ మాట్లాడారు. ఈ సందర్భంలో అక్కడి పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమోగాయి. ుజై తెలంగాణ... కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి... తెలంగాణ జాగృతి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. "ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవితకు అండగా ఉంటాం. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల కోసం పనిచేస్తాం" అని నినదించారు. మరోవైపు, రాజకీయ శక్తిగా అవతరించబోతున్నామంటూ కవిత చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయింది. కవిత రాజకీయ పార్టీని ప్రకటిస్తే... రాష్ట్ర రాజకీయ సమీకరణలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### కోనసీమ జిల్లా ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావి బ్లోఅవుట్

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి - ఇరుసుమండ బ్లోఅవుట్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు.ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో సమావేశం : మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

### పచ్చని కోనసీమ నిప్పుల కొలిమిగా - తరచూ భయపెడుతున్న బ్లోఅవుట్‌లు

అసలేటం జరిగిందంటే : పచ్చని కోనసీమలో బ్లోఅవుట్ ప్రజలను మరోసారి భయభ్రాంతులకు గురి చేసింది. భీకర ధ్వనితో పేలుళ్లు, ఎగసిన మంటలతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో



స్థానికులు ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలోని మోరి-5 డ్రిల్లింగ్ సైటులో సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో గ్యాస్ లీకేజీ ఆరంభమైంది. 12.35 గంటలకల్లా నిప్పు తోడవడంతో 30 మీటర్ల ఎత్తున అగ్నిజ్వాలలు ఎగసిపడ్డాయి. ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హఠాత్పరిణామంతో సమీపంలోని ఇరుసుమండ, లక్కవరం గ్రామస్థులు తల్లడిల్లిపోయారు. గ్యాస్ పీడన స్థాయి అంచనా తప్పి : ఇరుసుమండ సమీపంలోని మోరి-5 సైటులో 1993లో గ్యాస్, చమురు నిక్షపాల వెలికితీత ప్రారంభమైంది. తర్వాత కాలంలో ఈ బావిలో నిక్షపాల పీడన స్థాయి తగ్గిపోయి నీరు ఎక్కువగా వచ్చింది. ఇందులో నిక్షపాల వెలికితీతకు 2024లో డీప్ ఇండస్ట్రీ లిమిటెడ్ కంపెనీకి లీజుకు అప్పగించారు. తాజాగా 2,700 మీటర్ల లోపల కొత్త జోన్‌లోకి వెళ్లేటప్పుడు లాగింగ్ టూల్ టెస్టింగ్ ద్వారా బాంబింగ్ ప్రక్రియ నిర్వహించారు. సోమవారం అనూహ్యంగా 2,500 పీడన స్థాయి (పీఎస్ఐ)లో గ్యాస్ బయటకు రాగా నియంత్రించేందుకు మికల్ మడ్ పంపింగ్ ప్రక్రియ చేపట్టారు. పీడన స్థాయి విపరీతంగా ఉండటం, మడ్ పంపింగ్ అదుపు చేయకపోవడంతో గ్యాస్ భారీగా ఎగజిమ్మింది. బ్లో అవుట్ ప్రివెంటర్ (బీవోపీ) ను నియంత్రించే స్థాయిని మించి అది బయటకు రావడంతో సిబ్బంది వెంటనే అక్కడి నుంచి బయటకు వచ్చేశారు. బీవోపీ వద్ద రాపిడికి అగ్నికీలలు, రెండు సార్లు పేలుళ్లు తోడవడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం భగ్గుమంది. గ్యాస్‌తో పాటు మంటలు ఒకేసారి వ్యాపించి ఉంటే అక్కడ పని చేస్తున్న వారికి ప్రాణనష్టం జరిగేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## జ్యోతి యర్రాజీకి రూ.30 లక్షలు ఆర్థిక సాయం - అండగా ఉంటామని మంత్రి లోకేశ్ హామీ

**మొదటి పేజి తరువాయి**

అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిప్రతిష్టలను పెంచారని ప్రశంసించారు. జ్యోతి యర్రాజీ కుటుంబ యోగ క్షేమాలను మంత్రి నారా లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఒలింపిక్స్?లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఇందుకు అన్ని విధాలా తాము అండగా నిలుస్తామని లోకేశ్? హామీ ఇచ్చారు. కసి, పట్టుదల వల్లే ఈ స్థాయికి వచ్చారని, భవిష్యత్?లో దేశం మొత్తం తన వెంట నిలుస్తుందని లోకేశ్? భరోసా ఇచ్చారు. వచ్చే ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధత కోసం జ్యోతి యర్రాజీకి రూ.30.35 లక్షల ఆర్థిక సాయాన్ని లోకేశ్? చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు. ఛాంపియన్‌షిప్ రికార్డును తిరగరాసిన జ్యోతి : అదిరే ప్రదర్శనతో ఆసియా అథ్లెటిక్స్‌లో వరుసగా రెండో స్వర్ణం సాధించింది. ఈ సారి ఛాంపియన్‌షిప్ రికార్డుతో గెలవడం విశేషం. 100 మీటర్ల హర్డిల్స్ రేసును జ్యోతి 12.96 సెకన్లలో ముగించి సత్తా చాటుకుంది. 1998లో ఓల్గా షిషిజినా (కజకిస్థాన్)లో, 2011లో సున్ యావీ (చైనా)లో నెలకొల్పిన ఛాంపియన్‌షిప్ రికార్డు (13.04 సెకన్లు)ను తిరగరాసింది. 2023లోనూ జ్యోతి స్వర్ణ పతకాన్ని(13.09) సాధించింది. 100 మీ హర్డిల్స్‌లో వరుసగా రెండు, అంతకంటే ఎక్కువసార్లు పసిడి పతకాలు సాధించిన అయిదో క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ. ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా : విశాఖకు చెందిన జ్యోతి యర్రాజీ ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా అంతర్జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఇప్పటి వరకు తొమ్మిది సార్లు జాతీయ రికార్డులు తిరగరాసింది. 20కి పైగా అంతర్జాతీయ పతకాలు సాధించింది. ఇప్పటికే భారత్‌లో వేగంగా పరిగెత్తే మహిళా హర్డ్‌లర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ప్రేక్షకులు లేకున్నా: ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్ 12.96 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణం సాధించింది. 13 సెకన్లలోపు దీన్ని సాధించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. స్టేడియంలో అంతగా ప్రేక్షకులు లేకున్నా ఆమె అద్భుత ప్రదర్శనతో దేశానికే గర్వకారణంగా నిలిచింది. దీంతో సామాజిక మాధ్యమాల్లో ఆమె పేరు మార్మోగిపోయింది. ఇన్ని రికార్డులు, పతకాలు సాధిస్తున్నా ఇప్పటికీ తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభించట్లేదని క్రీడాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శనివారం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో



ఘన సన్మానం జరిగింది. లోకేశ్‌ను కలిసిన వెయిట్ లిఫ్టర్ చంద్రిక : ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్‌ను గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్, క్రీడాకారిణి బొల్లినేని చంద్రిక సోమవారం కలిశారు. ఇటీవల తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో జరిగిన ఆసియా ఓపెన్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన ఆమెను మంత్రి అభినందించారు. గతంలో కూడా ఆమె అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పతకాలు సాధించారు. అందులో 2018 ఆసియా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు కాంస్య పతకాలు సాధించారు. అంతేకాకుండా 2017 కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం వంటివి కూడా కైవసం చేసుకున్నారు.

## ఐదేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులు నిర్లక్ష్యం.. జగన్‌పై మంత్రి నిమ్మల ఫైర్

**మొదటి పేజి తరువాయి**

రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభించారంటూ ఫైర్ అయ్యారు.

ఏ ప్రాజెక్ట్ చెప్పినా గుర్తొచ్చేది వారే...

రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజలు మరింత ఆలోచనాపరులని, దిట్టలని... జగన్ అబద్ధాలను వారు నమ్మరన్నారు. రాయలసీమ కోసం ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహరించారని గుర్తుచేశారు. రాయలసీమ కరవుకు సాగునీరే శాశ్వత పరిష్కారమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభించారని.. చంద్రబాబు వాటిని కొనసాగించారన్నారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

రిజర్వాయర్లు కళకళ..

ఒక సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టులలో 86 శాతం నీరు నిల్వ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాంప్ కోసం నిల్వ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలాడేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళామని నిమ్మల రామానాయుడు చెప్పారు.

### ఐదేళ్లలో నిర్లక్ష్యం...

2019 - 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడుతుందని చెప్పినా జగన్ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరినైనా పరామర్శించారా అంటూ నిలదీశారు.

ఆ ప్రాజెక్ట్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు..

నాడు చంద్రబాబు ఊరూవాడా తిరిగి బాధితులకు భరోసా, ధైర్యం ఇచ్చారన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రుంగిపోయిందని అధికారులు చెబితే ఎందుకు పట్టించుకోలేదని జగన్‌ను నిలదీశారు. ఘోరకల్లు రిజర్వాయర్‌లో నీటిని నింపితేనే మిగిలిన ప్రాజెక్టులు నిండుతాయని.. అయినా ఆ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని... అలాంటిది జగన్ ఎలా రాయలసీమ గురించి మాట్లాడుతారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా..

అవుకు రిజర్వాయర్ బండ్ కూలిపోతే తాము వెంటనే బాగుచేశామని మంత్రి అన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల భద్రత విషయంలో తుంగభద్ర ప్రాజెక్టు గేట్‌లు కొట్టుకుపోతే అక్కడికి కన్నమనాయుడును పంపారని గుర్తుచేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీరు ఉండగానే స్టాప్ లాక్ గేట్‌ను ఐదు రోజుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లాంజ్ పూల్‌కు ప్రమాదమని చెబితే ఎందుకు జగన్ మరమ్మత్తులు చేయలేదని ప్రశ్నించారు. కూటమి వచ్చాక దానికి రూ.203 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

**మొదటి పేజి తరువాయి**

పల్లె ప్రచారంలో ఆయన పాటలదే జోరు

మౌనం నాయకత్వ లక్షణం.. డేంజర్ కూడా

కేసీఆర్ నాయకత్వం ఉద్యమ దశలో భావోద్వేగాలతో మొదలైనా, అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా స్టే?ట్స్‌మన్ మోడ్‌లోకి మారింది. మాటలు తగ్గాయి, ప్రకటనలు పరిమితమయ్యాయి, నిర్ణయాలు వ్యవస్థల ద్వారా వెళ్లాయి. ఇది పొలిటికల్ సైకాలజీలో చెప్పే స్వీయ నియంత్రిత నాయకత్వం. భావోద్వేగాలను బహిరంగంగా ప్రదర్శించకపోవడం, "నేనున్నాను" అనే నిశ్శబ్ద భరోసా ఇవ్వడం... ఒక దశలో ప్రజలకు ఇది బలంగా పనిచేసింది. ఆయన మౌనం, స్పందించకపోవడం కూడా "బలమైన నాయకుడి లక్షణం"గా భావించబడింది. ఫలితాలు కనిపించినంతకాలం, ఆ మౌనం అధికారానికి రక్షణగా నిలిచింది.

మై డియర్! విష్ యు హ్యాపీ కుప్పిగంతుల న్యూ ఇయర్!!

మౌనం ప్రమాదకరం కూడా..

అయితే కాలం గడిచేకొద్దీ అదే మౌనం మరో అర్థం తీసుకుంది. ఫలితాలపై సందేహాలు పెరిగినప్పుడు, విమర్శలు ఎక్కువైనప్పుడు, ప్రజలు నాయకుడి గొంతు వినాలనుకున్నారు. పొలిటికల్ సైకాలజీలో ఒక సూత్రం ఉంది. ఫలితాలు కనిపిస్తున్నంతవరకు మౌనం పనిచేస్తుంది. ఫలితాలపై నమ్మకం తగ్గిన క్షణం నుంచే, మౌనం దూరంగా ఉండటంగా అనిపిస్తుంది. తెలంగాణలో ఇదే మానసిక మలుపు చోటు చేసుకుంది. స్థిరత్వం, క్రమశిక్షణ ఒక దశలో భరోసా ఇచ్చినా, అదే స్థిరత్వం కాలక్రమేణా స్తబ్దతగా మారింది. "మార్పు ఎప్పుడు" అనే ప్రశ్న ప్రజల మనసుల్లో పుట్టింది.

నూతన ఒరవడికి నాంది!

మన గొంతే ఆయన గొంతు...

ఇక్కడే రేవంత్ రెడ్డి రాజకీయంగా ఎదిగారు. ఆయన శైలి పూర్తిగా భిన్నం. బహిర్ముఖ వ్యక్తిత్వం, ఆవేశం, కోపం, ఉత్సాహం. ఇవన్నీ దాచకుండా బయటపెట్టడం. దీన్ని పొలిటికల్ సైకాలజీలో భావోద్వేగ అనుకరణగా పిలుస్తారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, కోపం, నిరాశ.. అవే భావాలు నాయకుడి మాటల్లో ప్రతిధ్వనిస్తే, ప్రజలకు "మన గొంతే ఆయన గొంతు" అనే అనుభూతి కలుగుతుంది. ఇది తర్కానికి మించి భావోద్వేగ స్థాయిలో పనిచేస్తుంది. అందుకే ఆయన మాటలు కొందరికి అతిగా అనిపించినా, పెద్ద వర్గానికి మాత్రం అవి నిజాయితీగా, ప్రత్యక్షంగా అనిపించాయి. ఈ రెండు శైలుల ప్రభావం ప్రజల మానసిక పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. స్థిరత్వం కోరుకునే కాలంలో మౌన నాయకత్వం బలపడుతుంది. మార్పు కోరుకునే కాలంలో ఆవేశ నాయకత్వం ఆకర్షణీయంగా మారుతుంది. తెలంగాణ ప్రజల మానసికత ఈ రెండు దశలను అనుభవించింది. ఉద్యమానంతర తొలి దశలో భరోసా కావాలి. అక్కడ కేసీఆర్ మోడల్ పనిచేసింది. దీర్ఘకాల పాలన తర్వాత అలసట, అసంతృప్తి పెరిగినప్పుడు. రేవంత్ రెడ్డి మోడల్‌కు స్థలం ఏర్పడింది. ఇది కేవలం రాజకీయ మార్పు కాదు, ఇది కలెక్టివ్ పొలిటికల్ సైకాలజీలో వచ్చిన మార్పు.

### అధికారంలోకి వచ్చాక మౌనం ప్రమాదకరం

అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకత్వ మానసికత మారుతుందా అనేది ఆ పొలిటికల్ సైకాలజీ స్పష్టంగా చెబుతుంది. అధికారం వ్యక్తిత్వపు వ్యక్తీకరణగా మారుతుంది. కేసీఆర్ దీనిని క్రమంగా నేర్చుకున్నారు. ఆవేశాన్ని పూర్తిగా వదలలేదు, కానీ దాన్ని వ్యవస్థల వెనుక దాచారు. నిర్ణయాలు గదుల్లో, ప్రకటనలు మితంగా. దీనివల్ల పాలనలో స్థిరత్వం వచ్చింది, కానీ ప్రజలతో భావోద్వేగ దూరం కూడా పెరిగింది. రేవంత్ రెడ్డి విషయంలో ప్రస్తుతం ఈ మార్పు దశ కొనసాగుతోంది. అధికారంలోకి వచ్చినా ఆయన ఆవేశ వ్యక్తీకరణ తగ్గలేదు. ఇది ప్రజలతో కనెక్ట్ కొనసాగించడానికి సహాయపడుతోంది. అదే సమయంలో మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నది. దీర్ఘకాలంలో ఇదే శైలి కొనసాగితే ఆవేశ పూరితపాలనగా మారిపోయే ప్రమాదం ఉంటుంది.

## మన పిల్లల భవిష్యత్‌ను నిర్దేశించేదే రైజింగ్ 2047 - శాసనసభలో భట్టి విక్రమార్క

**మొదటి పేజి తరువాయి**

మనం వారసత్వంగా ఇచ్చిన సంపద వారి ప్రాణాలను కాపాడుతుందా? అని ప్రకృతి ఒకసారి నాశనమైతే తిరిగి తీసుకురాలేమని తెలిపారు. భవిష్యత్‌తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించడం మన బాధ్యత అని స్పష్టం చేశారు. రేపటి తరాల భవిష్యత్, నేల మనుగడ కోసం హిల్ట్‌పాలసీ తీసుకొస్తున్నామని వివరించారు. హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. తమపై బురద చల్లాలని విమర్శలు చేసేవారు ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు. హిల్ట్‌పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం నివాసప్రాంతంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారని, నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తామని స్పష్టం చేశారు. జీడిమెట్ల, ఉప్పల్, సనత్‌నగర్, చర్లపల్లి ప్రాంతాలు ఇండస్ట్రియల్ జోన్లుగా ఉండేవని, ఒకప్పుడు జనావాసాలకు దూరంగా ఉండేవని తెలిపారు. 50 ఏళ్లలో హైదరాబాద్ మహానగరంగా విస్తరించిన నేరథ్యంలో ఒకప్పటి నగర శివారు ప్రాంతాలు ప్రస్తుతం రెసిడెన్షియల్ కాలనీస్‌గా మారాయని అన్నారు. భూగర్భజలం విషపూరితం అవుతోంది : ప్రస్తుతం పరిశ్రమలకు పక్కనే అపార్టుమెంట్లు ఉన్నాయని, పరిశ్రమల నుంచే వచ్చే పొగను ప్రత్యక్షంగా పీలుస్తున్నామని శ్రీధర్ బాబు చెప్పారు. పరిశ్రమలు, రెసిడెన్షియల్ ప్రాంతాలకు మధ్య బఫర్‌జోన్లు లేవని, బఫర్‌జోన్లు లేకపోవడం వల్ల ఎల్జీ పాలిమర్స్, భోపాల్ గ్యాస్ దుర్ఘటనలు జరిగినట్లు గుర్తుచేశారు. నగరంలోని భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నాయన్న శ్రీధర్ బాబు పారిశ్రామిక రసాయనాల వల్లే



భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు చేరాయని తెలిపారు. ఇప్పటికీ మేల్కొకపోతే హైదరాబాద్ కూడా దిల్లీ లాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. హిల్ట్‌పాలసీ విషయంలో శాసన సభ్యులు రాజకీయాలు పక్కనపెట్టాలని, చైనాలో బ్లూస్కై పాలసీ ద్వారా భారీ పరిశ్రమలను నగరం అవతలివైపునకు తరలించారని శ్రీధర్ ?బాబు గుర్తు చేశారు. పారిశ్రామిక ప్రగతి కంటే ప్రజల ప్రాణాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. దిల్లీలో నివాసాల మధ్య ఉన్న 168 పరిశ్రమలను తరలించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రాతిపదికన హిల్ట్‌పాలసీ తీసుకొచ్చినట్లు వివరించారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు ఓఆర్ఆర్ లోపల ఉండకూడదని హిల్ట్‌పాలసీ తీసుకొచ్చామన్నారు. హిల్ట్‌పాలసీ తాము కొత్తగా చేస్తున్నది కాదని, దీని కోసం విస్తృతంగా చర్చలు జరిగాయన్నారు. వనరులు సమకూర్చేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని, హిల్ట్‌పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాలుష్యం నుంచి రక్షించాలనేదే మా లక్ష్యం : జీవోఎంఎస్ 19కు సంబంధించి లీజ్ ల్యాండ్స్‌పై ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చిందని శ్రీధర్?బాబు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉండేలా పాలసీ తీసుకువచ్చిందని, స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తామన్నారు. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తల భూములను ప్రభుత్వానివని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీకి రహస్య అనుబంధం ఉందని శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారం నమ్మకుండా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించారని చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచారని అన్నారు. హిల్ట్‌పాలసీ పారదర్శకంగా ఉండేలా చర్యలు చేపడతామన్న ఆయన ప్రతిపక్షలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి....







**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ రెబ్బెన గంగాపూర్ జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ ఐ.పి.ఎస్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ ఐ.పి.ఎస్ మంగళవారం రోజున రెబ్బెన మండలంలోని గంగాపూర్ దేవాలయంను సందర్శించి రానున్న జాతరను శాంతియుతంగా సాఫీగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఏఎస్పీ దేవాలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి జాతర ఎక్కడ ఎలా విజయవంతంగా నిర్వహించాలనే విషయాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు గుంపుల నియంత్రణ ట్రాఫిక్ నిర్వహణ భద్రతా ఏర్పాట్లు అత్యవసర సేవలు భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు పార్కింగ్ ప్రాంతాలు ఊరేగింపు మార్గాలు సున్నిత ప్రాంతాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు జాతరను శాంతియుతంగా క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఏఎస్పీ చిత్తరంజన్ ఐ పి ఎస్ తెలిపారు పోలీసులకు సహకరించి సూచనలను పాటించడం ద్వారా జాతర విజయవంతానికి తోడ్పడాలని ప్రజలను కోరారు అనంతరం సర్పంచ్ వెంకటేశం చారి ఏ ఎస్ పి చిత్తరంజాన్ సీఐ సంజయ్ ఎస్ ఐ వెంకట కృష్ణ చాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ సంజయ్ ఎస్సై వెంకట కృష్ణ గంగాపూర్ సర్పంచ్ వొలువోజు వెంకటేశం చారి ఉప సర్పంచ్ లెండుగురే ఇస్తారి లక్ష్మపుర్ సర్పంచ్ చౌదరి సుభాష్ మాజీ ఎంపీటీసీ కోవూరి శ్రీనివాస్ మరియు గంగాపూర్ యువత ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మహిళల కోసం మహిళలతో ఏర్పడినది పరకాల ఇందిరా మహిళా డైరీ**

**పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల సమావేశాన్ని నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి**





**అక్షర విజేత/ హన్మకొండ మంగళవారం :** హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు డిఆర్ డి ఏ అధికారులు పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తి సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల తో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళలు అంటే ఆత్మవిశ్వాసానికి,నమ్మకానికి ప్రతిరూపమని అన్నారు. మనందరికీ భయం బాధ్యత ఉంటేనే ముందుకు వెళ్తామన్నారు.పరకాల ఇందిరా మహిళా డైరీకి ప్రస్తుతం10వేల మందికి పైన సభ్యత్వం, వాటదనం కట్టి ఉన్నారని అన్నారు.గేదలు లేని వారికి సబ్సిడీతో లోన్లు, గడ్డి విత్తనాలు ఇప్పిస్తామని, మందులు, తక్కువ ధరలో దాన, గేదెల పెంపకం, డైరీ నిర్వహణ తదితర సౌకర్యాలను ఇప్పిస్తామన్నారు.వెటర్నరీ వైద్యుల సేవలు ప్రతి గ్రామంలో ఉండేలా చర్యలు చేపడతామన్నారు.ముల్కనూరు డైరీ కి సంబంధించిన వారితో శిక్షణ ఇప్పిస్తామని, పశువులకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. 70 సంవత్సరాల లోపు మహిళలు సభ్యత్వం తీసుకోవడానికి అర్హులని తెలిపారు. చిన్న రైతులు, చిన్న కుటుంబాలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పరకాల ఇందిరా మహిళా డైరీ కృషి చేస్తుందని అన్నారు. మొత్తం డైరీ పరిధిలో 58 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉన్నాయని అన్నాడు. డైరీ కి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోకి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యం



**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.**





**అక్షర విజేత ఖమ్మం :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎస్ సి సెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, విశిష్ట అతిథిగా రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని జిల్లా ఎస్ సి సెల్ కమిటీ సభ్యులు,అన్ని మండల ఎస్ సి సెల్ అద్యక్షులతో సమావేశం నిర్వహించనైనది. అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన 70 మంది దళిత సర్పంచ్ లకు జిల్లా ఎస్ సి సెల్ ముఖ్య అతిథులుగా హజరైన నూతి సత్యనారాయణ గౌడ్, రాయల నాగేశ్వరరావు లతో కలిసి సన్మానించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత సర్పంచ్ ల గా ఎన్నిక కావడానికి తోడ్పడిన రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సహచర మంత్రివర్గ సభ్యులకు, శాసనసభ,శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలియజేసినారు.అదే విధంగా జిల్లాలో ఎస్ సి సర్పంచ్ ల గెలుపుకు కారకులైన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సర్పంచ్ లుగా ఎన్నికైన అందరూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, రాష్ట్ర కిసాన్ నాయకులు దాసరి దానియేలు, జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా యువజన కాంగ్రెస్,సేవాదళ్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ ముళ్ళపూడి సీతారాములు, కొండూరి కిరణ్,యన్ ఎస్ యు ఐ నాయకులు యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం- నల్లమల సాగర్ అనుసంధానం పై బహిరంగ లేఖ

**కుహానా మేధావులకు బాడుగ మేథవులకు టీవీ చర్చల్లో సెంటీమంటలు రాజేసే వారికి బహిరంగ సవాల్.**

**మందడపు సుధాకర్ రైతు నాయకుడు ఖమ్మం.**



**అక్షర విజేత ఖమ్మం:** 2022....4,210 టి ఎం సి 1986.....3000 టి ఎం సి ఈ గణాంకాలు చూస్తే ప్రతి ఏటా సముద్రంలో గోదావరి నీళ్ళు మూడు వేల టీ ఎం సీ లు యావరేజ్ గా కలుస్తాయని సెంట్రల్ వాటర్ కమిషన్ గణాంకాలు 78 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు అయినా నేటికీ కేటాయించిన గోదావరి జలాలు ఇంతవరకు వాడే స్థితి తెలంగాణ లో లేదు.సముద్రంలో కలిసే గోదావరి జలాలను చంద్రబాబు ఎంతో లాంగ్ విజన్ తో పోలవరం నుంచి నల్లమల ప్రాజెక్ట్ కు తరలించి గోదావరి కృష్ణా నదుల అనుసంధానంగా భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా భగీరథ ప్రయత్నం చేస్తుంటే తెలంగాణ కు ఎలా నష్టం? పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్ ను సీఎం రేవంత్ రెడ్డి, స్వాగతిస్తే రెండు తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే కాదు దేశ చరిత్రలో ఆదర్శ రాజకీయాలకు బాటలు వేసిన రాజనీతిజ్ఞుడు గా చరిత్రలో నిలుస్తారు.అలా కాకుండా కొందరు కాంగ్రెస్ మంత్రులు మాదిరి బీ.అర్.ఎస్ ట్రాప్ లో పడితే చరిత్ర క్షమించదు.రేవంత్ రెడ్డి కేసీఆర్ సెంటిమెంట్ రాజకీయ కుట్రలను చేదించి రెండు తెలుగు రాష్ట్రాల వారు మెచ్చేలా గోదావరి వరద జలాలపై అభ్యంతరం తెలపకూడదు.సీఎం రేవంత్....కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి . బండి సంజయ్ జాతీయ పార్టీ నేతలుగా ఆలోచన చేస్తారా? కేసీఆర్ సెంటిమెంట్ రాజకీయ ఉచ్చులో పడతారా?నాటి కేసీఆర్ మాటలు నీటి మూటలేనా? జగన్ సీఎం గా ఉన్నపుడు రోజా ఇంట్లోతరువాత ప్రగతి భవన్ లో జగన్ తో అలాయ్ భలాయ్ చేసుకుని రాయలసీమ ను రత్నాల సీమ చేస్తానన్నపుడు గడీల బానిస బాడుగ మేథవులు నిద్ర పోయారా?నాడు కేసీఆర్ చెప్పింది అక్షర సత్యం,ఏటా మూడు వేల టీ ఎం సీ ల గోదావరి జలాలు సముద్రం పాలవుతున్నాయని పోలవరం టూ ప్రకాశం బ్యారేజ్ అక్కడ నుంచి పులిచింతల అక్కడ నుంచి నాగార్జున సాగర్ అక్కడ నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్ వరకు గోదావరి వరద జలాలు తరలించి రెండు తెలుగు రాష్ట్రాలు సస్య శ్యామలం చేయాలనే కేసీఆర్ ఆదర్శం ఇపుడు ఏమైంది? జగన్ అధికారం పోయేసరికి చంద్రబాబు పై ద్వేషం తో గోదావరి నీళ్ళ దోచుకు పోతున్నారని నీతి మాలిన రాజకీయం,ఇదేనా మీరు దేశ రాజకీయాల్లో తెస్తానన్న గుణాత్మక రాజకీయం? బీ.అర్.ఎస్ నీళ్ల రాజకీయం ట్రాప్ లో పాపం కాంగ్రెస్ బీ. జే పి లో కొందరు ఎందుకు ట్రాప్ లో పడ్డారు అనేది అంతుపట్టని విషాదం? చంద్రబాబు భగీరథ ప్రయత్నం తెలంగాణ కు మేలు. నీళ్ల మంటలు రాజేసే నేతలు దోసిట్లు అడ్డుపెట్టినా ఏటా మూడు వేల టీ. ఎం సీ ల గోదావరి వరద జలాలను ఆపలేరు. తెలంగాణ కు ఎంత అవసరం? కాళేశ్వరం కూలేశ్వరం గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేసినట్లు ....కాళేశ్వరం లేకుండానే తెలంగాణలో దేశంలో ఎక్కడ లేని విధంగా ధాన్యం ఉత్పత్తి లో మొదటి స్థానంలో ఉన్నాం.భవిష్యత్ లో..500 ఏళ్ల వరకైనా వెయ్యి టీ. ఎం సీ లు వాడే పరిస్థితులు ఉంటాయా? తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం లో కోటిన్నర ఎకరాలు సాగు భూమి ఉంది.....ఎంత సాగు నీరు అవసరం ..ఒక్క..టీ. ఎం సీ తో పది వేల ఎకరాలు సాగు చేయొచ్చు. వెయ్యి టీ. ఎం సీ లతో కోటి ఎకరాలు సాగు నీరు అందుతుంది కానీ ఆ స్థాయిలో ప్రాజెక్ట్ లు లేవు వర్షాధారం గా చెరువులు వాగులు వంకలు కింద ఇప్పటికే తెలంగాణ లో ఇరిగేషన్ పెరిగింది. పోలవరం నల్లమల అనుసంధానం వల్ల రాయలసీమ ప్రాజెక్ట్ లు ఆగస్ట్ నాటికి నింపుతారు.కృష్ణా నీళ్ల పై ఆధారపడకుండా వానాకాలం సాగు కు గోదావరి నీళ్ళు ఉండటంతో కృష్ణా బేసిన్ లో శ్రీశైలం నాగార్జున సాగర్ నీళ్ళు ఆంధ్రాకు వినియోగం తగ్గితే తెలంగాణ కు మేలే కదా. ఒకవేళ గోదావరి కృష్ణా లింక్ ప్రాజెక్ట్ లేకపోతే .శ్రీశైలం నాగార్జున సాగర్ నీళ్ల కోసం ఆంధ్ర తెలంగాణ కొట్లాట కు ముగింపు ఎన్నడు? గోదావరి వరదల సమయంలో ఏటా మూడు వేల టీ ఎం సీ లు వృథగా సముద్రం పాలవుతుంటే అందులో 200 టీ. ఎం సీ లు రాయలసీమ సాగు నీటి కష్టాలు తీర్చాలని చంద్రబాబు చేసే భగీరథ ప్రయత్నం పై కళ్ళ మంటతో బీ.అర్.ఎస్ చేసే నీళ్ల రాజకీయం ఉచ్చులో సీఎం రేవంత్ రెడ్డి పడకుండా దేశ చరిత్రలో నిలిచేలా జాతీయ పార్టీ నాయకుడు గా రాజనీతిజ్ఞుడు గా ఆలోచన చేసి దిగువ రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ తలపెట్టిన గోదావరి కృష్ణా నదుల అనుసంధానం కు స్వాగతం తెలిపి. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో వెళ్లేలా బాటలు వేయాలని రైతాంగం పక్షన విన్నపం.

# అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆందోళన





**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గా విధులను నిర్వహిస్తున్న సోని సమయపాలన పాటించకుండా ఉదయం 11 గంటలకు విధులకు హాజరయ్యి మధ్యాహ్నం 3 గంటలకే వెళ్లిపోతుండడం అలాగే పిల్లలకు కూడా పౌష్టికాహారం సరిగ్గా పెట్టకుండా వెంట తీసుకెళ్తున్నారని పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్థులకు తెలిసి అంగన్వాడీ టీచర్ సోనిని నిలదీయగా భూతు మాటలు తిడుతూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి,నేను ఏది చేసినా మా సూపర్వైజర్ చూసుకుంటుందని నిర్లక్ష్యంగా చెప్తూ ఏ విషయం అడిగిన పొంతన లేని సమాధానాలు చెప్తుందని ఆరోపిస్తూ అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని,లేని యెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని మంగళవారం సిపిఎం మండల కన్వీనర్ దశరథ్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు,గ్రామస్థులు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి కి వినతిపత్రాన్ని అందించారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**36 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం**



**అక్షర విజేత బెల్లంపల్లి :** గంజాయి అక్రమ రవాణా విక్రయాలను అరికట్టడంలో భాగంగా బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక నిఘాలో ఒక వ్యక్తి నీ అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ సి హెచ్. కిరణ్ కుమార్ మరియు వారి పోలీస్ సిబ్బందితో కూడిన బృందం సర్కిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయి ప్యాట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిపిన విచారణలో,మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.. నిందితుని వద్ద నుంచి గంజాయితో పాటు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ ఐ మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా,విక్రయించినా చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజా సంక్షమమే ముఖ్యంగా పని చేస్తున్న పుల్లూరి రాం చందర్ రావు

**ఎప్పటికి ప్రజా శ్రేయస్సే ముఖ్యం**

**ప్రజల వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు**

**కోతుల బెడద లేకుండా చేసిన రామన్న కి గ్రామ ప్రజల ప్రశంసా వెల్లువలు**





**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉన్నందున కన్నూర్ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి కన్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ పుల్లూరి రాంచందర్ రావు తన సొంత ఖర్చు నలభై ఐదు వేల రూపాయల తో కొండెంగ ని కొనుగోలు చేసి కన్నూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు కోతుల బెడద లేకుండా చేసిన కన్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ పుల్లూరి రామచందర్ రావు ని కన్నూర్ గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కొంతమంది ప్రజా ప్రతినిధులు వెనకాడితే తాను మాత్రం కన్నూర్ గ్రామ ప్రజల సంక్షమం కోసం అభివృద్ధి కోసం ముందుంటాడని కన్నూర్ గ్రామ ప్రజలు పుల్లూరి రామచందర్ రావుని కొనియాడారు.

# గోపాల్పేట మండల నూతన ఎస్సైగా జగన్మోహన్




**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల నూతన ఎస్సైగా జగన్మోహన్ పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పని చేస్తున్న ఎస్ఐ నరేష్ వనపర్తి విఆర్ కు బదిలీ అయ్యారు. ఎస్పీ ఆఫీస్ విఆర్ నుంచి గోపాల్పేటకు జగన్మోహన్ బదిలీపై వచ్చారు. ఆయన మండల పోలీస్ కార్యాలయంలో మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు.

# నిరుపేద విద్యార్థులకు జణ= చేయూత




**అక్షర విజేత తెలకపల్లి :** మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత తెల్కపల్లి యం.పి.డి.ఓ తరుణ్ తెలకపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు వరం దాత సిగ్మా అడ్వాన్స్ సిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని తెల్కపల్లి యం.పి.డి.ఓ తరుణ్ అన్నారు. మంగళవారం తెలకపల్లి, తాడూరు, నాగర్ కర్నూల్ మండలాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు విద్యార్థులకు 4 నెలలకు సంబంధించిన నగదు 1,90,800 రూపాయల నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ మెరిట్ పారితోషకాన్ని దాత చీమర్ల దామోదర్ రెడ్డి గత 8 సంవత్సరాలు పైగా ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. విద్యదాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో విద్యాపరంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.ఆర్ విద్యా సంస్థ కరెస్పాండంట్ ఉంద్యాల రాజమహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాలు శోభన్ బాబు, ఉపాధ్యాయులు జయమ్మ, అరవింద్, ఆనంద్, సత్యవాణి, లక్ష్మ, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగ అనర్థాలపై ప్రత్యేక అవగాహన ర్యాలీ




**అక్షర విజేత అరకులోయ.:** మానవాళి మనుగడకు,జంతు జీవన రక్షణకు భంగం కలిగించే ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలను అవగాహన కల్పించేందుకు అరకులోయ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి శాఖ మంగళవారం 15 కిలోమీటర్లకు పైగా ప్రత్యేక అవగాహన చైతన్య ర్యాలీ చేపట్టింది. మండలంలోని సుంకరమెట్ట కాఫీ తోటలు ఉడెన్ బ్రిడ్జి నుండి ఎండపల్లి వలస నరా బ్యాంక్ వరకు కొనసాగిన ఈ ర్యాలీలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి శాఖ ఉద్యోగులు,పర్యావరణ ప్రేమికులు,ప్లాస్టిక్ నిషేధిత పోరాట సమితి ప్రతినిధులు పాల్గొని పర్యాటకులకు, స్థానికులకు ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలను ఎక్కడికక్కడ సమగ్రంగా వివరించారు. అంతేకాకుండా 15 కిలోమీటర్ల అవగాహన ర్యాలీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరివేసి వాటిని దగ్ధం చేశారు.ఈ ర్యాలీలో భాగంగానే రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యాపార,వర్తక,చిల్లర వ్యాపారాలు నిర్వహించే యజమానులకు ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవని వాటిని నిషేధించడం జరిగిందని మానవాళి మనుగడకు జంతు సంరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో,సచివాలయ ఉద్యోగులు,పంచాయతీరాజ్ సిబ్బంది,పర్యావరణ ప్రేమికులు పిలుపునివ్వడమే కాకుండా భవిష్యత్తు చర్యలపై హెచ్చరించడం కూడా జరిగింది. వ్యాపారులు వర్తకులు ఎవరైనా ప్లాస్టిక్ వినియోగిస్తూ పర్యావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానాలు విధించి వ్యాపార వాణిజ్య సముదాయాల లైసెన్సులను కూడా రద్దు చేయడం జరుగుతుందని ఎంపీడీవో లవ రాజు,డిప్యూటీ ఎంపీడీవో ఏవి సత్యనారాయణతో పాటు సచివాలయ ఉద్యోగులు హెచ్చరించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తెరిగి ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించి ప్రకృతి సస్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ప్లాస్టిక్ నిషేధిత అవగాహన ర్యాలీలో పలువురు పర్యాటకులు కూడా పాల్గొని నినాదాలు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయడం విశేషంగా చెప్పుకోవాలి.

# ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి






### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాజకీయ పార్టీలను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకనూ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు లోపు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. డివిజన్లు, వార్డుల పరిధి యధాతధంగా ఉంటుందని, వాటి పరిధిని మార్చే అవకాశం ఎంతమాత్రం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, ఎక్కడైనా ప్రహరీ గోడ లేకుండా, సరైన భద్రత, కనీస వసతులు లేని పోలింగ్ కేంద్రాలు ఉంటే, క్షేత్రస్థాయిలో పరిశీలించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమ్మతితో అవసరమైన పక్షంలో వాటిని మరో చోటికి మార్చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాలవియా, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జిగా బత్తిని సంపత్



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో చొప్పదండి పట్టణ అధ్యక్షునిగా తెలంగాణ ఉద్యమకారుడు బత్తిని సంపత్ కి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జెండా ఎగరేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్యవినయ్, మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, ప్రస్తుత పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్, మాడూరి శ్రీనివాస్, నలుమాచు రామకృష్ణ, మహేశుని మల్లేశం, దండె కృష్ణ, కొత్త గంగారెడ్డి, యండి అజ్జు, అమరగొండ తిరుపతి, యండి జహీర్, కొక్కుల రామ్మోహన్, చెట్టుపెల్లి పద్మ, పెద్దెల్లి అనిల్, పోరండ్ల నితీష్, మావురపు మహేష్, నరేష్ రావణ్, దగడ్ శేఖర్, విలాసారం శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక




**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నూతన ప్రెస్ క్లబ్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా నాట్కరి బకప్ప, అధ్యక్షుడిగా నదరి రమేష్,ఉపాధ్యక్షుడిగా షెట్కార్ సాయిరాం,ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్,కోశాధికారిగా అనీల్,సంయుక్త కార్యదర్శిగా ఆనంద్, సలహాదారులుగా ఇందూరి విఠల్,రాజు, సభ్యులుగా ప్రవీణ్,శ్రీను,కిరణ్ లను ఎన్నుకున్నారు.

# కంటోన్మెంట్ సమస్యలపై గళం విప్పిన మన్నే క్రిశాంక్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నట్లు బిఆర్ఎస్ నేత, కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మన్నే క్రిశాంక్ తెలిపారు. అయితే కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి 5 వేల కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పి కనీసం 50 కోట్ల నిధులు కూడా ఇవ్వలేదని విమర్శించారు. 5 వేల కోట్లు బూటకమని, 50 కోట్లు కూడా కనిపించని నిజమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే అడిగిన 50 కోట్లను ప్రభుత్వం ఇస్తుందా లేదా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సైతం ఇదే తీరు అవలంబిస్తున్నారని ఆరోపించారు. వాజ్‌పేయి పేరుతో రోడ్లు వేశామని చెప్పుకోవడం శోచనీయమని, ఏఓసీ ప్రాంతంలో రోడ్ల పరిస్థితి చూసేందుకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో టిమ్స్ హాస్పిటల్, బస్తీ దవాఖానలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఆరు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. ఉచిత నీటి పథకాన్ని కూడా నిలిపేశారని ఆరోపించారు. కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని, గ్రేటర్ ఎన్నికలకంటే ముందే ఈ నిర్ణయం తీసుకోవాలని మన్నే క్రిశాంక్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు అనుమతులు కోరిన ఫౌండేషన్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చత్రపతి శివాజీ ఫౌండేషన్ నిర్వాహకులు చౌహన్ తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు బోర్డు అనుమతులు కోరుతూ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేది, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున్ కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. శివాజీ చరిత్రను నేటి, బావి తరానికి తెలియజేసే విధంగా ఈ విగ్రహ ఏర్పాటు ఉంటుందన్నారు. కొద్ది రోజుల క్రితమే ఈ విషయమై చర్చించగా ట్రిట్ పార్కులు విగ్రహ ఏర్పాటుకు అనుమతులు కోరినట్లు ఈ సందర్భంగా వివరించారు. బోర్డు అనుమతులు వచ్చిన వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ ఫౌండేషన్ నాయకులు,స్థానిక బిజెపి నేతలు విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంటుపల్లి శ్రీనివాసరావు




**అక్షర విజేత ఖమ్మం:** టి ఎస్ -మెస సెక్రటరీ జనరల్ సయ్యద్ ఏ. జిల్లాని కుమారుడి రిసెప్షన్ కీ హాజరై, నూతన వధూవరులను హృదయపూర్వకంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టి ఎన్ జి వో స్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి వో స్ వైస్ ప్రెసిడెంట్ ఎండ్ అస్లాం ఖాన్, పబ్లివిటీ సెక్రటరీ యరమళ్ళ శ్రీనివాస రావు, టి ఎస్ -మెస వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కె హసన్ పాషా, అసోసియేట్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా, ట్రెజరర్ సయ్యద్ రహీం, వైస్ ప్రెసిడెంట్ ఎం.ఏ అబ్దుల్ గాఫూర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఖర్చు చేసిన నిధులు ఎన్ని?


### నర్మదా మల్లికార్జున్ ప్రశ్న



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరిస్తామని బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున్ తెలిపారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ 18 నెలల పదవీకాలంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు ఖర్చు చేశారో వివరాలు వెల్లడించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్నప్పుడు కంటోన్మెంట్‌కు ఎన్ని నిధులు కేటాయించారని ప్రశ్నించారు. గతంలో 4 వేల లేదా 6 వేల కోట్లు ఇస్తామని చెప్పిన నిధులు ఎక్కడ ఖర్చయ్యాయో స్పష్టత ఇవ్వాలన్నారు. ఏడాదికి 50 కోట్లు ఎందుకు అవసరమని ప్రశ్నించారు. గడిచిన 10 నెలల్లో సుమారు 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకారంతో 303 కోట్ల నిధులు బోర్డు ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ నాయకులు, మాజీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారీదారునికి బెల్లం వ్యాపారికి రూ.65,000 జరిమానా

### నేరడిగొండ మండలంలో అక్రమ మద్యం వ్యాపారంపై ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు.

**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలకేంద్రంలోని ముక్క శ్రీనివాస్ అనే బెల్లం వ్యాపారి గతంలో పలుమార్లు బెల్లం, పటిక అమ్ముతూ పట్టుబడగా తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయించారు. అయినప్పటికీ మళ్లీ బెల్లం, పటిక విక్రయిస్తూ పట్టుబడడంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా రూ.50,000 జరిమానా విధించి చలాన్ రూపంలో వసూలు చేశారు. అలాగే నేరడిగొండ మండలం బోరిగాం గ్రామానికి చెందిన రాథోడ్ ఉత్తం గుడుంబా విక్రయిస్తూ పట్టుబడగా అతనిపై రూ.15,000 జరిమానా విధించారు. ఈ రెండు ఘటనలలో కలిపి మొత్తం రూ.65,000 (50,000 ం 15,000) జరిమానాను చలాన్ రూపంలో వసూలు చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. బెల్లం, గుడుంబా విక్రయాలు గానీ, అక్రమంగా నిల్వ చేసుకున్నా గానీ కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి..!


### ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..!





**అక్షర విజేత: హన్మకొండ/నడికూడా :** మంగళవారం నడికూడా మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలో పరకాల ఇందిరా మహిళా డైరీ కి సంబంధించి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. నడి కూడా లో చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరకు నియోజకవర్గ సమస్యలపై పాడేరు ఐటిడిఏ పిఓ తో ఎమ్మెల్యే భేటీ



**అక్షర విజేత అరకులోయ :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమని శ్రీ పూజతో మంగళవారం ఆమె కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ భేటీలో అరకులోయ నియోజకవర్గానికి సంబంధించిన అనేక సమస్యలపై ఆయన ప్రత్యేకంగా చర్చించారు. ముంచంగిపుట్ కమ్యూనిటీ ఆసుపత్రికి అంబులెన్స్ కొరత ఉందని తక్షణమే అంబులెన్స్ కేటాయించాలని కోరారు.అరకు పట్టణంలోని ఎండపల్లి వలస గురుకుల బాలికల పాఠశాలలో 480 మంది విద్యార్థులకు సరిపడా వసతి మాత్రమే ఉండగా 900మంది విద్యార్థులు వసతితో పాటు విద్యనభ్యసిస్తుండడం సమస్యగా మారిందని ఆయన పిఓ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా గురుకుల పాఠశాలలో మంచినీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని దీనిపై దృష్టి సారించాలని ఆయన పిఓ ను విజ్ఞప్తి చేశారు.ముంచింగ్ పుట్, పెదబయలు మండలాల ఆసుపత్రులకు ఒకే అంబులెన్స్ ఉండడంతో అత్యవసర ప్రమాదాల సమయంలో, అనారోగ్య పరిస్థితులలో విశాఖ కేజీ హెచ్ కు తరలించాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీని దృష్టిలో పెట్టుకొని ముంచింగ్ పుట్ మండలానికి ప్రత్యేక అంబులెన్స్ కేటాయించాలని ఎమ్మెల్యే ఐటీడీఏ పీవోను కోరారు.అలాగే అరకులోయ, డుంబ్రిగూడ,అనంతగిరి, మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న అరకులోయ ఏరియా ఆసుపత్రి అంబులెన్స్ నూతన డ్రైవర్ నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారు. అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి జరుపుతానని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె హామీ ఇచ్చారు.

## తను విద్య నేర్చుకున్న స్కూలుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తానన్న సర్పంచ్



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని పోలికేపహాడ్ గ్రామ సర్పంచ్ ఎన్ బంగారయ్య యాదవ్ అలాగే ఉపసర్పంచ్ జంపన్న జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో,ఉపధ్యాయ బృందం తో మాట్లాడి పాఠశాలకు కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. తను కూడా ఇదే స్కూల్లో చదువుకున్నానని స్కూల్ అనుభవాలను విద్యార్థులతోటి పంచుకున్నాడు. విద్యార్థుల కు కావాల్సిన మౌలిక సామాగ్రి అందజేస్తానని తెలిపారు.వీలైనంత తొందరగా సిసి_మెరాలు స్కూల్ లో పెట్టిస్తానని చెప్పడం జరిగింది అదేవిదంగా పాఠశాలలో విద్యార్థుల యొక్క మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటస్వామి పాల్గొన్నారు.

## మధుమేహ నిర్ధారణ పరీక్షలు



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల ప్రకారము గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామంలో డయాబెటిక్ రెటినోపతి అనే ప్రోగ్రాంలో 123 మందికి కంటి పరీక్షలు చేయగా ఇందులో గ్లోకోమా1, కాటరాక్ట్ 31 , డయాబెటిక్ రెటినోపతి కేసులు ఒక 6 మందిని గుర్తించడం జరిగినది. ఈ గుర్తించిన అందర్నీ కూడా ప్రభుత్వ జర్నల్ దావఖాన వనపర్తికి రిఫర్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం డాక్టర్ కృష్ణకుమారి , డాక్టర్ చాంద్ పాషా మాట్లాడుతూ మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ దృష్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క షుగర్ పేషంటు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సిద్ధ గౌడ్ సి హెచ్ ఓ, దాక్యా నాయక్ ఎం పి హెచ్ ఈ ఓ, నాగమణి సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్తీ స్కూల్ చాంఫియన్ గా జామిని పాఠశాల విద్యార్థిని జ్యోతి లక్ష్మ




**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆరోగ్య పాఠశాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదగా ప్రాథమికోన్నత పాఠశాల, జామిని, సాత్నల మండల విద్యార్థిని జ్యోతి లక్ష్మ కి హెల్తి స్కూల్ ఛాంపియన్ గా ప్రశంస పత్రం అందుకున్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా సోధి చెప్పుతాను. అనే నాటిక చేశారు. ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. అడిషనల్ కలెక్టర్,డి ఈ ఓ రాజేశ్వర్, ట్రైని కలెక్టర్ సాలోని, సెక్టోరిల్ ఆదికారి అజయ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు పెంటపర్తి ఊశన్న,జ్యోతి లక్ష్మ, అక్షర, ధర్మ, రాజీనికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

### ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి- తీదేడు గ్రామ సర్పంచ్





**అక్షరవిజేత, దేవరకొండ :** ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.మంగళవారం చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం,పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ సర్కారు కృషి చేసిందన్నారుఅబశ్రీశ్రీ.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సందె మల్లమ్మ నీరంజన్,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,గ్రామ నాయకులు సిమర్ల శ్రీను యాదవ్,మోర కిరణ్,జూలూరి శ్రీధర్,వీరమల్ల జగదీష్,సందె యేసు,వీరమల్ల వెంకటయ్య,ఉడుత వెంకటయ్య,సందె శంకర్,సందె శ్రీశైలం,ఆమనూరి కుమార్,సందె అనిల్,ఆమనూరి లింగస్వామి,వంకేశ్వరం సుధాకర్,సందె రామలింగం,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ







జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శుల ఫోరం.

**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీస్) కల నెరవేరింది. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-×ం రెగ్యులర్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మరియు అడిషనల్ కలెక్టర్ (ఎల్ బి) శ్రీజ ,తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ నాయకులు జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిబంధనల ప్రకారం అర్హత పొందిన ప్రతి ఒక్కరికీ రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు అందేలా చొరవ చూపినందుకు కలెక్టర్ కి, అడిషనల్ కలెక్టర్ కి మరియు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) కి వారు ధన్యవాదాలు తెలిపారు.

**టి ఎన్ జి వొస్ అండగా నిలిచినందుకు ధన్యవాదాలు:**

తమ ఉద్యోగ భద్రత కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ, ఈ ఉత్తర్వులు వచ్చేలా అండగా నిలిచిన ఖమ్మం జిల్లా టీనగోస్ మరియు టీజీజాక్ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు కి కార్యదర్శులు కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులకు భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా టీనగోస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పాల్గొన్న ముఖ్యులు:**

ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి పి. వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు ఎండీ. ఫజల్, ట్రెజరర్ వినోద్, మరియు ఖమ్మం జిల్లా టి ఎన్ జి వో స్ బాధ్యులు వల్లపు వెంకన్న,ప్రభాకరాచారి,అస్లాం, రుక్మారావు,శంకర్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. రెగ్యులర్ ఉత్తర్వులు అందుకున్న 65 మంది కార్యదర్శులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, రెట్టింపు ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడతామని పేర్కొన్నారు.

# తండర్ డైరీబి2026ను ఆవిష్కరించిన ఎంపీ ఈటల రాజేందర్








**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని నాచారంలో లీగల్ మెట్రాలజీ లైసెన్స్ దారుల అసోసియేషన్ అయినటువంటి తాండార్ 2026 నూతన సంవత్సర కాలమాని డైరీ ని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆవిష్కరించడం జరిగింది.నాచారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ హాలు నందు ఎం.పి శ్రీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సాంకేతికంగా ప్రపంచ దేశాలతో మన దేశం కూడా పోటీపడుతున్నందున, అందుకు అవసరమైన మార్పులకు అంగీకరిస్తూ ఈజ్ ఆఫ్ డూయింగ్ ఈ ఓ డి బి బిజినెస్ కు అనుకూలంగా ఆన్లైన్ ను ప్రోత్సహించమని,ఎలక్ట్రానిక్ కాటాలను నాణ్యమైన వాటిగా తయారు చేస్తూ సర్వీసు రిపేరుల సమయంలో ఖచ్చితమైన తూకం వచ్చేటట్లు నాణ్యతను పాటించమని మరియు మన రాష్ట్రం నుంచి ఎగుమతి కూడా చేయండి అని తెలియజేయడం జరిగింది. ఈ మార్పుల రిఫార్మ్స్ సందర్భంగా గత 30, 40 సంవత్సరముల నుండి ఈ వ్యాపారంలో ఉన్నవాళ్లకు ఒకేసారి లైసెన్సులను రద్దు చేస్తే ఉండే ఇబ్బందులు తెలుసు కాబట్టి లైసెన్స్ పద్ధతిని మార్పు చేస్తూ చట్టము తేవాలని సలహానిచ్చారు.లైసెన్సుదారులు, ప్రతిగ్రామము, ప్రతి పల్లె, ప్రతి ఒక్క వ్యాపారస్తునికి అవసరం కావున ఈ వ్యవస్థను నవీకరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కేంద్ర లీగల్ మెట్రాలజీ డైరెక్టర్ అశుతోష్ అగర్వాల్ కూడా వీడియో కాల్ ద్వారా పలు సూచనలు చేశారు.కేంద్ర ప్రభుత్వ చట్టంలోని మార్పుల గురించి కూడా చర్చించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధ లైసెన్సులు కలిగిన వారు దాదాపు 50 మంది కి పైగా ఈ కార్యక్రమానికి హాజరవ్వడం జరిగింది.అన్ని రాష్ట్రాల అసోసియేషన్లను సమన్వయపరిచి ఆల్ ఇండియా ఫెడరేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన మార్పుల గురించి తెలియజేస్తున్నందుకు తందార్ సభ్యులకు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు.తాందార్ ప్రెసిడెంట్ ఎండీ.రబ్బానీజనరల్ స్రెట్రరీ ఏవీ ప్రసాద్ , సభ్యులు సురేష్ బాబు ,వైస్ ప్రెసిడెంట్ గిరిధర్ , ట్రెజరర్ తోట నరేష్ , జాయింట్ స్రెట్రరీ అజిత్ గుప్తా . కార్యక్రమం నిర్వహిస్తూ రిపేరు దారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఈఎస్ఐ రిజిస్ట్రేషన్ ద్వారా లైసెన్స్ దారులకు లబ్ధి చేకూర్చుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తందర్ కమిటీ సభ్యులు, సహాయ కోశాధికారి అహ్మద్ అలీ , రాఘవ పిఆర్ఓ జనార్దన్ గుర్తు , మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైసెన్స్ దారుల అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు , ప్రధాన కార్యదర్శి సాంబశివరావు,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా సర్పంచ్ బైరు కొండల్ రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం జైతారం గ్రామం.నీళ్లు, విద్యుత్తు, పారిశుధ్య, రోడ్ల సమస్యలను తెలుసుకోవడాని వార్డులలో, వార్డు సభ్యులు. సిబ్బందితో కలిసి పర్యటించి వివరాలు సేకరించి పరిష్కరిస్తా జైతారం గ్రామ పంచాయతీ బైరు కొండల్ రెడ్డి, మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి వార్డుల్లో పర్యటించాను వేసవికాలం రాబోతుంది మంచినీటి సమస్యలు లేకుండా చేయడానికి కృషి చేస్తున్నానని అలాగే విద్యుత్తు వీధి దీపాలు రోడ్లు అలాగే పారిశుధ్యం పై దృష్టి పెట్టానని అతి త్వరలో వీటన్నింటిని పరిష్కరించి కందుకూరు మండలంలోని జైతారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే నా ఆశ ఆశయం అని పేర్కొన్నారు, గ్రామంలో ముఖ్యంగా తడి చెత్త పొడి చెత్త వేయడానికి ప్లేస్ లేకపోవడంతో మా అన్న సొంత పొలంలో డంపింగ్ చేయడం జరుగుతుంది.ఆ సమస్య కూడా తొందర్లోనే తీరుస్తానని. ముఖ్యంగా గ్రామాలలో యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు ఈ సమస్యపై స్పెషల్ అవగాహన సదస్సు నిర్వహిస్తానని మా గ్రామ పంచాయతీ నుంచి కూడా గ్రామంలో ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుంది. గ్రామంలో యువతకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. నేను గ్రామానికి సేవ చేయాలన్నది మా నాన్నగారి హాస్యం కోసం అలాగే నాకు రాజకీయంపై అభిమానం గ్రామానికి సేవ చేయాలంటే నాకు చాలా ఇష్టం పదవిల లేనప్పుడే గ్రామానికి సేవ చేశాను సరైన సేవకుని అని ప్రజలు నన్ను గుర్తించి సర్పంచ్ గా ఎన్నుకున్నారు ఎన్నుకున్న మా గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలుతెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేరంగుల నవీన్ కుమార్. సెక్రటరి వెంకటయ్య. కరోబార్ అంజయ్య. కుమ్మరి నరసింహ. తదితరులు ఉన్నారు.

# సీ.ఎం.ఆర్ కేసులో దర్యాప్తు వేగవంతం చేయాలి

### వైట్ కాలర్ నేరాల పై ప్రజలలో అవగాహన పెంచాలి

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సీ.ఎం.ఆర్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని సాక్ష్యల సేకరణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలోపేతం చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై డివిజన్ల ఏసీపీలు , సర్కిల్ ఇన్స్పెక్టర్లు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య సమీక్షంచారు.ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ ప్రత్యేకంగా ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేసుల పురోగతిని తరచూ సమీక్షస్తూ బాధ్యతాయుతంగా పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.నిజామాబాద్ లో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రధానంగా సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఆర్థిక నేరాలు, నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై చర్చించి, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని , ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. బాధితులకు త్వరిత న్యాయం అందేలా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్లను గురించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డు లను కలుపుతూ ఉండేటటువంటి లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే ,స్టేట్ హైవే అథరిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి , బోధన్ ఏసిపి శ్రీనివాస్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, సైబర్ క్రైమ్ ఏసిపి వై.వెంకటేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిసిఆర్బి సిఐ రమేష్ సిఐలు , ఎస్సైలు,ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబును కలిసిన సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ లు నాయకులు





**అక్షర విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీలకు నూతన అధ్యక్షులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసినారు ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రణవ్ బాబు కమలాపూర్ మరియు కన్నూరు గ్రామాలజాతర కమిటీ అధ్యక్షులకు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీటి వసతి పారిశుధ్య నిర్వహణ కరెంటు సమస్యలు ఆరోగ్య సమస్యలు వంటివి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు కావలసిన అవసరాలు ఏమైనా ఉంటే నన్ను సంప్రదించి ఆ సమస్యలను పరిష్కారం చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కన్నూరు మరియు కమలాపూర్ సమ్మక్క సారక్క జాతర చైర్మన్లు అయినా పల్లె సంతోష్ గౌడ్ చేరాలారోహిత్ ను ఆదేశించారు ఈ సందర్భంగా రెండు గ్రామాల జాతర కమిటీ చైర్మన్ లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, పెరుమండ్ల పరుశరాములు, ఇంద్రసేనారెడ్డి, కన్నూరు మాజీ ఉపసర్పంచ్ నల్లని సురేష్,కమలాపూర్ వార్డు మెంబర్లు గంధసిరి అనిల్, జన్ను బిక్షపతి,మౌటం కుమారస్వామి,ఆడప్ శ్రీకాంత్,పుల్ల శోభన్,రామస్వామి,వెంగళ విజయ్, శనిగర పవన్, గుంపుల అశోక్, బత్తుల చంద్రశేఖర్, పుల్ల రాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చర్యలు

### సైనిక్పురి విద్యు త్ ట్రాన్స్మిషన్ డి ఈ అన్వర్ భాష..




**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ సైనిక్పురి డివిజనల్ పరిధిలోని కాలనీలలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపడతామని సైనిక్పురి విద్యుత్ ట్రాన్స్మిషన్ డి ఈ అన్వర్ భాష పేర్కొన్నారు. కుషాయిగూడ, చర్లపల్లి ఎన్ ఎన్ కాలనీ సబ్స్టేషన్ల పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన తక్షణమే మరమ్మతు చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం రోజు కాలనీ కమిటీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి డిఇ అన్వర్ భాషకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎన్ కాలనీ సబ్స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తిన విషయం తెలుసుకొని అధికారులు మరమ్మత్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నాగారం సబ్స్టేషన్ నుంచి లింక్ ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు. 50 లక్షలతో కొత్తగా 11 వి బై ఫర్ కేషన్ ఫీడర్ ప్రారంభానికి సిద్ధంసబ్ స్టేషన్ల మీద భారం తగ్గించేందుకుగాను కొత్తగా 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన నాగార్జున కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో 11 వి విద్యుత్ బై ఫర్ కేషన్ ఫీడర్ పనులుపూర్తికావచ్చాయన్నారు. వారం రోజుల వ్యవధిలో కొత్త విద్యుత్ ఫీడర్ ను ప్రారంభించి విద్యుత్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నామని డిఇ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఏ డి ఈ రాందాస్, కుషాయిగూడ సెక్షన్ ఏఈ బాలరాజ్, శివ సాయి నగర్ సంక్షమ సంఘం ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పేరు ట్యాగ్ లైన్ సూచించండి. 4 వేల రూపాయల బహుమతి గెలుచుకోండి











### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు కొత్త పేరు, ట్యాగ్ లైన్, లోగో ఏర్పాటు.

### వెలుగుమట్ల అర్బన్ పార్క్ పబ్లిక్ కాంపిటీషన్ గోడప్రతిని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:** వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు కొత్త పేరు, ట్యాగ్ లైన్ సూచించి, నాలుగు వేల రూపాయల బహుమతి గెలుచుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ పబ్లిక్ కాంపిటీషన్ గోడప్రతిని ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్త పేరు, ట్యాగ్ లైన్, అధికారిక లోగో తయారు చేయాలని అటవీ శాఖ నిర్ణయించిందని, ఇందులో భాగంగా పబ్లిక్ కాంపిటీషన్ చేపడుతున్నట్లు తెలిపారు. జనవరి 10 నుంచి జనవరి 20 వరకు పబ్లిక్ కాంపిటీషన్ ఉంటుందని, ఆసక్తి గలవారు వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్త పేరు ట్యాగ్ లైన్ సూచించాలని, విజేతలకు 4 వేల రూపాయల బహుమతి లభిస్తుందని అన్నారు. అలాగే వెలుగుమట్ల అర్బన్ పార్కు కొత్త అధికారిక లోగో డిజైన్ చేసే వారికి కూడా 4 వేల రూపాయలు బహుమతి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, ఎఫ్డివో మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

### గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసిన

### గ్రామ ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామ ప్రజా సంక్షమ అభివృద్దే లక్ష్యం అని గ్రామ ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్ కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్ మాట్లాడుతూ రామచంద్రగూడ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారి సమస్యల పరిష్కరించడమే మా లక్ష్యం అని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవేందర్ నాయక్, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు సెర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన అత్యవసరం

### మెడికవర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా. గ్రీష్మిక




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సెర్వికల్ క్యాన్సర్ మహిళల్లో ఎక్కువగా కనిపించే ప్రధాన క్యాన్సర్లలో ఒకటని, దీనిపై సరైన అవగాహనతో పాటు ముందస్తు పరీక్షలు చేయించుకుంటే ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ గైనకాలజిస్ట్ డా. గ్రీష్మిక తెలిపారు. సెర్వికల్ క్యాన్సర్ మంత్ సందర్భంగా డా. గ్రీష్మిక మాట్లాడుతూ 30 సంవత్సరాల పై బడిన వయస్సు ఉన్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా పాప్ స్మియర్ టెస్ట్, హెచ్ పివి స్క్రీనింగ్ వంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలో ఈ వ్యాధిని గుర్తిస్తే పూర్తిగా చికిత్స సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్ పివి వైరస్ సంక్రమణ, వ్యక్తిగత పరిశుభ్రత లోపం, పొగతాగడం వంటి కారణాల వల్ల సెర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డా. గ్రీష్మిక వివరించారు. అలాగే హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఎలాంటి లక్షణాలు లేకపోయినా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అవగాహనే సెర్వికల్ క్యాన్సర్‌పై ప్రధాన ఆయుధమని డా. గ్రీష్మిక అన్నారు. మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ మహిళల ఆరోగ్య సంరక్షణకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు అందిస్తూ ఎప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ సెంటర్ హెడ్. స్వామి, డీఎంఎస్ డా. యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.

# నేడు ప్రెస్ జే.ఏ.సి ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణంలోని స్థానిక ఆర్.ఆర్. గార్డెన్ లో రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన,యువత చైతన్యం అనే అంశాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వాసవి రవి, కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, డీస్పీ రఘుచంధర్ హాజరు కానున్నట్లు తెలిపారు.

# మండల ఉప సర్పంచ్ లా ఫోరం అధ్యక్షనిగా తాటి పవన్ గుప్తా!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉప సర్పంచ్ల ఫోరం మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా గంగాయపల్లి ఉప సర్పంచ్ తాటి పవన్ గుప్త మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైనారు. అనంతరం తాటి పవన్ గుప్తను జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరిహరికృష్ణ, మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# గానుగ బండలో ఈద్గా వద్ద బోరు ఏర్పాటు

### గ్రామ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండల పరిధిలోని గానుగబండ గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముస్లింల ఈద్గా వద్ద గ్రామ ఉ ఈద్గా వద్ద బోరు ఏర్పాటు చేసిన నాయకులుసర్పంచ్ కడియాల పద్మఉఅప్పయ్య, ఉపసర్పంచ్ నాగుల్ మీరా నాయకత్వంలో బోరు వేయించడం జరిగింది. ప్రజల మౌలిక సదుపాయాలకు ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ, కులమతాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం చేసే టీఆర్ఎస్ పార్టీ పాలనకు ఇది మరో నిదర్శనం. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సైదా హుస్సేన్, షేక్ సైదా, ఈద వీరబాబు, అచ్చయ్య, మస్తాన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి నీరు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి అనే సంకల్పంతో టీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతోంది. ప్రజల కోసం పనిచేసే నాయకత్వానికి గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుంది. మీ సతీష్ సోషల్ మీడియా

# నిజామాబాద్ పేరు తొలగించి ఇందూరు పేరు పెట్టండి

### బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమంద్ విజయ్ కృష్ణ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందూరు నగరంలోని 36వ డివిజన్‌లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమంద్ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ పేరు తీసివేసి ఇందూరు పేరు పెట్టాలని కార్యక్రమం నిర్వహించారు. 36వ డివిజన్ పరిధిలోని షాపుల వద్ద ఉన్న ఇతర పేర్లు తొలగించి, చారిత్రకమైన ఇందూర్ అనే పేరును ఉపయోగించాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ ఇందూరు అనేది కేవలం ఒక పేరు కాదు. ఇది ఈ ప్రాంత ప్రజల చరిత్ర, సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇందూరు అనే పేరు ప్రజల గుండెల్లో ఉన్న గౌరవం అని ఎంఐఎం నాయకులు ఇందూరు కాదు అంటూ చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను కించపరచడమే కాకుండా, ఈ ప్రాంత చరిత్ర పై దాడి చేసినట్లు అని తెలిపారు. ఇందూరు అనే పేరు మతపరమైన కాదు. ఇది శతాబ్దాలుగా ప్రజల నోట వినిపిస్తున్న చారిత్రక గుర్తింపు. ఆ పేరును వ్యతిరేకించడం అంటే, ఈ నేలపై జీవిస్తున్న ప్రజలు అవమానించినట్లే. ప్రజల భావాలను దెబ్బతీసే రాజకీయ వ్యాఖ్యలు గట్టిగా ఎదుర్కొంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్, దాత్రిక పరమేష్, బూరుగుల వినోద్‌లతో పాటు, 36వ డివిజన్ ఇంచార్జ్ మురళి కృష్ణ పాల్గొన్నారు.

# శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక!

### అధ్యక్షులుగా కల్లూరి హనుమంతరావు!!





**అక్షర విజేత, శివంపేట :** శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎద్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ కల్లూరి హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా తాటి పవన్ గుప్తా ఎన్నికయ్యారు. మంగళవారం చండి గ్రామ శివారులోని జెఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మండల పరిధిలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఏనుగు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. సుజాత కృష్ణారెడ్డి, ఎల్. తేజస్విని రాజేందర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గైని బైటి ప్రవీణ్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నిక

### మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు గల లాజర్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం రోజున ఉదయం11:00 గంటలకు వీఆర్ఎస్ కన్వెన్షన్ వత్తుల రఘుపతి కాంప్లెక్స్ నందు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఆదేశాల మేరకు మహేశ్వరం మండల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం ముఖ్య విషయం మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కార్యవర్గం ఎన్నిక జరుగుతుంది, మహేశ్వరం మండలంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరుకుంటున్నాను మహేశ్వరం మండలంలోని ప్రతి గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామాలలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని నా యొక్క మనవి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గల్లా లాజర్,

# రిటైర్డ్ లైన్మెన్ కట్టెకోల యాదగిరికి నివాళి



**అక్షర విజేత ఖమ్మం:** రిచర్డ్ లైన్ మెన్ కట్టెకోల యాదగిరి దశదిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు.. అనంతరం వారి కుమారులైన కట్టెకోల నాగార్జున, మల్లికార్జునలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది.. వారి నివాసంకి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి పాత్రికేయ రంగంలో జర్నలిస్టులుగా రాణిస్తున్న వారి కుమారులను కలిసి దైర్యం చెప్పడం జరిగింది.

# స్థాన మార్పిడి పద్ధతిలో నాటిన చెట ప్రాధాన్యత, సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన



**అక్షరవిజేత,రాయికల్:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలోనే గల వాగు ఒడ్డున ఉన్న శ్రీ గంగమ్మ గుడి ఉద్యానవనమునకు (పార్కు)వనభోజనానికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న చెట్లపై విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ్, ఉపాధ్యాయులు పర్యావరణ అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా స్థాన మార్పిడి (ట్రాన్స్ లోకేషన్) పద్ధతి ద్వారా అంటే ఎక్కడో ఒకచోట ఉన్న పెద్ద చెట్లను జాగ్రత్తగా తీసి, మరోచోట తిరిగి నాటి పెంచే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విధానం వల్ల చెట్లు నశించకుండా కాపాడబడటమే కాకుండా, కొత్త ప్రదేశంలో తిరిగి జీవం పొంది పెరుగుతాయని, ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతయని, పంచ మహావృక్షల ప్రాముఖ్యతను వివరణాత్మకంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు.చెట్ల స్థాన మార్పిడి ద్వారా ఉద్యానవనం (పార్క్) ఏర్పాటు చేయడంలో జాతీయవాది, ప్రకృతి ప్రేమికుడు సుంకిశాల సత్యం కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.పంచమహావృక్షల ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదాశివ్,ఆర్.యు.పి.పి జిల్లా శాఖ అధ్యక్షలు వేల్పులస్వామి యాదవ్, ఉపాధ్యాయులు రాజేశం, హన్మంతరావు, రమేష్ రెడ్డి, జీయావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత,శ్రీలత,నీరజ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా? పోలీసులకు సమాచారమివ్వండి

విలువైన వస్తువులు లాకర్లలోనే భద్రపరుచుకోండి

జిల్లా వాసులకు ఎస్పీ నీతిక పంత్ విజ్ఞప్తి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంతూళ్లకు వెళ్లే జిల్లా వాసులకు జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఐపీఎస్ కీలక సూచనలు చేశారు పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు పండుగ వేళ చాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళుంటారని ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందని ఎస్పీ పేర్కొన్నారు ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లోగానీ బీట్ ఆఫీసర్‌కు గానీ సమాచారం ఇస్తే పెట్రోలింగ్‌లో భాగంగా సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని తెలిపారు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు బంగారం ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని ఎస్పీ ప్రజలకు హితవు పలికారు వాటిని బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు ఆధునిక పోలీసింగ్ అంటే కేవలం నేరాలు జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాదని నేరాలను ముందుగానే నివారించడం కూడా అని ఆమె అభిప్రాయపడ్డారు పండుగ సీజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు, మీ ఇళ్ల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు

# కల్మల్ చెరువులో టాయిలెట్లు స్టోర్‌రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన





**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండలంలోని కల్మల్ చెరువు గ్రామపంచాయతీ ఆవరణలో నూతన టాయిలెట్లు, స్టోర్‌రూమ్ నిర్మాణ పనులకు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో గ్రామ అభివృద్ధికి బాట వేయాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. బాత్రూం టాయిలెట్ల నిర్మాణానికి 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకట్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ స్వంత ఖర్చులతో ఆర్థిక సహకారం అందించగా, స్టోర్‌రూమ్ నిర్మాణానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణ రెడ్డిఉనారాయణమ్మ దంపతులు సహాయం చేశారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మౌనిక, కందుల త్రివేణి నవీన్, అమరవరపు నాగయ్య, ఆరె వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువత, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పర్వతనేని నాగార్జునకి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన విశ్వబ్రాహ్మణ నాయకులు



**అక్షర విజేత ఖమ్మం :** టీఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ మేనేజర్ పర్వతనేని నాగాచారి (రిటైర్డ్ డిప్యుటీ తహసీల్దార్) సతీమణి పర్వతనేని గోవిందమాంబ ఈరోజు ఉదయం తెల్లవారుజామున పరమపదించారు అది తెలుసుకున్న ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళ అధ్యక్షురాలు గన్నోజు గోవిందమ్మ తాడోజు వెంకటాచారి మరియు 59వడివిజన్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు తాటికొండ వెంకటాచారిఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ కోశాధికారి జుజ్జూరు వెంకటేశ్వరావు సుంకర శ్రీనివాసాచారి మరియు వారి టీం సభ్యులు నాగాచారి ఇంటికి వెళ్ళి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం

సమర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి , పెండింగ్‌లో ఉన్న పలు కీలక ప్రజాసమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై మంగళవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డితో కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి అర్బన్ నియోజకవర్గంలో 20ఉ25 ఎకరాల స్థలం లభించడం కష్టంగా ఉన్న నేపథ్యంలో 10ఉ12 ఎకరాల్లోనే ఏర్పాటు చేసే వెసులుబాటును పరిశీలించాలని కోరారు.అమృత్ పథకం కింద కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వాటిని వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్‌ను సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్మాణంలో ఉన్న కళాభవన్‌కు అదనంగా రూ.66 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే, బస్టాండ్ ఆధునీకరణకు మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సీడీపీ నిధులను తక్షణమే విడుదల చేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ సుమారు 2,000 కు పైగా అవుట్ పేషెంట్లు వస్తుండగా, సిబ్బంది కొరత వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని, ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకొని అన్ని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. గతంలో మంజూరైన నిజామాబాద్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయాలని, అలాగే 2015లో దరఖాస్తు చేసుకున్న ఇండ్లు లేని నిరుపేదలకు పెండింగ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. వీటన్నింటిపై సానుకూలంగా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరు మార్పు కుట్ర ఉ పేదల హక్కులపై దాడి

వెలిదండ కాంగ్రెస్ఉసీపీఎంఉసీపీఐ సంయుక్త నిరసన



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పేదలు, కూలీల హక్కులను కాలరాసే చర్యగా కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మంగళవారం ఉదయం 9 గంటలకు గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ బస్టాండ్ సెంటర్‌లో మూడు పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమ కారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, ఉపసర్పంచ్ యానాల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆదూరి కోటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ పథకం కోట్లాది గ్రామీణ పేద కుటుంబాలకు జీవనాధారమని, మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ చరిత్రను చెరిపివేయడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పేదల ఉపాధిపై దాడి చేసే ఏ నిర్ణయాన్నైనా ప్రజలు సహించబోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చెన్నగాని సాంబయ్య, చెన్నగాని రాములు, ఎలుగురి నర్సింహారావు, గ్రామ ఉపాధ్యక్షుడు జంగం కోటేశ్వరావు, కేశగాని జానకిరాములు, వార్డు సభ్యులు గండు యల్లయ్య, కమల్లా శ్రీకాంత్, కమల్లా వెంకటి, ఆదూరి కార్తీక్, యువ నాయకులు చెన్నగాని వెంకన్న, చెన్నగాని జగన్ మోహన్, కమల్లా కిరణ్, మాశెట్టి నర్సింహారావు, బెల్లంకొండ మోహన్ రంగా, కందుల వినోద్, గండు స్వామి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు

# బాలాజీ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రేషన్ షాపును ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్







**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ సర్కిల్ పరిధిలోని బాలాజీ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపు చౌక ధరల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ఉమల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై రేషన్ షాపును అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నిత్యావసర సరుకులు చౌక ధరలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రేషన్ షాపులు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే కాలనీ వాసులకు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. డీలర్ రజిత గోపాల్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,సీనియర్ నాయకులు సాధనంద్,మాజీ కార్పొరేటర్లు, మాజీప్రజాప్రతినిధులు ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డుల ఓటరు జాబితాపై అభ్యంతరాలు అందించాలి

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ జిల్లా మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల వారిగా ఓటరు జాబితాపై ఈ నెల 9వ తేదీ లోగా అభ్యంతరాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి రెవెన్యూ ఎం. డేవిడ్ కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా పోలింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల ప్రదేశాల విషయంలో అభ్యంతరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరిగిందని జాబితాలో పొందుపరిచిన వివరాలను ప్రతి ఓటరు పరిశీలించుకోవాలని తెలిపారు జాబితాలో పేర్లపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల తొమ్మిదవ తేదీలోగా వ్రాతపూర్వకంగా సమర్పించాలని తెలిపారు ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 13 వేల 905 మంది ఓటర్లు ఉండగా 24 పోలింగ్ కేంద్రాలు కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 51 వేల 25 మంది ఓటర్లు ఉండగా 83 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఏ వార్డులో ఉన్న ఓటరు అదే వార్డులో ఉండేలా వార్డు అధికారులు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లు ఓటరు జాబితా పై సహకరించాలని పోలింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల ప్రాంతాలపై అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని తెలిపారు సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు టి పోల్ యాప్ లో వార్డుల వారీగా ఓటరు జాబితా పరిశీలించుకోవచ్చు అని ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఏజెంట్లు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ కాగజ్ నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు గజానన్ రాజేందర్ పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 5వ, 8వ తరగతి, ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని టేకులపల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సునీత సూచించారు 2026బి 27 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి నుండి 8 వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5 వ తరగతిలో ప్రవేశం కొరకు ఈనెల 21 తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు విద్యార్థుల కుల, ఆధార్ , జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 22.ఫిబ్రవరి .2026 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని ప్రిన్సిపాల్ సూచించారు.

## గణపురంలో కొండెంగల గుంపు సంచారం తో కోతుల పరార్





**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలో కొండెంగలగుంపు సంచారంతో ఇన్ని రోజులు కోతుల తో ఇబ్బంది పడుతున్న ప్రజలకు కోతుల సమస్య తాత్కాలికంగా తీరిందని ఈ కొండల గుంపు ఇదేవిధంగా గణపురం గ్రామంలో కొన్ని రోజులు సంచరించినట్లయితే కోతుల బెడద తీరుతుంద ని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కొండల గుంపు ఎక్కడ కనపడిన వాటికి కావాల్సిన ఆహారాన్ని అందించి కొండెంగలు గణపురం గ్రామం మొత్తం సంచరించే విధంగా ప్రజలు సహకరించాలని గణపురం సర్పంచ్ రాధిక శ్రీనివాసులు కోరారు. ప్రస్తుతం కొండెంగలగుంపు 11వ వార్డ్ మెంబర్ గల నాగవీధిలో సంచరిస్తున్నట్లు ప్రజలు తెలిపారు. ఈ కొండెంగాలు ఏడు నుంచి ఎనిమిది సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

# ఉప్పల్ శ్రీ రమణపురంలో పర్యటించిన డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



రామాంతపూర్ శ్రీరామణపురం లో 98 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు..





**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ డివిజన్ రామంతాపూర్ శ్రీరామణాపురం లో 98 లక్షల స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు మంగళవారం పరిశీలించారు . ఇటీవలనే ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిడిఈ వెన్నెల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ , హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులు రజినీకాంత్ రెడ్డి ,శ్రీవాణి తో కలిసి శ్రీరామణపురం లో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.త్వరలోనే చర్చి కాలనీ లో కోటి 9 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,కొత్త మంచినీటి పైప్ లైన్ నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయి అని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామణపురం కాలనీ అధ్యక్షులు రత్నారెడ్డి, రాఘవేందర్, రాములు, లూద్ రెడ్డి, సతీష్, పోలిశెట్టి సుధాకర్,, శర్మ, పాండు, కృష్ణ, స్వామి, రాము, దేవిడ్, బాల, లక్ష్మి, కృష్ణవేణి, పద్మజ, సరస్వతి, నిర్మల, రాణి, గిరిజ, బాలస్వామి, వినోభ, పూసా శ్రీనివాస్,పింటు.కాంగ్రెస్ నాయకులు లుకాస్, సత్తిరెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,బుక్కా సురేష్, సందీప్, భాస్కర్, వెంకట్ రెడ్డి, అలీం, రాములు,శంకర్, హరీష్ రెడ్డి, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తాయి




తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** క్రీడలు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తాయని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ అన్నారు. నిజామాబాద్‌లో నగరంలోని బోధన్ రోడ్డులో మంగళవారం ప్రతిష్ఠాత్మకమైన తెలంగాణ తైక్వాండో చాంపియన్‌షిప్ 5వ వార్షికోత్సవ కార్యక్రమం నిజాంప్యాలెస్ ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీ యువతలో శిక్షణ, క్రమశిక్షణ క్రీడా నైపుణ్యాలను ప్రోత్సహించే వేదికగా నిలిచింది. ఈ చాంపియన్‌షిప్‌ను తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ తైక్వాండో కోచ్ రిఫరీ, వ్యవస్థాపకుడు డా. అబ్దుల్లా ఫారూకీ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ మాట్లాడుతూ విద్యార్థులు ,తల్లిదండ్రులకు ప్రోత్సాహక సందేశం ఇచ్చారు. క్రీడలు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తాయని, నాయకత్వ లక్షణాలు, ఆత్మగౌరవం సానుకూల దృక్పథం అభివృద్ధి చెందేందుకు క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. నేటి క్రమశిక్షణ గల యువతే రేపటి బాధ్యతాయుత నాయకులవుతారని ఆయన అన్నారు. మరో అతిథి ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో వంటి క్రీడలు మంచి స్వభావం, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత పౌరులను తయారు చేస్తాయని, పిల్లల విద్యతో పాటు క్రీడలకు కూడా తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత ,క్రీడల ద్వారా దేశ నిర్మాణం గురించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ హరి ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నిరంతర ప్రయత్నం,క్రీడాస్ఫూర్తి ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి చాంపియన్‌షిప్‌లో 10 తైక్వాండో అకాడమీలు, 9 పాఠశాలల నుంచి మొత్తం 300 మంది విద్యార్థులు వివిధ వయస్సు, బరువు విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభ, క్రమశిక్షణ పోటీతత్వాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తైక్వాండో కేవలం ఒక క్రీడ మాత్రమే కాకుండా ఒక జీవన విధానమని, ఇది శారీరక దృఢత్వం, మానసిక బలం, ఆత్మనియంత్రణ, గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు యువతను తప్పుదారుల నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన, లక్ష్యబద్ధమైన జీవితానికి ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. ఈ చాంపియన్‌షిప్ కోచ్‌లు, రిఫరీలు, అధికారులు, తల్లిదండ్రులు సహకరించిన అందరికీ కృతజ్ఞతలతో ఘనంగా ముగిసింది. ఈ చాంపియన్‌షిప్ నిజామాబాద్, తెలంగాణ భారతదేశానికి గర్వకారణంగా నిలిచి, యువతను పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని, క్రమశిక్షణతో క్రీడల్లో విజయాన్ని సాధించాలని ప్రేరేపించింది.

# కాప్రా సర్కిల్ లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



డీసీ ఆధ్వర్యంలో వేగంగా పనులు..





**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోస్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు సర్కిల్లో గల అన్ని జీవి పిలవద్ద చెత్త లేకుండా శుభ్రం చేయవలసిందిగా ఆదేశించినందున ఈ కింద తెలిపిన ప్రాంతాల్లో కాలనీ వారి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ కాప్రా డివిజన్ పద్మారావు నగర్ శ్రీగురు రాఘవేంద్ర నగర్ కాలనీ మధ్యలో అసోసియేషన్ వారి సహకారంతో సీసీ_మెరా మరియు మైక్ ఏర్పాటు చేసి జీవీపీ వద్ద చెత్త పడకుండా చర్యలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ కమిషనర్ శ్రీహరి తెలియజేశారు చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ అసోసియేషన్ వారి భాగస్వా మ్యం తో వెంకట్ రెండు సీసీ_మెరాలు ఈసీ నగర్ ప్రధాన రహదారి కి ఇరువైపులా చెత్త పడకుండా ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్ రామకృష్ణ శ్రీనివాస్ ధర్మేందర్ ఎస్ ఎఫ్ ఏ లు వసంత, సంజీవ, అంజలి రామ్ కి సూపర్వైజర్ రోనిత్ శానిటేషన్ సిబ్బంది మరియు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అక్కడ పోగానే చెప్తాను టిప్పర్ల ద్వారా ఎత్తించి సిబ్బందిచే శుభ్రం చేశారు.

# దారి దోపిడికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

ఆటో సీజ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నవీపేట్ వెళ్లేందుకు బోధన్ బస్టాండ్ వద్ద వేచి ఉన్న గుగులోత్ గోపాల్ అనే వ్యక్తిని ఆటోలో ఎక్కించుకుని అతని వద్ద నుంచి రూ.5 వేల నగదును, సెల్ ఫోన్ లాక్కున్న షేక్ హర్షద్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నిజామాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 3న రెంజల్ మండలం కిషన్ తాండకు చెందిన గుగులోత్ గోపాల్ నిజామాబాద్ లో మేస్త్రీ పనులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు బోధన్ బస్టాండ్ వద్ద బస్సు కోసం వేచి చూస్తుండగా షేక్ హర్షద్ తన ఆటోలో గుగులతో గోపాల్ ను ఎక్కించుకుని నవీపేట్ వెళ్లే దారిలో గుండారం వద్ద ఆటో నిలిపి గోపాల్ వద్ద నుంచి రూ.5 వేలు నగదు, సెల్ ఫోన్ ను లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. షేక్ హర్షద్ ను మంగళవారం సారంగాపూర్ వద్ద అరెస్టు చేసి ఆటోను సీజ్ చేసి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా 14 రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

# అర్థ శతాబ్దపు కాలంలో భూ పంపిణీ.

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,

వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం, చిన్నంబావి తాసిల్దార్ శ్రీనివాస్.





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నబావి మండల పరిధిలోని చిన్న మారు గ్రామంలో 50 సంవత్సరాల కాలం తరువాత భూమి హక్కును పొందారు. వివరాలలోకి వెళ్తే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారత్ చట్టం 2025 ప్రకారం పదిమంది రైతులకు 7.26 గుంటల భూమిని పట్టా పొందారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశానుసారం చిన్నమారు గ్రామం లో సర్వే నెంబర్ 201లో 11.34గుంటల భూమి నీ శ్రీశైలం హైడ్రా ప్రాజెక్టు కు 4.08 గుంటల భూమిని ప్రభుత్వ ల్యాండ్ యాక్వవేషన్ లో పోయి నష్టపరిహారం కూడా చెల్లించారు.కానీ రికార్డు నందు సర్వే నెంబర్ 201 నందు మొత్తం విస్తీర్ణం 11.34గుంటల భూమి నీ శ్రీశైలం ఖరీదు ఖాతాలో చేర్చారు. శ్రీశైలం ప్రాజెక్టులో మునిగిపోయిన కొన్ని వేల ఎకరాల భూములకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. కానీ ఇక్కడి నుండి పొరపాట్లు జరిగి చిన్నమారు గ్రామంలో సర్వేనెంబర్ 201లో 11.34 గుంటల భూమి లో విస్తీర్ణం 4.08గుంటల భూ సేకరణ జరగగా మిగిలిన భూమి7.26గుంటల భూమి నీ కూడా ఖరీదు ఖాతా నందు పొరపాటున నమోదు చేశారు. నమోదైన ఖాతాను సర్వే నెంబర్ 201/1 లో 7.26 వారి గుంటల భూమిని ఖరీదు ఖాతా నుండి తొలగించి గ్రామంలోని మూకపైన ఉన్న పొలం దగ్గరికి వెళ్లి అర్జీదారులు సమర్పించిన డాక్యుమెంట్లను పరిశీలించి నివేదికను కలెక్టర్ కి సమర్పించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ శ్రీనివాస్, కలిసి మూకపైన ఉన్న అర్జీ దారుల పేరిట 7.26 గుంటల పొలాన్ని పట్టా చేశారు.

# అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి

అంగన్వాడి పిల్లలకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ వంశావతి రమేష్





**అక్షర విజేత,వెంకటాపూర్ ( రామప్ప):-** అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని లక్ష్మదేవి పేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ,ఉపసర్పంచ్ కొండ తిరుపతిలు అన్నారు. లక్ష్మ దేవి పేట గ్రామంలోని రాజేశ్వరరావు పల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కొండ మాధవి ఆధ్వర్యంలో పిల్లలకు సర్పంచ్,ఉపసర్పంచ్ ల చేతుల మీదుగా యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీల కు పిల్లలకు పౌష్టికాహారం అందించి వారికి మనోవికాసానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అంగన్వాడీల పటిష్ట నిర్వహణ కోసం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని వారు తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్ మాధవి సర్పంచ్ ఉప సర్పంచ్ లకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోస్కుల వినయ్, మూడు లీలా గన్యా నాయక్ తదితరులు ఉన్నారు.

# 5 కోట్లరూ:ల నిధులతో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు

మాజీమంత్రి జీవన్ రెడ్డి





**అక్షరవిజేత, రాయికల్:** కష్టకాలంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టిటట్టు దక్కుతుందని అవకాశవాదులు ఆశపడుతున్నారని, అడ్డుకుంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లలను మాజీ మంత్రి పరిశీలించి అనంతరం పట్టణంలోని వి.ఎస్. గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి విడతలవారీగా బిల్లులు మంజూరు చేసిందన్నారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,రాయికల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత, నాయకులు కొయ్యడి మహిపాల్, నరసయ్య, నరేష్,రాకేష్,షాకీర్, మున్ను, రాజారెడ్డి,నాగరాజు,అశోక్, భూమయ్య, రాజేష్,శివ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్‌పీహెచ్ఎస్ గరిడేపల్లిలో చెత్త బుట్టలు, డ్రమ్ముల పంపిణీ




**అక్షర విజేత గడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండల కేంద్రంలోని జడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చే ఉద్దేశంతో చెత్త బుట్టలు, డ్రమ్ములను పంపిణీ చేశారు. మంగళవారం మండల విద్యాధికారి పానోగోతు చత్రునాయక్ సమక్షంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బోల్లగోవింద్ రెడ్డి సుమారు రూ.5,000 విలువైన చెత్త బుట్టలు ఐదు, డ్రమ్ములు మూడు పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఉపాధ్యాయులు తెలిపారు. దాత సేవలను పాఠశాల యాజమాన్యం ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. సాయిలు, జి. సునీల రాణి, ఆర్. శోభన, ఎం.డి. ఖాజా జామోహినుద్దీన్, ఎస్. భాగ్యలక్ష్మి, నాగేందర్, ఎం. ధనలక్ష్మి, బి. హుస్సేన్, ఎం. కృష్ణ ప్రసాద్, ఎస్. వెంకటేశ్వర్లు, సీఆర్‌పీ ఆర్. రామకృష్ణతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంటింటి చెత్తను ట్రాక్టర్ కు ఎక్కించిన 19వ డివిజన్ కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం:** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని ఇంటింటి చెత్తను ట్రాక్టర్ కి ఎత్తించడం జరిగినది. మరియు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట




**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని మహితాపూర్ శ్రీరామ్ నగర్ గ్రామాలలో రాయికల్ మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ తుమ్మల నవీన్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు వినియోదారులకు విద్యుత్ వినియోగంలో పాటించవలసిన భద్రతా చర్యలు ఏ జి ఎల్ మోటార్లకు_పాసిటర్లు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు విద్యుత్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రజా బాట కార్యక్రమంలో గ్రామ సర్పంచులు తలారి నాగమణి (మైతాపూర్), తల్లపల్లి రాధిక (శ్రీరాంనగర్) మరియు గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

ముఖ్యఅతిథిగా హాజరైన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తదితరులు..



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జిహెచ్ఎంసి ఘట్కేసర్ సర్కిల్ పరిధి నాగారం డివిజన్ రాజ్ సుక్ నగర్ కాలనీలో మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ కం ప్రెసిడెంట్ బొజ్జ సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం డివిజన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ , మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి , పంగ హరిబాబు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం రాజ్ సతీష్ గౌడ్ , గణపురం కొండల్ రెడ్డి , 16 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాలరావు , కాలనీ అధ్యక్షులు దాసు , సంజయ్ , బండారి రమేష్ , వీరయ్య , కాలనీవాసులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ నూతన కార్యవర్గం



**అక్షర విజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతనకార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని మండల, స్థానిక నాయకులు తెలిపారు.మైతాపూర్ గ్రామశాఖ అధ్యక్షని గా సద్దిమహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎనగందుల రాజు,ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్,సంయుక్త కార్యదర్శిగా దుగ్గిళ్ళ గంగన్న, కోశాధికారిగా దొంగ లింగారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా నాగిరెడ్డి సంతోష్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పాలడుగు ప్రసాద్, నేరెళ్ల విజయభాస్కర్ గౌడ్, కాలగిరి మధుకర్‌లను ,గౌరవ సలహాదారులుగా తొగిటి లక్ష్మనారాయణ,రాజనాల మధు కుమార్,పాలడుగు రామన్న, శివనీతి కిష్టయ్య, దేశవేని శ్రీనివాస్, కొల్ల కృష్ణారెడ్డి, బేతి సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# ఎన్ఆర్ఐ డిపాజిట్లు అదుర్స్ ప్రవాస భారతీయులకు కలిసొస్తున్న రూపాయి పతనం

**ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో 12 బిలియన్ డాలర్లు**



రూపాయి పతనం ప్రవాస భారతీయులకు కలిసొస్తున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో విదేశాల్లో స్థిరపడిన భారతీయులు దేశీయంగా భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారు. ఇక్కడ కూడా రియల్ ఎస్టేట్ రంగం అంతంత మాత్రంగానే ఉండటంతో ప్రత్యామ్నాయాల్లో భాగంగా డిపాజిట్లకు మొగ్గుచూపుతున్నారని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) ఏకంగా 12 బిలియన్ డాలర్ల విలువైన డిపాజిట్లు చేశారు. వీటిలో ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్(ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్(ఎన్ఆర్ఈ) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఆర్డినరి(ఎన్ఆర్వో) డిపాజిట్లు ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో చేసిన 6.11 బిలియన్ డాలర్ల డిపాజిట్లతో పోలిస్తే రెండు రెట్లు పెరిగాయి. దీంతో అక్టోబర్ 2024 చివరినాటికి ఎన్ఆర్ఐ డిపాజిట్లు 162.69 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతక్రితం ఏడాది ఇది 143.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఒక అక్టోబర్ నెలలోనే ప్రవాస భారతీయులు బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులు పెట్టడం విశేషం. వీటిలో అత్యధికంగా ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. ఏడాది క్రితం 2.06 బిలియన్ డాలర్లు రాగా, ఈసారి మూడింతలు పెరిగి 6.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది. ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో కూడిన డిపాజిట్లకు అత్యధిక మంది ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపుతున్నారని, ఈ డిపాజిట్లు కూడా విదేశీ కరెన్సీ రూపంలో చేస్తుండటం విశేషం.

## 15 ఎ రూ.26,999కే ఐఫోన్

# 15.. ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!



15 ఎ ఐఫోన్ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128+ ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్‌ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

## పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల ట్రెండ్

# 33శాతం పెరిగిన యూపీఐ క్యూఆర్ లావాదేవీలు




ఈ ఏడాది సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ షాపుల్లో యూపీఐ క్యూఆర్ లావాదేవీలు 33శాతం పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని పేనియర్‌బై విడుదల చేసిన నివేదిక చెబుతున్నది. వ్యాపార రుణాలు, వ్యక్తిగత బంగారం రుణాలు, ఈ ప్రాంతాల్లో సులభ నిబంధనలపై రివాల్వింగ్ ఇచ్చిన రుణాలతో సహా రుణ ఉత్పత్తుల్లో 297శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక, డిజిటల్ సేవలు అందిస్తున్న 10లక్షల కంటే ఎక్కువ చిన్న రిటైలర్ల నుంచి సేకరించిన వాస్తవ లావాదేవీల డేటా ఆధారంగా నివేదికను రూపొందించింది. నివేదిక ప్రకారం.. బీమా పాలసీ కొనుగోలు, ప్రీమియం సేకరణ కోసం యూపీఐ క్యూర్ లావాదేవీల సంఖ్య ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 127 శాతం పెరిగింది. అలాగే, కొత్తగా 96శాతం వినియోగదారులు పెరిగారు. పేనియర్ బై ఎండీ-సీఈవో ఆనంద్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ బీమా, ఈ కామర్స్, రుణాలు తదితర సేవలు అందించేందుకు అవసరమైన సాధనాలను అందించడం ద్వారా స్థానిక రిటైలర్లకు సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైక్రో ఏటీఎంలు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ నుంచి నగదు ఉపసంహరణలు ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయి. అలాగే, పీఎం కిసాన్ వంటి పథకాల కింద నగదుల బదిలీ సమయంలో ఏఈపీఎస్ ద్వారా నగదు ఉపసంహరణలు 35-45శాతం పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో నగదు విత్‌డ్రాలు 74 శాతం పెరిగాయి.

# ఓలా ఒకేరోజు 3,200 స్టోర్లు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన సంస్థ ఓలా స్పీడ్ పెంచింది. ఒకేసారి దేశవ్యాప్తంగా 3,200 అవుట్‌లెట్లను తెరిచింది. దీంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 4 వేలకు చేరుకున్నాయి. కొనుగోలుదారులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మెట్రో, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో సైతం స్టోర్లను ప్రారంభించినట్లు ఓలా ఎలక్ట్రిక్ సీఎండీ భావిశ్ అగర్వాల్ తెలిపారు. దీంట్లోభాగంగా హైదరాబాద్‌లోనూ స్టోర్‌ను ప్రారంభించింది. సర్వీస్ సెంటర్ కలుపుకొని ఏర్పాటు చేసిన ఈ స్టోర్లలో పూర్తిగా ఆధునీకరించినట్లు చెప్పారు.

# మీ దీపాన్ని ఆరనివ్వరు



'అనాయాసేన మరణం.. వినా దైన్యేన జీవితం..' అని భగవంతుడిని కోరుకుంటారు చాలామంది. రోగాల పాలై, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ.. దుర్భరమైన మరణం రావొద్దని దైవాన్ని ప్రార్థిస్తారు. ఎన్ని ఆరోగ్య సూత్రాలు పాటించినా.. అవసాన దశలో శరీరానికి ఏవో రుగ్మతలు రావడం ఖాయం. ఎవరో అదృష్టవంతులు రాత్రికి రాత్రి నిద్రలో కన్నుమూస్తారు! వృద్ధాప్యంలో ఎవరికీ భారం కాకుండా, ఎవరినీ దేహీ అనకుండా జీవితం సాగాలంటే మాత్రం అది మీ చేతుల్లోనే ఉంది. వయసులో ఉన్నప్పుడు ముందుచూపు లేకుండా వ్యవహరిస్తే.. ముదిమి వయసులో దేవుడు కూడా మిమ్మల్ని ఉద్ధరించలేడు. రిటైర్మెంట్ ప్లాన్ కచ్చితంగా చేసుకుంటే.. అనాయాసేన మరణం మాటేమిటో గానీ, వినా దైన్యేన జీవితానికి మాత్రం గ్యారెంటీ లభిస్తుంది. యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు మనిషి జీవితం రాజమౌళి సినిమాలా కలర్‌ఫుల్‌గా అనిపిస్తుంది. వయసు పైబడే కొద్దీ.. ముగింపు లేని డైలీ సీరియల్‌లా భారంగా సాగుతుంది. జీవిత చరమాంకం కూడా సూపర్‌హిట్ కావాలంటే.. రిటైర్మెంట్ ప్లాన్ పక్కాగా ఉండాలి. మీ శేష జీవితాన్ని విశేషంగా గడపాలంటే.. ఇబ్బడిముబ్బడిగా ఆస్తులు కూడబెట్టడం కాదు! నెలకు లక్ష రూపాయల దాకా పెన్షన్ వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటే%ా% గడ్డాల నాడు కూడా బిడ్డలు మీ మాటలు వింటారు. ఇప్పుడంటే లక్ష వస్తే సరిపోతుంది. ఇప్పుడు మీరు ముప్పయ్‌లో ఉంటే మాత్రం ఈ లెక్క సరిపోదు. మీకు అరవై వచ్చేనాటికి నెలనెలా కచ్చితంగా రూ.2 లక్షలు మీ ఖాతాలో పడితేగానీ.. ప్రశాంత జీవితం గడిపే ఆస్కారం ఉండదు. కొత్త పెన్షన్ విధానంలో ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ తర్వాత కచ్చితమైన పెన్షన్ వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రైవేట్ ఉద్యోగుల సంగతి సరేసరి. ఏ ఉద్యోగం చేస్తున్నా అరవై దాటాక నెలకు కనీసం రూ.లక్ష వచ్చేలా పెన్షన్ ప్లాన్ చేసుకోవడం చాలా అవసరం. మీరు, మీ తదనంతరం మీ జీవిత భాగస్వామికి కూడా అంతే మొత్తం పెన్షన్ వచ్చేలా ప్లాన్ తీసుకోవాలి. నలభై ఏండ్ల వ్యక్తి%ా% నెలకు కనీసం రూ.20 వేల చొప్పున ఎస్ఐపీ కడితే.. రిటైర్మెంట్ నాటికి అది దాదాపు రూ.2 కోట్లకు చేరుతుంది. అప్పుడు ఆ మొత్తాన్ని ఇతర పెట్టుబడి సాధనాల్లో మేలైన దాన్ని ఎంచుకొని ఇన్వెస్ట్ చేసి.. ప్రతినెలా మీకు గ్యారెంటీగా పెన్షన్ వచ్చేలా చూసుకోవాలి. స్పష్టంగా చెప్పాలంటే%ా% రిటైర్ అయ్యాక మీరు బంగారు గుడ్డు పెట్టే బాతులా ఉండాలన్నమాట. అంటే మీరున్నంత కాలం ఆదాయం రావాలి. మీరు పోతేనే ఆదాయం వచ్చేపనైతే.. సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. కూడబెట్టిన సొమ్మును ఒక్కసారిగా తీసుకోకుండా.. నెలవారీగా వచ్చే ఏర్పాటు చేస్తే.. మీ లెవల్ మరోలా ఉంటుంది.

### పైసా మే పరమాత్మ..

ఈ మాటలు కాస్త కఠినంగా అనిపించినా, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుంటేనే తెలివైన వారు అనిపించుకుంటారు. మానవ సంబంధాలన్నీ ఆర్థికం చుట్టూనే తిరుగుతున్నాయి. నెలకు ఎలాంటి ఆదాయం లేకుండా, కేవలం ఆస్తులు మూటగట్టుకొని ముసలితనంలోకి ప్రవేశిస్తే ఆశించిన ఆదరణ దక్కకపోవచ్చు. 'ముసల్ది, ముసలోడు ఎప్పుడు పోతారో!?' అని గోతికాడ నక్కల్లాగా ఎదురుచూస్తుంటారు వారసులు. అదే మీరు కామధేనువు అయితే! అంటే, మీరు బతికి ఉన్నంతకాలం నెలనెలా పెన్షన్ వస్తుందంటే మాత్రం మీ ప్రాణం అదే వారసులకు అపురూపంగా మారుతుంది. ఆస్తుల కోసం హత్యలు చేసే కిరాతకులు కూడా.. పెన్షన్ సొమ్ముకోసం తల్లిదండ్రులను నెత్తిన పెట్టుకొని చూసుకుంటారు. మీకు తిండి పెట్టకపోయినా, మంచి బట్ట కట్టకపోయినా.. మీ మనసు వికలం చెంది ప్రాణానికే ప్రమాదం రావొచ్చని కంగారుపడతారు. పొద్దునే కొడుకు గుడ్ మార్నింగ్ చెబుతాడు. 'తాతయ్యా, బామ్మా బై!' అంటూ మనవలు బడికి దారితీస్తారు. 'ఏం టిఫిన్ చేయమంటారు అత్తయ్యా' అని కోడలు మీ సలహా కోరుతుంది. 'పైసా మే పరమాత్మా హై' అంటే ఇదే!

### ఆయుష్షు పెంచుతారు

ఒక్కమాటలో చెప్పాలంటే.. వాళ్ల చేతులు కాలినా మీ దీపాన్ని ఆరనివ్వరన్నమాట. ఒంట్లో నలతగా ఉందంటే చాలు.. హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్తారు. బైపాస్ సర్జరీ చేయిస్తారు. ఇద్దరు కొడుకులు ఉంటే స్టంట్లు నేను వేయిస్తానంటే నేను వేయిస్తానంటూ స్టంట్లు చేస్తారు. ఓ లక్ష ఆసుపత్రి బిల్లు కట్టి మీ ఆయుష్షును పెంచితే.. మరో రెండేండ్లు పెద్ద ప్రాణం ఉంటుందని వారి నమ్మకం. ఆ రెండేండ్లూ నెలకు లక్ష వస్తుందనే ఆశ. ప్రస్తుతం మనదేశంలో పెన్షన్ అందుకుంటున్న వారిలో వందేండ్ల పైబడినవారు ఆరువేల మంది వరకు ఉన్నారు. వీళ్లకు ప్రతినెలా వస్తున్న పెన్షన్ లక్షకు పైనే! ఆ వారసులు వీళ్లను ఎంత ఆరోగ్యంగా చూసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. అందరూ అలా ఉంటారని కాదు! ఈ రోజుల్లో కాసులకే విలువ ఇచ్చేవాళ్లు చాలామంది కనిపిస్తున్నారు. మరో పాతికేండ్లకు ఇంటింటా ఈ తరహా వ్యక్తి ఉండొచ్చు. వారి దురాశే.. పెన్షనర్‌కు శ్రీరామ రక్ష!



# బీమాకు తగ్గుతున్న గిరాకీ ఏటేటా పడిపోతున్న కొత్త పాలసీ కవరేజీలు

**2023-24లో 4 నుంచి 3.7 శాతానికి క్షీణించిన వృద్ధి**

**ఐఆర్‌డీఏఐ వార్షిక నివేదికలో తేటతెల్లం**



ఓవైపు దేశంలో 'అందరికీ బీమా' లక్ష్యంతో భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ) ముందుకెళుతుంటే.. మరోవైపు ఏటేటా పాలసీలు తీసుకునేవారి సంఖ్య క్షీణిస్తున్నది. 2047కల్లా ప్రతీ భారతీయునికి బీమా ఉండాలన్నది బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ఆశయం. కానీ గత రెండు ఆర్థిక సంవత్సరాల తీరును చూస్తే.. ఇది నెరవేరడం అంత ఈజీ కాదని స్పష్టమైపోతున్నది. అవును.. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదికలోని వివరాలను చూస్తే ఇంతే మరి. గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశంలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ (జీడీపీలో వార్షిక ప్రీమియంల నిష్పత్తి) 3.7 శాతానికి పరిమితమైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 4 శాతంగా ఉండటం గమనార్హం. ఇక 2021-22లోనైతే 4.2 శాతంగా నమోదైంది. దీంతో ఏండ్లు గడుస్తున్నకొద్దీ కొత్త పాలసీలు అంతకంతకూ పడిపోతున్నాయన్నమాట. ఏటేటా ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తున్న బీమా ప్రీమియంల ఆధారంగా ఈ బీమా పెనెట్రేషన్‌ను అంచనా వేస్తారన్న విషయం తెలిసిందే.

### జీవిత బీమాలో..

జీవిత బీమాను తీసుకోవడంలో చాలామంది అంతగా ఆసక్తి చూపట్లేదని తాజా ఐఆర్‌డీఏఐ రిపోర్టు ఆధారంగా తేటతెల్లమవుతున్నది. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన సంవత్సర కాలంలో లైఫ్ ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వృద్ధిరేటు 2.8 శాతానికి తగ్గుముఖం పట్టింది. అంతకుముందు ఏడాదిలో ఇది 3 శాతంగా ఉన్నది. ఇక నాన్-లైఫ్ కవరేజీలు 1 శాతంతో స్థిరంగా ఉన్నాయి. దీంతో దేశంలో బీమా వ్యాప్తికి మరింతగా కృషి చేయాలని బీమా రంగ సంస్థలకు ఐఆర్‌డీఏఐ పిలుపునిచ్చింది. వచ్చే 23 ఏండ్లలో (2047 నాటికి) దేశంలోని మొత్తం జనాభాకు బీమా సదుపాయం ఉండేలా శ్రమించాలన్నది.

### పెరిగిన తలసరి ప్రీమియం

గత ఆర్థిక సంవత్సరం తలసరి బీమా ప్రీమియం 95 డాలర్లకు పెరిగింది. అంతకుముందు ఇది 92 డాలర్లే. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్‌లో 22 నుంచి 25 డాలర్లకు పెరగగా.. లైఫ్ ఇన్సూరెన్స్‌ల్లో 70 డాలర్లుగానే ఉన్నది. కాగా, 2016-17 నుంచి ఏటా తలసరి బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నట్టు ఐఆర్‌డీఏఐ చెప్తున్నది. ఇదిలావుంటే గత ఏడాది ప్రపంచ బీమా నమోదులో వృద్ధి 7 శాతంగా ఉన్నది. జీవిత బీమాలో 2.9 శాతంగా, జీవితేతర బీమా పాలసీల్లో 4.1 శాతంగా ఉన్నట్టు అంచనా. ఇక 2023లో ప్రపంచ తలసరి బీమా ప్రీమియం 889 డాలర్లుగా ఉన్నది. అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్‌లలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వరుసగా 11.9, 11, 9.7 శాతాలుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోనూ 11.5 శాతం నమోదవడం విశేషం. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 2023-24కుగాను క్లెయిముల నిష్పత్తి స్వల్పంగా తగ్గినట్టు ఐఆర్‌డీఏఐ తెలిపింది. 82.52 శాతంగా ఉందన్నది. 2022-23లో ఇది 82.95 శాతంగా ఉన్నది.

## పసిడి పరుగో పరుగు ఏడాదికాలంలో

# 30 శాతం వరకు పెరిగిన ధరలు



**2025లో పెద్దగా మార్పుండదంటున్న విశ్లేషకులు**

బంగారం ధగధగ మెరుస్తున్నది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ప్రస్తుతేడాది ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దీంతో గడిచిన ఏడాదికాలంలో బంగారం, వెండి ధరలు 30 శాతం వరకు పెరిగాయి. అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుండటం, పశ్చిమాసియా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు కారణంగా ఈ ఏడాది ధరలు భారీగా పెరిగాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం బంగారం ధరలు దేశవ్యాప్తంగా రూ.76 వేల నుంచి రూ.78 వేల స్థాయిలో ఉన్నాయి. కానీ, వచ్చే ఏడాది తులం పుత్తడి ధర రూ.81 వేల స్థాయిలో ఉంటుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పుత్తడితోపాటు వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో పాటు ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెళ్లు, హెల్త్‌కేర్, ఎలక్ట్రిక్ వాహనాల్లోనూ వెండి వాడకం భారీగా పెరిగింది. సరఫరా-డిమాండ్ మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటం కూడా ధరలు పెరగడానికి కారణమని వారు అంటున్నారు.

### ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించడం

ఫెడరల్ రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను క్రమంగా తగ్గించడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కారణమన్నారు. యూఎస్ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మళ్లీ గెలవడంతో వ్యాపార అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలుతుండటం కూడా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్‌వైపు మళ్లించారు. గడిచిన రెండు నెలల్లో ఈక్విటీ మార్కెట్లు 11 శాతం వరకు నష్టపోయాయి. అలాగే పలు దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 500 టన్నులకు పైగా బంగారాన్ని కొనుగోలు చేశాయి.

**ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు**

**అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం**


**అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి జారుకోవడం**

**పెట్టుబడిదారులు ఈక్విటీల కంటే అతి విలువైన లోహాలకు మొగ్గుచూపడం**

**క్రమంగా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా..**

**మధ్య తూర్పుదేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడం ..**


# ఊరికో అధికారి మళ్లెందుకు?



పేదల భూములను కాపాడటం కోసం మునుపెన్నడూ లేనివిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ ప్రక్షాళన చేసింది. అందుకోసం 'ధరణి' పోర్టల్‌ను తీసుకువచ్చింది. కానీ, ధరణిలో కొన్ని లోపాలున్నాయని, వాటిని సరిచేసి 'భూ భారతి' పేరిట సరికొత్త పోర్టల్‌ను తీసుకొస్తున్నామని కాంగ్రెస్ పాలకులు నింగికి నిచ్చెనలు వేసే మాటలు చెప్తున్నారు. అధికార పార్టీ నేతలు చెప్తున్నట్టు అన్ని భూ సమస్యలకు పరిష్కారం ఉండే విధంగా టెక్నాలజీని అభివృద్ధి చేస్తే మరి 'ఊరికో అధికారి మళ్లెందుకు?' అన్న ప్రశ్న సామాన్య ప్రజల్లో తలెత్తుతున్నది. ఊరికో అధికారి వల్ల గ్రామాల్లో, మండల కేంద్రాల్లో గతంలో పేద రైతులు తిప్పలు పడేవారు. తమ భూములను తమ పేరు మీదికి మార్చుకోవాలన్నా, వారసత్వ బదిలీ జరగాలన్నా, భూ రికార్డులో తప్పులను సరిచేయాలన్నా గ్రామ పరిధిలో ఉండే రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. అవసరమైతే వారిని ప్రసన్నం చేసుకునేందుకు ముడుపులు కూడా ముట్టజెప్పాల్సి వచ్చేది. అట్లయితేనే పనులు పూర్తయ్యే పరిస్థితి నాడు ఉండేది. అందుకే, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దు చేసి, సదరు సిబ్బందిని ఇతర విభాగాల్లో సర్దుబాటు చేసింది. బీఆర్ఎస్ సర్కార్ చేపట్టిన చర్యల కారణంగా భూ సమస్యల పరిష్కారం కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. తద్వారా ఎలాంటి పైరవీలు లేకుండానే మండల కార్యాలయాల్లో సాఫ్‌సీదా పనులు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కానీ, మళ్లీ ఇప్పుడు నాటి పాత రోజులను తలపించేలా అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపడుతున్నది. ఉన్నపళంగా రాష్ట్రంలో గ్రామానికో రెవెన్యూ అధికారిని మళ్లీ నియమిస్తామని, వారి ద్వారా భూ సమస్యలు పరిష్కారమయ్యేలా చేస్తామని చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. భూ సమస్యల పరిష్కారం దేవుడెరుగు.. మళ్లీ పైరవీల కాలం వస్తే రైతన్నల పరిస్థితి ఏమిటి? గ్రామస్థాయిలో ప్రతేక అధికారులు లేకపోయినా భూముల పట్టాలు, భూ సంబంధిత అంశాలు, రైతుల కార్యక్రమాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించింది. మరి ఇప్పుడు అధికార పార్టీ గ్రామానికో అధికారిని నియమించి ఎవరికి లబ్ధి చేకూర్చాలని ఆశిస్తున్నది? ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను అమలు చేయకుండా ఇలాంటి నిరూపయోగ పనులు చేయడం సబబు కాదు. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక నిర్ణయమే

# సిలబస్ మారొచ్చు.. కానీ చరిత్ర మారదు!

తెలుగు సమాజానికి ఉజ్వలమైన చరిత్ర ఉన్నది. దేశవిముక్తి ఉద్యమాలు.. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాలు తెలంగాణ నేల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అయితే, రాజుల కాలం నుంచి నేటి ప్రజాస్వామ్య కాలం వరకు తిరుగుబాట్లపై అణచివేత మాత్రం అలాగే కొనసాగుతోంది. ప్రతి తిరుగుబాటుపైన కాలాన్ని బట్టి, అక్కడున్న వ్యవస్థలను బట్టి రూపం మార్చుకుంటూ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. రాజ్యాధికారాన్ని ధిక్కరించి మాట్లాడినవాళ్లంతా ఏదో ఒక రూపంలో దాడులకు గురయ్యారు. నిర్బంధాలను ఎదుర్కొన్నారు. అసువులుబాసారు. వీరతెలంగాణ సాయుధ పోరాటంలో 4 వేల మంది నేలకొరిగారు. స్వాతంత్ర్యానంతరం రాజ్యానికి, నక్సలైట్లకు మధ్య జరిగిన పోరాటంలో వేలమంది పోలీసులు, నక్సలైట్లు చనిపోయారు. ఈ ఉద్యమ ప్రవాహంలో సాహిత్య, సాంస్కృతిక సంస్థలు వెలువరించిన కావ్యాలపై, కవితలపై, పాటలపై, మాటలపై, అడుగులపై, నడకలపై, నడతలపై, కాలిగజ్జెలపై, గొంగళ్లపై, ప్రజాకంఠాలపైన నిషేధాలు విధించారు. నిషేధ సాహిత్యంపై విశ్వవిద్యాలయాలే పరిశోధనలు చేసి పీహెచ్‌డీ పట్టాలిచ్చాయి. అది శ్రీకాకుళం గిరిజన రైతాంత పోరాటమైనా, నక్సల్‌బరీ వసంత మేఘ గర్జనతో ఉత్తర తెలంగాణ ఎరుపెక్కినా ఆయా కాలాల్లో వచ్చిన సాహిత్యంపై నిషేధాలు విధించారు. ఇది రాజ్యస్వభావం. దీనికి ఆశ్చర్యపోనక్కర్లేదు. నిషేధాలు ఎక్కువగా చేసే ప్రభుత్వాలు నిరంకుశ సర్కార్లుగా చరిత్రలో నిలిచిపోతాయి. అవి ఎమర్జెన్సీ చీకటి రోజులు కావచ్చు.. 1970-1975 వరకు తెలంగాణ జిల్లాల్లో కొనసాగిన అప్రకటిత చీకటి రోజులు కావచ్చు. రాజ్యానికి కోపం వస్తే ఎన్‌కౌంటర్లతోనే పరిమితమైపోదు. అది సాహిత్యాన్ని కూడా నిషేధిస్తుంది. ఆట, పాట, మాటను కూడా నిషేధిస్తుంది. రాజ్యం కన్నెర్రజేస్తే వీరుల స్తూపాలను కూడా నేలరాలుస్తుంది. రాజ్యానికి అవసరం వస్తే అమరుల స్తూపాలకు మొక్కుతుంది. అందుకు పార్టీల పేరును ఉటంకించాల్సిన అవసరం లేదు. అందరికీ తెలిసినవే. 'ఇందిరమ్మ సోషలిజం ఎందాకొచ్చిందిరో, అది ఇంద్రవెల్లిలోన వంద మందిని మింగిందిరో', 'ఇంద్రవెల్లి కదిలింది పోరుబాట సాగింది.. పోరాటం ఆపకుండా ముమ్ముందుకు సాగింది' అన్న పాటలు తెలంగాణ నేలకు సుపరిచితాలే. ఎవరి పాలనలో, ఏ రాజ్యం ఏలుబడిలో వీరుల నెత్తురు నేలచింది ఇంద్రవెల్లి స్తూపం అయ్యిందో.. అదే రాజ్యం కొన్ని దశాబ్దాల తర్వాత అదే స్తూపానికి మొక్కి ఆ అమరుల వీరత్వాన్ని చాటి చెప్పడం కూడా తెలంగాణ నేల చూసింది. విప్లవ రచనలపై నిషేధం వాయిదాల పద్ధతిలో నిరంతరంగా కొనసాగుతూనే ఉంది. అది ఆగేది కాదు. ప్రతిఘటన పోరాటాలపై, ఉద్యమాలపై ప్రభుత్వ దాడులు, ఘర్షణలు సహజం. అది వర్గాల మధ్య వర్గపోరాటంగా కొనసాగుతూ ఉంటుంది. అధికార రాజముద్రల మధ్య కూడా పోరాటం అదే రీతిలో కొనసాగుతూ ఉంటుంది. అది ఒక ప్రభుత్వంపై మరో ప్రభుత్వం దశల్ని బట్టి స్థాయిల్ని బట్టి ఉంటుంది. అది విమర్శల పర్వం కావచ్చు, దాడుల పర్వం కావచ్చు, ఒకరిపై ఒకరు ఆ ఘర్షణల పరంపరను వర్తమాన సంఘర్షణగానూ మార్చవచ్చు. గత ప్రభుత్వం చేసిన పనుల కంటే తాము గద్దెనెక్కినాక చేసే పనులు మరింత గొప్పగా ఉండాలని ప్రభుత్వాలు పాలనలో పోటీ పడటం సహజం. అది ఆరోగ్యకరమైన స్థితికి చిహ్నమే. కానీ, ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్నదేమిటంటే అనారోగ్య రాజకీయ వాతావరణం. అది రాష్ట్రమంతటా భారీ వ్యాధిగా మారిపోయింది. అది ముదిరి ఎక్కడిదాకా వచ్చిందంటే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన తెలంగాణ తల్లి విగ్రహం మార్పు దాకా. ఇప్పుడు తెలంగాణలో విగ్రహాల యుద్ధం నడుస్తోంది. మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ఈ విగ్రహ తల్లుల చర్చ లెగిసింది. అప్పుడు తెలుగు తల్లి, తెలంగాణ తల్లి విగ్రహాల మధ్య భారీగా చర్చ జరిగింది. ఆ మలిదశ తెలంగాణ ఉద్యమం తనకు తానుగా సృష్టించుకున్న తెలంగాణ తల్లి విగ్రహం అది. కవులు, కళాకారులు, శిల్పులతో లోతుగా చర్చించి ఉద్యమ బిడ్డలు తమ ఉద్యమతల్లి రూపాన్ని ప్రతిష్ఠించుకున్నారు. బతుకమ్మలు, బోనాలు, వంటావార్పులు, జేఏసీలు, ధూంధాంలలో ఆ ఉద్యమతల్లి రూపాన్ని స్ఫూర్తిగా తీసుకుని అనేక ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు ముందుకుసాగాయి. రాజకీయ ప్రక్రియతో ఉద్యమించిన ఉద్యమపార్టీ టీఆర్ఎస్ ఆ తెలంగాణ తల్లి విగ్రహాలను వందల, వేల గ్రామాల్లో ఉద్యమకాలంలోనే ప్రతిష్ఠించింది. నాటి వలసాధిపత్య ప్రభుత్వం కూడా ఉద్యమ తల్లి విగ్రహంపై ఆంక్షలు విధించలేకపోయింది. మలిదశ ఉద్యమ గెలుపుతో స్వరాష్ట్రం అవతరించాక అమరుల స్వర్గధామాన్ని తెలంగాణ సచివాలయం ఎదుటే నిర్మించుకున్నాం. ఆ అమరజ్యోతిలో తెలంగాణ తల్లి రూపాన్ని కూడా ప్రతిష్ఠించుకున్నాం. కానీ, 2023 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం తెలంగాణ తల్లి విగ్రహం రూపుమార్చి కొత్త విగ్రహాన్ని సచివాలయంలో ప్రతిష్ఠించింది. తాము రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహమే అధికారిక తెలంగాణ తల్లి అని జీవో కూడా విడుదల చేసింది. ఇప్పటిదాకా పుస్తకాలపై నిషేధాన్నే చూసిన తెలుగు సమాజం ఇక విగ్రహాలపై కూడా నిషేధాన్ని చూస్తోంది. తమ గుర్తులు శాశ్వతంగా నిలిచిపోవాలని కొత్త ప్రభుత్వాలు పనిచేస్తాయి. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కూడా కొనసాగిస్తాయి. అది ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు కావచ్చు, ఇంకేమైనా ఉండవచ్చు. కానీ, కాంగ్రెస్ సర్కార్ అలా కాదు. గత ప్రభుత్వ గుర్తులను చెరిపేసే లక్ష్యంతో ముందుకుసాగుతున్నది. గత ప్రభుత్వం ముద్రించిన పుస్తకాల్లో తొలి ముఖ్యమంత్రి ముఖచిత్రాలను కూడా చించివేయించడం ఏ సంస్కృతికి చిహ్నమో అర్థం కావడం లేదు. సాహిత్య అకాడమీ, తెలంగాణ సాంస్కృతిక శాఖ తదితర సంస్థలు పాఠ్యపుస్తకాల్లో నాటి ముఖ్యమంత్రి ఫోటోలు లేదా వారి సందేశాలు ఉండటం సహజం. కానీ, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం తొలి తెలంగాణ ముఖ్యమంత్రి ముద్రించిన పుస్తకాల్లోని కేసీఆర్ ముద్రల్ని తొలగించే కార్యాన్ని చేపట్టింది. ఇప్పటికే పాఠ్యపుస్తకాలను వెనక్కు తెప్పించి కేసీఆర్ ముఖచిత్రం లేకుండా తీసివేశారు. ఇప్పుడు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ముద్రించిన గత ముఖ్యమంత్రి సందేశాలు ఉన్న పేజీలను చింపేశారు. ఈ పనిని బహిరంగంగానే ప్రకటించి మరీ చేస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చూస్తాం, చేస్తాం అని ఒక పక్క ముఖ్యమంత్రి బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఆలోచనల మేరకు ప్రభుత్వ శాఖలు పనిచేయాలి. దాన్నెవ్వరు కాదనరు. కానీ, గత ప్రభుత్వంలో వేసిన చరిత్ర పుస్తకాల నుంచి వెదికి మరీ నాటి ముఖ్యమంత్రి ఆనవాళ్లను



చెరిపేయడానికి ప్రభుత్వ శాఖలే పూనుకొనడం విచారకరం. 42 రోజుల పాటు జరిగిన సకలజనుల సమ్మె చరిత్రను ఎవరూ చెరిపేయలేరు. తెలంగాణ ఉద్యమ ఘట్టాలను చెరిపేయలేరు. ఎవరికనుకూలంగా వారు చరిత్రను సొంత గళంతో రాసుకుంటే రాసుకోవచ్చు. కానీ, అసలైన చరిత్రపై హస్తాలు వేస్తామంటే చరిత్ర ఒప్పుకోదు, చరిత్రకారులు ఒప్పుకోరు. పొరుగు రాష్ట్రం తమిళనాడు సీఎం స్టాలిన్ అంతకుముందు ముఖ్యమంత్రి జయలలిత ముఖచిత్రంతో ఉన్న పిల్లల పుస్తకాల సంచుల్ని చింపివేయలేదు. పుస్తకాల్లో ఉన్న జయలలిత సందేశాలను తొలగించలేదు. అమ్మ క్యాంటీన్ల పేరు మార్చలేదు. రాజులు పోవచ్చు, రాజ్యాలు పోవచ్చు. పాలకులు మారొచ్చు, ప్రభుత్వాలు పోవచ్చు. చరిత్ర మాత్రం మారదు. తల్లులు మారరు. అలాగే సిలబస్‌లు మారొచ్చు.. కానీ, చరిత్ర మారదు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చూస్తాం, చేస్తాం అని ఒక పక్క ముఖ్యమంత్రి బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఆలోచనల మేరకు ప్రభుత్వ శాఖలు పనిచేయాలి. దాన్నెవ్వరు కాదనరు. కానీ, గత ప్రభుత్వంలో వేసిన చరిత్ర పుస్తకాల నుంచి వెదికి మరీ నాటి ముఖ్యమంత్రి ఆనవాళ్లను చెరిపేయడానికి ప్రభుత్వ శాఖలే పూనుకొనడం విచారకరం.

# విమర్శలనే మెట్లుగా మలుచుకున్న మౌనముని



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఢిల్లీ ఎయిమ్స్‌లో గురువారం పరమపదించారనే వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలుపుతున్నా. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు క్యాబినెట్‌లో ఆర్థికమంత్రిగా మన్మోహన్‌సింగ్ దేశ చరిత్రలో తనదైన, చెరగని ముద్రవేశారు. సరళీకృత ఆర్థిక విధానాలతో మౌనంగా, ఎలాంటి ప్రచారాలు, ఆర్భాటాలు లేకుండా దేశ గతిని మార్చారు. ఆరు దశాబ్దాల పాటు దేశానికి అనేక స్థాయిల్లో సేవ చేసిన మన్మోహన్‌సింగ్‌కు ప్రతి భారత పౌరుడు రుణపడి ఉంటాడు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న మన్మోహన్‌సింగ్ ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో పాఠాలు బోధించి ఎందరినో ఆర్థికవేత్తలుగా తీర్చిదిద్దారు. అంతేకాదు, వాణిజ్య పరిశ్రమల శాఖకు సలహాదారుగా ఉంటూ, ప్రధాన ఆర్థిక సలహాదారుగా కూడా సేవలందించారు. ఆ తర్వాత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్‌గా కూడా ఎనలేని సేవలు చేశారు. దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఎన్నడూ పదవుల కోసం వెంపర్లాడలేదు. మన్మోహన్‌సింగ్‌కు ఉన్న పరిజ్ఞానం, అనుభవాలను చూసి పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రి పదవి కూడా ఆ తరహాలో వచ్చిందే. ఏ పార్టీలో వీసమెత్తు సభ్యత్వం కూడా లేని మన్మోహన్‌సింగ్‌కు దేశ ఆర్థికమంత్రి పదవి దక్కడం విశేషం. మన దేశం అనేక ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయం అది. ఆపత్కాలంలో ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్‌సింగ్.. ప్రమాదపుటంచున ఉన్న దేశ ఆర్థికవ్యవస్థను తన మేధోసంపత్తితో గాడిలో పెట్టారు. తద్వారా ఆర్థిక సంక్షోభం నుంచి దేశం గట్టెక్కింది. లైసెన్స్ రాజ్యానికి తెరదించి సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన ఆయన ఆర్థిక రంగానికి జవసత్వాలు అందించారు. అప్పటి ప్రధాని పీవీ సహకారంతో ఆర్థికమంత్రిగా మన్మోహన్‌సింగ్ చేపట్టిన చర్యల కారణంగా విదేశీ పెట్టుబడులు, పరిశ్రమలు వెల్లువలా వచ్చాయి. దాంతో దేశం అతివేగంగా అభివృద్ధి చెందింది. రోజూ 16 గంటల పాటు పనిచేసే మన్మోహన్‌సింగ్‌కు అలుపు, అలసట అనేవే తెలియవు. ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవ చేసిన ఆయన ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం పొందారు. 2004లో మొదటిసారి ప్రధానమంత్రి పదవిని అలంకరించిన ఆయన 2004-09 మధ్యకాలంలో ప్రజారంజక పాలనను అందించారు. తద్వారా ప్రజామోదం పొంది 2009లో మరోసారి ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. పరస్పర విరుద్ధ భావాలు కలిగిన రష్యా, అమెరికాలతో మన దేశ సంబంధాలు ఏ మాత్రం చెక్కుచెదరకుండా కాపాడటం మన్మోహన్‌సింగ్ చతురతకు నిదర్శనం. అలాగే సర్వశిక్షా అభియాన్, పనికి ఆహారం, సమాచార హక్కు లాంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుంది. మౌనాన్నే తన బలంగా చేసుకొని, ప్రతిపక్షాల విమర్శలను మెట్లుగా మలుచుకొని ఉత్తమ ఆర్థికమంత్రిగా, ప్రధానిగా సేవలందించిన ప్రాతఃస్మరణీయుడు మన్మోహన్‌సింగ్. ఆయన అస్తమయం భారతావనికి తీరని లోటు.

# తెలంగాణను తీర్చిదిద్దిన మహానేత



తెలంగాణ ఆవిర్భావం, ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధిలో కేసీఆర్ పాత్ర చరిత్రాత్మకమైనది. ఉద్యమ నాయకుడిగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు జీవం పోసి, రాష్ట్రాభివృద్ధికి అంకితమై ఆయన పనిచేశారు. గమ్యాన్ని ముద్దాడేవరకు విశ్రమించవద్దని ఉద్యమ సమయంలో కేసీఆర్ పదే పదే చెప్పేవారు. అదే పంథాను ఆయన అభివృద్ధిలో చూపించారు. అభివృద్ధికి అడ్డం పడినవారందరితో పోరాడి పదేండ్లలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటికీ అది కాలక్రమేణా కనుమరుగైంది. ఆ తర్వాత తెలంగాణ తన అస్తిత్వాన్ని కోల్పోయింది. చాలామందికి తెలంగాణ ప్రాంతం ఒకప్పుడు ప్రత్యేక రాష్ట్రమనే సంగతి కూడా తెల్వకుండాపోయింది. అలాంటి పరిస్థితుల్లో కేసీఆర్ మళ్లీ పోరుజెండా ఎత్తుకున్నారు. 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించి ఉద్యమానికి కొత్త జవసత్వాలు ఇచ్చారు. ఉద్యమాన్ని కేసీఆర్ శాస్త్రీయంగా, రాజ్యాంగబద్ధంగా నడిపారు. ఏం చేస్తే స్వరాష్ట్రం సాధించవచ్చో క్షుణ్ణంగా అధ్యయనం చేసి, తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. నిరాహార దీక్షలు, సభలు, ర్యాలీలు, పార్లమెంటు లోపల, వెలుపల నిరంతరంగా పోరాటం చేస్తూ ఉద్యమాన్ని సజీవంగా ఉంచారు. అంతేకాదు, ఢిల్లీ పెద్దలకు ఉద్యమ సెగ తాకేలా చేసేందుకు అనేకసార్లు రాజీనామా చేసి, ప్రజాక్షేత్రంలో తన బలాన్ని నిరూపించుకున్నారు. ఈ క్రమంలో ఒకటి కాదు, రెండు కాదు తెలంగాణ కోసం సామ దాన దండోపాయాలన్నింటినీ వాడారు. 'నో స్టోన్ లెఫ్ట్ అన్ టర్న్' అనే సూక్తి ఇందుకు సరిగ్గా సరిపోతుంది. తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఎదురుచూపులు ఫలించాయి. ఉద్యమ నాయకుడిగా నిరూపించుకున్న కేసీఆర్.. పాలకుడిగానూ నిరూపించుకున్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోయింది. అయితే, పసికందు తెలంగాణను తన కాళ్ల మీద తాను నిలబడేలా చేయడమంటే మాటలు కాదు. ఉమ్మడి ఏపీ నుంచి వారసత్వంగా వచ్చిన ఎన్నో కష్టాలు ఒకవైపు వెక్కిరిస్తుండగా.. మరోవైపు తెలంగాణను ఫెయిల్యూర్ రాష్ట్రంగా చేయాలని వ్యతిరేక శక్తులు కుట్రలు మొదలుపెట్టాయి. అందులో మొట్టమొదటిది మనకు రావాల్సిన కరెంటును అడ్డుకోవడం. తెలంగాణను అంధకారంలోకి నెట్టాలని, చీకటి రాష్ట్రంగా చిత్రీకరించాలని వేసిన కుయుక్తులను కేసీఆర్ పటాపంచలు చేశారు. అతితక్కువ కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల కరెంటు సరఫరా చేశారు. కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి తెలంగాణలో మిగులు కరెంటు ఉండేలా ప్రణాళికలు రచించారు. స్వరాష్ట్రంగా ఏర్పడకముందు తెలంగాణ ఒక కరువు ప్రాంతం. ఎర్రటి నేలలతో నిండిన తెలంగాణను పచ్చగా చేయాలంటే మన నీళ్లు మన బీళ్లకు మళ్లాలి. ఉద్యమ నినాదాన్ని నిజం చేసేందుకు వానలు పడాలని ఒకవైపు యజ్ఞాలు చేస్తూనే.. అంతకంటే వేగంగా ప్రాజెక్టుల నిర్మాణాలను కేసీఆర్ చేపట్టారు. బీఆర్ఎస్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల విప్లవం జరిగింది. ప్రపంచం అబ్బురపడేలా పాతాళంలో ఉన్న గంగను మోసుకొచ్చే కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వాటికి అనుబంధంగా నీటిని నిల్వ చేయడానికి రిజర్వాయర్లు నిర్మించారు.

తెలంగాణ ఏర్పడకముందు తెలంగాణలో రైతుకు ఎవరూ విలువిచ్చేవారు కాదు. 50 ఎకరాల ఆసాములు కూడా అప్పులోళ్లే. ఊర్ల సేటు పెట్టుబడి పెడితేకాని నారు పోయలేని దుస్థితి. ఎంత పండినా కొనేవాడి కొర్రీలకు బలికావాల్సిందే. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న ఇలాంటి అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కేసీఆర్ ప్రభుత్వం నడుం బిగించింది. మిషన్ కాకతీయ ద్వారా వేల చెరువులను పునరుద్ధరించారు. కాళేశ్వరం నీళ్లతో ఆ చెరువులను నింపారు. తద్వారా రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయి. బావులు, బోర్ల కింది వ్యవసాయం లాభసాటిగా మారింది. అలా అనతికాలంలోనే తెలంగాణ దేశానికి అమ్మయ్యింది. కేవలం సాగునీరే కాదు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చి జల దారిద్ర్యానికి కేసీఆర్ చెక్‌పెట్టారు. రైతుబంధు ద్వారా ఆర్థిక సాయం చేసి పెట్టుబడుల ఇబ్బందులను తీర్చారు. అకాలమరణం చెందిన రైతుల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోకుండా రైతుబీమా ద్వారా ఆదుకున్నారు. రైతులందరికీ 24 గంటల ఉచిత విద్యుత్తు అందించి సాగును బాగు చేశారు. అసలు వ్యవసాయం చేసుడు అవసరమా? అనేకాడి నుంచి రెండెకరాల రైతు కూడా రాజే అనేకాడికి ఎవుసాన్ని కేసీఆర్ వృద్ధి చేశారు. తెలంగాణ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. ప్రాజెక్టులకు కేంద్రం నిధులివ్వలేదు. అనుమతులను అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయి. వాటన్నింటిని తట్టుకొని రైతాంగాన్ని కంటికి రెప్పలా కాచుకున్నారు. పెట్టుబడి నుంచి పంట కొనుగోలు చేసేదాక రైతులకు ఇసుమంతైనా కష్టం కలగకుండా కేసీఆర్ చూసుకున్నారు. ఉద్యోగాలు చేసేటోళ్లు కూడా కాడిపట్టే విధంగా వ్యవసాయాన్ని తీర్చిదిద్దిన కేసీఆర్ నిజంగా అభినవ మహర్షి. ఉమ్మడి ఏపీలో సంక్షేమం సంగతి దేవుడెరుగు విద్య, వైద్యం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి. అందుకే, కేసీఆర్ అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేశా రు. దళితులు, గిరిజనులు, బీసీలు, ఇతర వర్గాల పిల్లలు చదువుకునేలా ప్రత్యేకంగా గురుకులాలను నెలకొల్పారు. బస్తీ దవాఖానల నుంచి సూపర్ స్పెషాలిటీల వరకు ఏర్పాటుచేసిన కేసీఆర్ వైద్యరంగానికి ప్రాధాన్యం ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల సామాజిక భద్రత పెరిగింది. అంతేకాదు, పరిశ్రమల ఉద్యమమే జరిగిందని చెప్పవచ్చు. టీఎస్-ఐపాస్ లాంటి వినూత్న విధానాల వల్ల పెట్టుబడులు వెల్లువలా వచ్చాయి. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన కేసీఆర్ ప్రజానాయకుడిగా పేరొందారు. ఆయన అవలంబించిన విధానాలు రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టా యి. కేసీఆర్ లేకుంటే ఇంత అభివృద్ధి జరిగేది కాదు. అందుకే, కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి, తెలంగాణ అభివృద్ధి యజ్ఞాన్ని పునఃప్రారంభిస్తారని ఆశిస్తున్నా.

# ధ్యానం శరణం గచ్ఛామి



రుషులు నిర్దేశించిన మార్గం ధ్యానం. గౌతమ బుద్ధుడు అనుసరించిన పథం ధ్యానం. విశిష్ట జీవనానికి మన పూర్వికులు ఈ జాతికి అందించిన పరుసవేది ఈ సాధన. మనసును ప్రశాంత స్థితికి తీసుకొచ్చి మన శక్తిని ఉద్దీపనం చేసే అస్త్రమిది. ధ్యానం ప్రధాన లక్ష్యం జీవితం పట్ల అవగాహన పెంచుకోవడమే! మన ఆలోచనలపై అదుపు సాధించడం వల్ల మనసుకు, శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శ్వాస మీద ధ్యాస ఒక పద్ధతైతే.. ఆలోచనలను అధిగమించే విధానం మరొకటి. మార్గమేదైనా ధ్యానాన్ని ఆశ్రయిస్తే.. జీవితం ఆరోగ్యంగా సాగిపోవడం ఖాయం. ఆధునిక స్త్రీలు ఇంటి బాధ్యతలతోపాటు ఉద్యోగాలు, వ్యాపారాల్లో రాణిస్తు కాలంతోపాటే పరుగులు తీస్తున్న వాతావరణం ఇప్పుడు మామూలు విషయమైపోయింది. ఒత్తిళ్లతో కూడిన వాతావరణంలో మహిళలు తమ మానసిక, శారీరక ఆరోగ్యం గురించి శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో నవతరం నారీమణుల మానసిక ఆరోగ్యం కోసం ధ్యానం ఓ మంచి ఉపకరణంగా నిలుస్తుంది. ధ్యానం చేయడంలో అనుసరించాల్సిన విధానాలు వేర్వేరు రకాలుగా ఉంటాయి.

### శ్వాస మీద ధ్యాస

ముక్కు పుటాల గుండా జరిగే శ్వాసక్రియ (ఉచ్ఛ్వాస, నిశ్వాస) క్రమాన్ని అలా గమనిస్తూ ఉండిపోవాలి. లేదంటే శ్వాసిస్తున్న క్రమాన్ని మనసులో లెక్కిస్తూ ఉండాలి. ఇలా చేస్తే మనసు మీద అదుపు వస్తుంది.

### ఎరుకతో ధ్యానం

దీన్ని మైండ్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ అంటారు. ఇందులో గతం, భవిష్యత్తుల గురించిన ఆలోచనలు వదిలిపెట్టి కేవలం వర్తమానంపై దృష్టి సారించాలి. ఆలోచనలు, మానసిక స్పందనలు, పరిసరాల మీద పూర్తి ఎరుకతో ఉండాలి. ఇలా చేయడం జీవితాన్ని యథాతథంగా ఆమోదించి ముందుకు వెళ్లడానికి దోహదపడుతుంది. ఆలోచనలు, భావోద్వేగాల పట్ల ఎరుకతో ఉండటం వల్ల స్త్రీలు తమ గురించి తాము అవగాహన చేసుకుని, జీవితంలో వివిధ సందర్భాల్లో ఎలా స్పందించాలో తెలుసుకోగల్గుతారు.

### మనసు ఖాళీ

మనసులో రోజువారీ జీవితంలో తలెత్తే గందరగోళాన్ని, గజిబిజి ఆలోచనలను ఖాళీ చేసుకోవాలి. మనసును ఆలోచన రహిత స్థితికి తెచ్చుకోవాలి. లేదంటే ఆలోచనలను అలా బయటికి స్వేచ్ఛగా వెళ్లిపోనివ్వాలి.

### వస్తువును చూస్తూ

ఓ చెట్టును కానీ, దీపశిఖను కానీ లేదంటే ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన వస్తువును కానీ అలా చూస్తూ ఉండటం ద్వారా కూడా మనసుపై పట్టు సాధించవచ్చు. అయితే ఇక్కడ మనం చూసే వస్తువు పట్ల ఎరుకతో ఉండాలి. ఆలోచనలను బలవంతంగా తొక్కిపట్టే ప్రయత్నం చేయకూడదు. అలా మనసును స్వేచ్ఛగా వదిలివేయాలి. కాసేపటికి అదే నెమ్మదిస్తుంది.

### సానుభూతిలోజి

మన పట్ల మనం, ఇతరుల పట్ల ప్రేమగా, దయతో మెలగడమూ ధ్యానమే. దీనివల్ల మన మీద మనకే కాకుండా ఎదుటివారి పట్ల సహానుభూతి, సానుభూతి, దయాగుణం అలవడతాయి. ఇది స్త్రీలు తమ మనోస్థితిని సానుకూలంగా మార్చుకుని ఇతరులతో సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు దోహదపడుతుంది.

### మంత్ర ఉచ్చారణ

ఓ మంత్రాన్ని లేదంటే పదాన్ని, పదబంధాన్ని ఉచ్చరించడం కూడా ధ్యానమే. దీనివల్ల మనసుకు ఉపశమనం దొరుకుతుంది. మన గురించి మనకు ఎరుక ఏర్పడుతుంది. నామాన్ని ఉచ్చరించడం వల్ల ఒత్తిడి, ఆందోళన లాంటివి దూరమైపోతాయి. మనసు స్థిమిత పడుతుంది.

### ఎన్నో ప్రయోజనాలు

శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం ధ్యానంతో మానసిక, భావోద్వేగపరమైన, శారీరకపరమైన ఆరోగ్యం చేకూరుతుంది. ఒత్తిడి, నిరాశ, ఆందోళన దూరమైపోతాయి. క్రమం తప్పకుండా ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మానసికంగా స్పష్టత వస్తుంది. ఏవైనా సవాళ్లు ఎదురైనప్పుడు భావోద్వేగాల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. ఇక శారీరకంగా చూస్తే ధ్యానం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. అలా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ధ్యానం ఇచ్చే ప్రయోజనాలను పెంచుకోవాలని అనుకుంటే రోజువారీ జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లకు చోటివ్వాలి. పోషకాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా శారీరక, మానసిక వ్యాయామాలు చేయాలి. ఇలా చేస్తే జీవితంలో నాణ్యత కూడా పెరుగుతుంది. ధ్యానం వల్ల నిద్ర కూడా గాఢంగా పడుతుంది. దీంతో మేధో సామర్థ్యం పెరుగుతుంది. ఇవి మాత్రమే కాదు%ౌ% ఆహారం తినడాన్నీ ఓ ధ్యానంలాగే పూర్తిచేయాలి. ఆహారం రుచి, రంగు, వాసనను ముద్దముద్దలో ఆస్వాదిస్తు తినాలి. జీవితం అంటే గమ్యం కాదు ప్రయాణం అని గుర్తుంచుకోవాలి. దీన్ని గుర్తిస్తే చాలు జీవితయాత్ర ఆనందంగా, ఆరోగ్యకరంగా సాగిపోతుంది. ఈ క్రమంలో ధ్యానం, యోగా లాంటివి తమవంతు సాయం చేస్తాయి. ధ్యానం కోసం ఎవరైనా అనుభవజ్ఞుల దగ్గర శిక్షణ తీసుకోవడం మర్చిపోవద్దు. ఎలా చేయాలి? మొదట్లో ఐదు పది నిమిషాలతో మొదలుపెట్టి ధ్యానం చేసే సమయాన్ని పెంచుతూ పోవాలి. ఎవరి అవసరాన్ని బట్టి వారు ఎంత సమయం ధ్యానం చేయాలనేది నిర్ణయించుకోవాలి. ఐదు నిమిషాల నుంచి అరగంటపాటు ఓ నిశ్శబ్ద ప్రదేశంలో బయటి ప్రపంచం ప్రభావం లేకుండా ధ్యానం చేయడం మంచిది. ధ్యానం చేసేటప్పుడు పద్మాసనం లాంటి సంప్రదాయ భంగిమలు మంచివి. లేదంటే మీకు తగినట్టుగా, ఉపశమనం కలిగించే భంగిమ ఏదైనా ఎంచుకోవచ్చు. కుర్చీలో కూర్చొని, పడుకొని కూడా ధ్యానంలోకి

### వెళ్లిపోవచ్చు.

ధ్యానం అనేది మానసిక, శారీరక ఆరోగ్యానికి హామీనిస్తుంది. అయితే అనారోగ్యంగా ఉన్నప్పుడు సంబంధిత వైద్యుణ్ని కలిసి తగిన చికిత్స తీసుకోవాలి. అంతే తప్ప ధ్యానం మాత్రమే రోగాలను తగ్గించదు.

## యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?




మీరు యూట్యూబ్ ద్వారా డబ్బు సంపాదించాలంటే తగిన కంటెంట్ ఉండాలి. అది కూడా నాణ్యతతో కూడి వీడియోలను అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మీరు త్వరగా సిల్వర్ బటన్ సంపాదించి గణనీయమైన ఆదాయాన్ని సంపాదించాలనుకుంటే నిరంతరం నాణ్యమైన కంటెంట్‌ను సృష్టించడం చాలా అవసరం.. నేడు యూట్యూబ్ కేవలం వీడియోలను చూడటానికి ఒక వేదిక కాదు, లక్షలాది మందికి ఆదాయం, గుర్తింపు ఇచ్చే వేదికగా మారింది. ప్రతి కొత్త సృష్టికర్త యూట్యూబ్‌లో సిల్వర్ బటన్‌ను ఎప్పుడు స్వీకరిస్తారో తెలుసా? అలాగే 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు సంపాదిస్తారో తెలుసా? సిల్వర్ ప్లే బటన్ అనేది ప్లాట్‌ఫామ్ దాని సృష్టికర్తలకు వారి విజయాలకు ఇచ్చే ప్రత్యేక అవార్డు. ఈ బటన్‌ను సబ్‌స్క్రైబర్‌ల ఆధారంగా కాకుండా, వ్యూస్‌ల ఆధారంగా ప్రదానం చేస్తారు. ఒక ఛానెల్ 100,000 సబ్‌స్క్రైబర్‌లను చేరుకున్నప్పుడు, అన్ని ్శీఋబఎవ విధానాలకు అనుగుణంగా ఉన్నప్పుడు అది సిల్వర్ బటన్‌ను అందుకుంటుంది. చాలా మంది ఈ అవార్డు మిలియన్ల వీక్షణలను పొందిన తర్వాత అందిస్తారని అనుకుంటారు. కానీ వాస్తవానికి సబ్‌స్క్రైబర్లే కీలకం.

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లిపోవచ్చు..!**

**సిల్వర్ బటన్ ఎలా పొందాలి?**

ఒక ఛానెల్ 100,000 మంది సబ్‌స్క్రైబర్‌లను చేరుకున్నప్పుడు యూట్యూబ్ స్వయంచాలకంగా సృష్టికర్తకు నోటిఫికేషన్‌ను పంపుతుంది. ఆ తర్వాత క్రియేటర్ యూట్యూబ్ స్టూడియోలో వారి అవార్డును ్లయిమ్ చేసుకోవాలి. ఛానెల్‌ను ధృవీకరించిన తర్వాత యూట్యూబ్ సిల్వర్ బటన్‌ను పంపుతుంది. దీనికి కొంత సమయం పట్టవచ్చు. ఈ అవార్డు ఛానెల్ కృషి, స్థిరత్వానికి చిహ్నంగా పరిగణించవచ్చు. 10,000 వ్యూస్‌లకు ఎంత సంపాదిస్తారు? యూట్యూబ్‌లో 10,000 వ్యూస్‌లు పొందడం వలన నిర్ణీత మొత్తం హామీ ఇవ్వదు. ఆదాయాలు మీ ఛానెల్ వర్గం, మీ ప్రేక్షకుల దేశం, మీ వీడియోలో ప్రదర్శించబడే ప్రకటనల సంఖ్యపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా భారతదేశంలో 10,000 వ్యూస్‌కు మీరు రూ.150, రూ.400 మధ్య సంపాదించవచ్చు. అయితే ఈ సంఖ్య మారవచ్చు. యూట్యూబ్‌లో డబ్బు సంపాదించడం ప్రారంభించడానికి మీ ఛానెల్ ద్వారా ముందుగా డబ్బు ఆర్జించాలి. దీనికి 1,000 మంది సబ్‌స్క్రైబర్‌లు, గత 12 నెలల్లో 4,000 గంటల వ్యూస్ సమయం లేదా 90 రోజుల్లో 10 మిలియన్ల ాప్త్రశీతీం వ్యూస్‌లు అవసరం. అప్పుడే మీరు మీ వీడియోలలోని ప్రకటనల నుండి సంపాదించడం ప్రారంభించవచ్చు.

**ఎక్కువ సంపాదించడానికి ఏం చేయాలి?**

మీరు త్వరగా సిల్వర్ బటన్ సంపాదించి గణనీయమైన ఆదాయాన్ని సంపాదించాలనుకుంటే నిరంతరం నాణ్యమైన కంటెంట్‌ను సృష్టించడం చాలా అవసరం. మీ ఛానెల్ కోసం ఒక నిర్దిష్ట అంశాన్ని ఎంచుకోండి. మీ ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వండి. అలాగే వీడియో నాణ్యతపై దృష్టి పెట్టండి. కాలక్రమేణా సబ్‌స్క్రైబర్‌లు, వ్యూస్‌లు పెరిగేకొద్దీ, ఆదాయాలు, గుర్తింపు రెండూ వస్తాయి.

## 10 సంవత్సరాలలో రూ.3 కోట్లు ఎలా సంపాదించాలి? ఆశ్చర్యపోయే బెస్ట్ ట్రిక్..!



మార్కెట్లో మంచి రాబడి సాధించేందుకు రకరకాల పెట్టుబడి మార్గాలు ఉన్నాయి. అయితే సిప్ లో ఇన్వెస్ట్ చేసినట్లయితే మంచి రాబడి సాధించవచ్చు. మీరు పది సంవత్సరాలలో 3 కోట్ల రూపాయల వరకు సంపాదించాలంటే నెలకు ఎంత సిప్ చేయాల్సి ఉంటుంది.. పూర్తి వివరాలు తెలుసుకుందాం.. ఈ ద్రవ్యోల్బణ యుగంలో రూ. 3 కోట్ల మూలధనాన్ని నిర్మించడం చాలా మందికి సుదూర కలలా అనిపిస్తుంది. అయితే, సరైన ప్రణాళిక, క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే ఈ లక్ష్యం సాధించవచ్చు. పెట్టుబడిదారులు ప్రతి నెలా క్రమశిక్షణతో పెట్టుబడి పెడితే వారు 10 సంవత్సరాలలో గణనీయమైన సంపదను నిర్మించుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్ ాఞాలు వంటి ఎంపికలు దీర్ఘకాలికంగా సమ్మేళనం చేసే ప్రయోజనాన్ని అందిస్తాయి. 10 సంవత్సరాలలో రూ. 3 కోట్లు సేకరించడానికి ప్రతి నెలా ఎంత ఎట్టుబడి అవసరమో తెలుసుకుందాం.

**10 సంవత్సరాలలో రూ. 3 కోట్ల లక్ష్యాన్ని ఎలా నిర్దేశించుకోవాలి?**

ఏదైనా పెట్టుబడి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంతో ప్రారంభమవుతుంది. ఇక్కడ 10 సంవత్సరాలలో రూ.3 కోట్ల మూలధనాన్ని నిర్మించడం లక్ష్యం. సమయం, మొత్తం స్పష్టంగా ఉన్నప్పుడు, పెట్టుబడి దిశను నిర్ణయించడం సులభం అవుతుంది. ఇది పెట్టుబడిదారులు సరైన పథకాన్ని ఎంచుకోవడానికి సహాయపడుతుంది. పెట్టుబడి అంతరాయం కలిగించే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎందుకు సులభమైన మార్గం:

(సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) అంటే ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. కాంపౌండింగ్ కాలక్రమేణా సంపద వేగంగా వృద్ధి చెందడానికి అనుమతిస్తుంది. చిన్న పెట్టుబడులు గణనీయమైన కార్పస్‌ను పెంచుతాయి. అందుకే సిప్ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహంగా పరిగణిస్తారు.

**లక్ష్యం 10 సంవత్సరాలలో రూ. 3,00,00,000**
**నెలవారీ పెట్టుబడి రూ.1,29,000**
**అంచనా వేసిన మొత్తం పెట్టుబడి రూ. 1,55,00,000**
**అంచనా వేసిన రాబడి రూ. 1,45,00,000**
**మొత్తం నిధులు రూ. 3,00,00,000**
**అంచనా వేసిన వార్షిక రాబడి సంవత్సరానికి 12%**


**మీరు ప్రతి నెలా ఎంత పెట్టుబడి పెట్టాలి?**

ఒక పెట్టుబడిదారుడు సగటున 12% వార్షిక రాబడిని ఊహించినట్లయితే వారు నెలకు సుమారు రూ.129,000 పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. 10 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి సుమారు రూ.15,500,000 అవుతుంది. దీనిపై అంచనా వేసిన రాబడి సుమారు రూ.14,500,000 కావచ్చు. అందువలన మొత్తం కార్పస్ రూ.30,000,000 చేరుకోవచ్చు.

### రిస్క్, రాబడిని ఎలా అర్థం చేసుకోవాలి?

సిప్ రాబడి మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లు అధిక రాబడిని అందించగలవు. కానీ అవి రిస్క్‌ను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల పెట్టుబడి పెట్టే ముందు మీ రిస్క్ సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. మీరు తక్కువ రిస్క్ తీసుకోవాలనుకుంటే మీరు వివిధ పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. ఒకే ఒక్క ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ పెరుగుతుంది. అందుకే మీ పెట్టుబడులను లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్ ఫండ్లలో విస్తరించడం మంచిది. ఇది రిస్క్‌ను వ్యాపింపజేస్తుంది. స్థిరమైన రాబడిని నిర్ధారిస్తుంది. దీర్ఘకాలంలో మీ పెట్టుబడులను సురక్షితంగా చేస్తుంది.

## మందు బాబులకు గుడ్‌న్యూస్.. ఇకపై ఖాళీ బాటిల్ తిరిగి ఇచ్చి బదులుగా డబ్బు తీసుకోండి..!



తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 4,829 మద్యం దుకాణాలు పనిచేస్తున్నాయి. ఇక్కడ అమ్మే మద్యం సీసాల నుండి ప్రజలు మద్యం తాగి, వీధుల్లో, ఇతర బహిరంగ ప్రదేశాలలో పారవేస్తు?న్నారు. దీనివల్ల సాధారణ ప్రజలు, డ్రైవర్లు, పశువులకు గణనీయమైన అసౌకర్యం కలుగుతుంది. ఈ నేపథ్యంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 4,829 మద్యం దుకాణాలు పనిచేస్తున్నాయి. ఇక్కడ అమ్మే మద్యం సీసాల నుండి ప్రజలు మద్యం తాగి, వీధుల్లో, ఇతర బహిరంగ ప్రదేశాలలో పారవేస్తు?న్నారు. దీనివల్ల సాధారణ ప్రజలు, డ్రైవర్లు, పశువులకు గణనీయమైన అసౌకర్యం కలుగుతుంది. ఈ నేపథ్యంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఖాళీ మద్యం సీసాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా నిరోధించడానికి ఒక ముఖ్యమైన పథకం ప్రారంభించింది. ఈ పథకం కింద, ఖాళీ మద్యం సీసాలను మద్యం దుకాణానికి తిరిగి ఇచ్చినందుకు 10 రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ పథకం మంగళవారం, జనవరి 6 నుండి చెన్నైలో ప్రారంభించడం జరిగింది. తమిళనాడులోని మద్యం ప్రియులు మద్యం సేవించడం, ఖాళీ మద్యం సీసాలను బహిరంగ ప్రదేశాల్లో విసిరేయకుండా ఈ చర్యలు చేపట్టింది. మీరు అసలు ధర కంటే రూ. 10 అదనంగా చెల్లింపు పొందుతారు.

## మారిన తత్కాల్ ట్కిట్ బుకింగ్ రూల్స్..! ? ప్రయాణికులు కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..



భారతీయ రైల్వే తత్కాల్ ట్కిట్ బుకింగ్ నిబంధనలను మార్చింది. ఇకపై ాజ క్లాస్ ఉదయం 10 గంటలకు, నాన్-ాజ క్లాస్ ఉదయం 11 గంటలకు ఒక రోజు ముందు బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి. ా=ా కౌంటర్లలో ఙ్యూ విధానం ప్రవేశపెట్టారు. భారతీయ రైల్వే తత్కాల్ ట్కిట్ల బుకింగ్ రూల్స్‌ను మార్చింది. ఈ మార్పుల తర్వాత రైలు బయలుదేరే ఒక రోజు ముందుగానే తత్కాల్ ట్కిట్లు బుక్ చేసుకోవచ్చు. రైలు బయలుదేరే ఒక రోజు ముందు ఉదయం 10 గంటల నుండి ాజ క్లాస్, ఉదయం 11 గంటల నుండి తత్కాల్ బుకింగ్ ప్రారంభం అవుతుంది. ఉదాహరణకు రైలు 5వ తేదీన బయలుదేరుతుంది అనుకుంటే ప్రయాణీకుడు 4వ తేదీన ఉదయం 10 గంటలకు ాజ కోచ్‌లకు, నాన్-ాజ తరగతులకు ఉదయం 11 గంటలకు తత్కాల్ ట్కిట్‌ను బుక్ చేసుకోవచ్చు. ఇటీవల రైల్వే మంత్రిత్వ శాఖ తత్కాల్ ట్కిట్ల బుకింగ్‌లో పారదర్శకత పెంచేలా ఉద్దేశంతో అనేక చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఆన్‌లైన్ తత్కాల్ బుకింగ్‌లకు ఆధార్ తప్పనిసరి, ా=ా కౌంటర్లు, ఏజెంట్లలో సిస్టమ్ ఆధారిత ఙ్యూ తప్పనిసరి, అధీకృత ఏజెంట్లకు బుకింగ్ సమయ పరిమితి వంటి చర్యలు తీసుకున్నారు. ప్రయాణీకులు సూచించిన గుర్తింపు రుజువులలో ఏదైనా (ఒరిజినల్‌లో) తీసుకెళ్లాలి. ముఖ్యంగా ఏదైనా ప్రయాణీకుడు అసలు పత్రాన్ని సమర్పించకపోతే, ట్కిట్ లేకుండా ప్రయాణించినట్లుగా పరిగణించి, ఫైన్ వేస్తారు. ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సీరియల్ నంబర్ ఉన్న ఫోటో గుర్తింపు కార్డు, గుర్తింపు పొందిన పాఠశాల/కళాశాల వారి విద్యార్థుల కోసం జారీ చేసిన ఫోటో ఉన్న విద్యార్థి గుర్తింపు కార్డు, ఫోటో ఉన్న జాతీయం చేసిన బ్యాంకు పాస్‌బుక్, లామినేటెడ్ ఫోటో ఉన్న బ్యాంకులు జారీ చేసిన ్రెడిట్ కార్డులు, రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థ, జిల్లా పరిపాలన, మున్సిపల్ సంస్థలు, పెంచ్ అడ్మినిస్ట్రేషన్ జారీ చేసిన సీరియల్ నంబర్ కలిగిన ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఋజుకి చూపించాల్సి ఉంటుంది.

## ఫిబ్రవరి 1న బడ్జెట్.. ఈ తేదీ మారుతుందా? ఎందుకో తెలుసా?

ఖఅఱశీఅ దీబఎస్త్రవ్ 2026: సాధారణంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర బడ్జెట్ ఉంటుంది. ఈ బడ్జెట్ కోసం సామాన్య ప్రజల నుంచి ఉన్నత వర్గాల వరకు ఎంతగానో ఎదురు చూస్తుంటారు. అయితే ఈ సారి బడ్జెట్ తేదీ మారుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కారణం ఏంటో తెలుసా? ప్రతి సంవత్సరం లాగే దేశం బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. కానీ ఈసారి తేదీ విషయంలో కొంత గందరగోళం ఉంది. కారణం ఫిబ్రవరి 1న ఆదివారం ఉండటం. ప్రభుత్వ కార్యాలయాలు సాధారణంగా ఆదివారాల్లో మూసి ఉంటాయి.

### ప్రభుత్వ సన్నాహాలు ఏమిటి?

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వ వర్గాల నివేదికల ప్రకారం, ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం వచ్చినప్పటికీ, ఆ రోజే బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే ఈ విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ఉత్కంఠకు తెరదించేందుకు బుధవారం కీలకమైన సమావేశం జరగనుంది. పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (ఞజూాా) ఈ సమావేశంలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తేదీలను, అలాగే బడ్జెట్ సమర్పణ రోజును ఖరారు చేస్తారు. కమిటీ ఆమోదిస్తే భారతదేశ చరిత్రలో పార్లమెంటు సెలవు దినాన సమావేశమై బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అరుదైన సందర్భాలలో ఒకటి అవుతుంది. గత ప్రభుత్వాలు ప్రత్యేక పరిస్థితులలో ఆదివారాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టాయి. అందుకే ఇది అసాధ్యం కాదు. యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?




### జనవరి 28 నుండి సెషన్ ప్రారంభం కావచ్చు:

బడ్జెట్ సమావేశాల తాత్కాలిక షెడ్యూల్ చాలా ఆసక్తికరంగా ఉంది. జనవరి 28న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయి. మరుసటి రోజు జనవరి 29న, ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యంపై నివేదిక కార్డు అయిన ఆర్థిక సర్వేను సమర్పించనున్నారు. దీని తరువాత జనవరి 30, 31 తేదీలు సెలవు దినాలుగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వం ఫిబ్రవరి 1 తేదీకి కట్టుబడి ఉంటే ఆదివారం దేశానికి కొత్త బడ్జెట్ అందుతుంది. ఈ రోజు సాధారణ ప్రజలకు కూడా ప్రత్యేకంగా ఉంటుంది. ఎందుకంటే ఈ సెలవుదినం ఆర్థిక మంత్రి ప్రసంగం మొత్తాన్ని ఇంటి నుండే హాయిగా వినడానికి, వారి జేబులపై పడే ప్రభావాల గురించి అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

## వెండి భూమి అని ఏ దేశాన్ని పిలుస్తారు..? దాన్ని వెనక ఉన్న కథ తెలిస్తే అవాక్కే..




గత కొంత కాలంగా వెండి ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. మరోవైపు ఇన్వెస్టర్లకు మాత్రం లాభాలు తెచ్చిపెడుతుంది. అయితే వెండి భూమి అని ఏ దేశాన్ని అంటారో మీకు తెలుసా..? తెలియకపోతే ఇప్పుడు ఆ ఆసక్తికర విషయాల గురించి తెలుసుకుందాం.. ప్రపంచ పటంలో అర్జెంటీనా అనగానే మనకు ఫుట్‌బాల్ లేదా అందమైన పర్వత శ్రేణులు గుర్తుకు వస్తాయి. కానీ ఈ దేశం పేరు వెనుక ఒక అద్భుతమైన చరిత్ర ఉంది. లాటిన్ భాషలో అర్జెంటమ్ అంటే వెండి. ఈ పదం నుండే అర్జెంటీనా అనే పేరు పుట్టింది. అందుకే దీనిని ప్రపంచవ్యాప్తంగా వెండి భూమి అని పిలుస్తారు. 16వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి వచ్చిన స్పానిష్, పోర్చుగీస్ అన్వేషకులు.. ఇక్కడ అపారమైన వెండి నిక్షేపాలు ఉన్నాయని నమ్మేవారు. ముఖ్యంగా రియో డి లా ప్లాటా నదీ తీర ప్రాంతం ద్వారా లోతట్టు ప్రాంతాల నుండి వెండి రవాణా జరుగుతుందని వారు భావించారు. స్పానిష్ భాషలో ప్లాటా అంటే వెండి. ఈ నది పేరు మీదుగానే కాలక్రమేణా ఈ దేశానికి వెండితో ముడిపడి ఉన్న అర్జెంటీనా అనే పేరు స్థిరపడిపోయింది.

**ఖనిజ సంపదకు నిలయం**

కేవలం పేరులోనే కాదు వాస్తవంగా కూడా అర్జెంటీనా ఖనిజ వనరులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. కాటమార్కా, శాంటా క్రజ్, జుజుయ్, శాన్ జువాన్ వంటి ప్రావిన్సులలో భారీ స్థాయిలో వెండి, బంగారం, రాగి, సీసం నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచ ప్రసిద్ధ ఆండియన్ మెటలోజెనిక్ బెల్ట్‌లో భాగం కావడంతో ఇక్కడ మైనింగ్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది.

**ప్రపంచ మార్కెట్‌లో అర్జెంటీనా స్థానం**

ప్రపంచవ్యాప్తంగా మెక్సికో, చైనా వెండి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ దక్షిణ అమెరికా ఖండంలో పెరూ, బొలీవియాలతో పోటీ పడుతూ అర్జెంటీనా కీలక ఉత్పత్తిదారుగా ఎదుగుతోంది. ఇక్కడి ఆధునిక మైనింగ్ ప్రాజెక్టులు అంతర్జాతీయ ఎగుమతి రంగంలో దేశ గౌరవాన్ని పెంచుతున్నాయి. అర్జెంటీనా అంటే కేవలం ఒక దేశం పేరు మాత్రమే కాదు అది ఒక సంస్కృతి, ఒక చారిత్రక వారసత్వం, ప్రకృతి ప్రసాదించిన వెండి సిరి. వలసరాజ్యాల కాలం నాటి ఇతిహాసాల నుండి నేటి ఆధునిక మైనింగ్ పరిశ్రమ వరకు అర్జెంటీనా తన వెండి గుర్తింపును సగర్వంగా చాటుకుంటూనే ఉంది.

## సరికొత్త లుక్‌తో రియల్‌మీ నుంచి నయా మొబైల్.. ఆశ్చర్యపోయే ఫీచర్స్.. ధర ఎంతో తెలుసా?

రియల్‌మీ నుంచి సరికొత్త స్మార్ట్ ఫోన్లు విడుదల అవుతున్నాయి. ఇప్పుడు రియల్‌మీ 16 ప్రో సిరీస్‌లో సరికొత్త రెండు మొబైల్‌ను మార్కెట్లో విడుదల అయ్యాయి. అయితే ఈ సీరీస్‌లు సరికొత్త లుక్‌తో పాటు అద్భుతమైన ఫీచర్స్‌ను పరిచయం చేస్తోంది కంపెనీ. మరి వీటి ధర, ఇతర వివరాలు తెలుసుకుందాం.. మంగళవారం రియల్‌మీ భారతదేశంలో రియల్‌మీ 16 ప్రో సిరీస్‌ను అధికారికంగా ప్రారంభించడంతో దాని ప్రీమియం స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. ఈ కొత్త లైనప్‌లో రెండు మోడళ్లు ఉన్నాయి. రియల్‌మీ 16 ప్రో 5+, మరింత అధునాతనమైన రియల్‌మీ 16 ప్రోం 5+. రెండు మోడళ్లు ఎగువ మధ్య-శ్రేణి విభాగంలో పోటీ పడటానికి సిద్ధంగా ఉన్నాయి.

**డిజైన్, కలర్స్ ఆప్షన్లు:**

రియల్‌మే 16 ప్రో సిరీస్ ప్రఖ్యాత జపనీస్ డిజైనర్ నవోటో ఫుకాసావా సహకారంతో రూపొందించిన కంపెనీ అర్బన్ వైల్డ్ డిజైన్‌ను స్వీకరించింది. రెండు ఫోన్‌లు మాస్టర్ గోల్డ్, మాస్టర్ గ్రే రంగులలో అలాగే భారతదేశానికి ప్రత్యేకమైన రంగు ఎంపికలలో అందుబాటులో ఉన్నాయి. రియల్‌మే 16 ప్రో 5+ ఆర్చిడ్ పర్పుల్ రంగులో వస్తుంది. అయితే ప్రోం వేరియంట్ కామెల్లియా పింక్ రంగులో లభిస్తుంది.

**యూట్యూబ్‌లో సిల్వర్ బటన్ ఎప్పుడు వస్తుంది? 10,000 వ్యూస్‌కు ఎంత డబ్బు వస్తుంది?**





Realme 16 Pro **సిరీస్ భారతదేశంలో ధర** ధర రూ.31,999. 8+దీ ం 256+దీ మోడల్ ధర రూ.33,999, టాప్- ధర రూ.36,999. వేరియంట్ ధర రూ.39,999. 144 వరకు రిఫ్రెష్ రేట్ ఉంటుంది.



# హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి!

సక్సెస్ కంటే వైఫల్యాల నుంచే ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. విజయం అనే మత్తు నుంచి గర్వం తలకెక్కుతుంది? అదే వైఫల్యం ఎన్నో విషయాలు అర్థమయ్యేలా చేస్తుంది. మనిషిలో కసి , పట్టుదలను పెంచుతుంది. తదుపరి తప్పిదాలు దొర్లకుండా జాగ్రత్త పడేలా చేస్తుంది. -మస్తీ 4- ఫ్లాప్ నుంచి ఎల్నాజ్ నౌరోజీ ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపింది. భారీ అంచనాల మధ్య బాలీవుడ్ చిత్రం -మస్తీ 4- రిలీజ్ అయినా వాటిని అందుకోవడంలో విఫలమైంది. కానీ నటిగా తనను తాను మరింత మెరుగు పరుచుకోవడానికి ఆ వైఫల్యం ఎంతో దోహదం చేసిందంది. ూశ్రీంశీ =ఘుఃం - రోషన్ ధైర్యానికి ఫలితం? ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా? అందులో తాను పోషించిన పాత్రకు మంచి ప్రశంసలు దక్కాయంది. 'కామెడీ సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. 'మస్తీ 4' తో ఆ కల తీరిపోయింది. కామెడీ కూడా చేయగలనని ఆ సినిమా నాలో ఉత్సాహాన్ని నింపింది. 'సీక్రెడ్ గేమ్స్', 'అభయ్' లాంటి చిత్రాల్లో సీరియస్ పాత్రలు పోషించాను. -రాణ్నీతి-లో ఇంకా సీరియస్ రోల్ పోషించాను. ఈ క్రమంలో -మస్తీ 4- చేసాను. ఈ సినిమా వైఫల్యం చెందిందని బాధ పడుతూ కూర్చోలేదు. ఎందుకంటే సినిమా సక్సెస్ కి ఎన్నో అంశాలు కలిసి రావాలి. ూశ్రీంశీ =ఘుఃం - గూండాలా ఉన్నాడనే సినిమాల్లో రౌడీ వేషాలు! అలా కుదరనప్పుడు? విజయం సాధించవు. నటిగా తన బాధ్యత నటించడం సక్సెస్ అన్నది ప్రేక్షకులు ఇవ్వాల్సింది. ఫెయిలైంది అన్న బాధ రెండు రోజులుంటుంది. ఆ తర్వాత అంతా మామూలుగానే ఉంటుంది. ఈ సినిమా విషయంలో ట్రోలింగ్ ను ఎంత మాత్రం పట్టించుకోలేదు. ఈ కాలంలో ట్రోలింగ్ అన్నది సహజంగా మారింది. హిట్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా చిన్న చిన్న విషయాలకే ట్రోలింగ్ జరుగుతుంది. ఇలాంటి నెగిటివిటీని పట్టించుకుంటే జీవితంలో ముందుకు వెళ్లలేం అని చెప్పుకొచ్చింది. ఓటీటీలోనే కాదు అవార్డ్‌లోనూ అదే జోరు -మస్తీ 4- ఫ్లాప్ తో లోపాలను గుర్తించాను. తర్వాత వాటిని ఎలా సరిదిద్దుకోవాలో ఆలోచించి ఓ నిర్ణయం తీసుకు న్నాను. కొన్ని సినిమాలకు ఆడియన్స్ నటీనటులపై నమ్మకంతో వస్తారు. అలాంటి వారిని సంతృప్తి పరచాల్సిన బాధ్యత నాపై అంతే ఉంటుంది. అందుకే తన పాత్ర వరకూ ప్రేక్షకుల్ని ఎప్పుడూ సంతోషంగా థియేటర్ నుంచి పంపించడానికి తన వంతు కృషి చేస్తానంది. ఈ ఇరానియన్ మోడల్ -హలో చార్లీ- సినిమాతో బాలీవుఎడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత -జగ్ జగ్ జీయో-, -రాష్ట్ర కవచ్ ఓం- లాంటి చిత్రాల్లో నటించింది. మరాఠీ, పంజాబీ చిత్రాల్లోనూ నటించింది. టెలివిజన్ పైనా తనదైన ముద్ర వేసింది. -డెవిల్ :ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్- అనే తెలుగు సినిమాలోనూ నటించింది.



# మిస్టరీ కుక్కలతో వృద్ధురాలు.. నెట్‌ఫ్లిక్స్ లో ఈ సినిమా చూశారా?

**ఇక కథ విషయానికి వస్తే.. కేరళ, కర్ణాటక బోర్డర్ లోని ఒక దట్టమైన అడవిలో ఒక వృద్ధురాలు ఒంటరిగా ఉంటుంది.**

ఈ మధ్య కాలంలో చిన్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. కంటెంట్ ఉంటే చాలు బడ్జెట్ తో పనిలేదని నిరూపిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి కోవలోకే వస్తుంది మలయాళ చిత్రం 'ఎకో'. కేవలం 5 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ఏకంగా 50 కోట్లు వసూలు చేసిందట. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ లో తెలుగులో స్ట్రీమ్ అవుతున్న ఈ సినిమా గురించి సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. 'కిష్కింధకాండం' లాంటి మిస్టరీ థ్రిల్లర్ ను అందించిన దింజిత్ అయ్యతన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. మలయాళ సినిమాలు ఇష్టపడే వారికి ఈయన మేకింగ్ స్టైల్ మీద ఒక ఐడియా ఉంటుంది. ఈసారి కూడా అలాంటి ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తోనే వచ్చారు. అడవి నేపథ్యంలో సాగే ఈ కథలో మనం ఊహించని ట్విస్టులు ఉంటాయని చూసిన వారు చెబుతున్నారు. రొటీన్ ఫార్మాట్ కు దూరంగా సాగే కథనం దీని ప్రత్యేకత. రోషన్ ధైర్యానికి ఫలితం? ఇక కథ విషయానికి వస్తే.. కేరళ, కర్ణాటక బోర్డర్ లోని ఒక దట్టమైన అడవిలో ఒక వృద్ధురాలు ఒంటరిగా ఉంటుంది. ఆమెకు తోడుగా కొన్ని భయంకరమైన కుక్కలు ఉంటాయి. తప్పించుకు తిరుగుతున్న ఆమె భర్త కోసం పోలీసులు వెతుకుతుంటారు. అసలు ఆ బామ్మ అక్కడ ఎందుకుంది, ఆ కుక్కల వెనుక ఉన్న మిస్టరీ ఏంటి అనేది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్ సింపుల్ గా అనిపించినా ట్రీట్ మెంట్ కొత్తగా ఉందని అంటున్నారు. సినిమా చూసిన ఆడియన్స్ నుంచి వినిపిస్తున్న ప్రధానమైన పాజిటివ్ పాయింట్ క్లైమాక్స్. చివరి అరగంట సినిమాకు ప్రాణం పోసిందని అంటున్నారు. ముఖ్యంగా కుక్కలకు సంబంధించిన సన్నివేశాలు భయాన్ని పుట్టిస్తాయని, ఆ సౌండ్ డిజైన్ కూడా బాగుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. సస్పెన్స్ ను చివరి వరకు మెయింటైన్ చేయడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడని మెజారిటీ వర్గాల అభిప్రాయం. హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! అయితే ప్రతి మలయాళ సినిమాకు ఉండే చిన్న కంప్లైంట్ దీనికి కూడా ఉంది. కథనం చాలా నెమ్మదిగా సాగుతుందని, ఫాస్ట్ పేస్ కోరుకునే వారికి అక్కడక్కడ బోర్ కొట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. క్యారెక్టర్ల ఎస్టాబ్లిష్ మెంట్ కు ఎక్కువ టైమ్ తీసుకోవడం, కొన్ని చోట్ల లాగ్ అనిపించడం మైనస్ గా చెబుతున్నారు. కానీ థ్రిల్లర్ జానర్ ఇష్టపడే వారికి ఈ స్లో నరేషన్ పెద్దగా ఇబ్బంది పెట్టకపోవచ్చు. మొత్తానికి ఎకో ఒక డీసెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ అని పబ్లిక్ టాక్. ఎలాంటి అంచనాలు లేకుండా చూస్తే మంచి థ్రిల్ ఇస్తుందని అంటున్నారు. ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ క్లీన్ కంటెంట్ కావడం, తెలుగు ఆడియో కూడా అందుబాటులో ఉండటంతో ఈ వీకెండ్ వాచ్ లిస్ట్ లో చేర్చుకోవచ్చు. కమర్షియల్ హంగులు ఆశించకుండా ఒక మంచి మిస్టరీ కథను చూడాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.



# బయ్యర్లకు బోయపాటి హామీ ఇచ్చారా?

**ఈ నేపథ్యంలో బయ్యర్లు తమ నష్టాల వివరాలు దర్శకుడు బోయపాటి శ్రీనుకు వివరించినట్లు సమాచారం. ఏ ప్రాంతంలో ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత మొత్తం తిరిగి వచ్చింది**

టాలీవుడ్ మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను తెరకెక్కించిన అఖండ 2: తాండవం రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమా.. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ అఖండకు సీక్వెల్ గా రూపొందింది. దీంతో భారీ అంచనాల మధ్య సినిమా రిలీజ్ అయినా.. వాటిని అందుకోలేదని చెప్పాలి. బాలయ్య అభిమానులను మూవీ మెప్పించినా.. కామన్ ఆడియన్స్ కు అంతగా ఆకట్టుకోలేదు. వసూళ్లు మొదట్లో కాస్త స్ట్రాంగ్ గా వచ్చినా.. ఆ తర్వాత డౌన్ అయిపోయాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోని అనేక చోట్ల సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను అందుకోలేదు. రోషన్ ధైర్యానికి ఫలితం? కొన్ని చోట్ల 50 శాతం కూడా రికవరీ కూడా అవ్వలేదని సమాచారం. దీంతో అనేక బయ్యర్లు ఇప్పుడు లాస్ జోన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు వారంతా బోయపాటి శ్రీను తాజాగా కలిసినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అఫీషియల్ గా ఆ విషయం తెలియక పోయినా.. కలవడం మాత్రం నిజమేనని ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బయ్యర్లు తమ నష్టాల వివరాలు దర్శకుడు బోయపాటి శ్రీనుకు వివరించినట్లు సమాచారం. ఏ ప్రాంతంలో ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత మొత్తం తిరిగి వచ్చింది, ఎంత నష్టం మిగిలిందన్న అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. దీనిపై బోయపాటి శ్రీను సానుకూలంగా స్పందించారట. హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! తాను చేయగలిగినంత సహాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు సినీ వర్గాల సమాచారం. అంతేకాదు, సినిమా విడుదలకు మద్దతుగా నిలిచిన మ్యాంగో రామ్ తో మాట్లాడాలని బయ్యర్లను కోరినట్లు తెలుస్తోంది. మరికొద్ది రోజుల్లో జీఎస్టీ భాగాన్ని ఇప్పిస్తానని చెప్పారట. బిజినెస్ పరంగా ఆశించిన స్థాయిలో వసూళ్లు రాకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పాలి. అయితే కొంతమంది బయ్యర్లు కలిసి ఇప్పుడు మ్యాంగో రామ్ ను కలిసే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఆ మీట్.. కచ్చితంగా జరుగుతుందా లేదా అన్న విషయంపై అధికారిక సమాచారం మాత్రం లేదు. మ్యాంగో రామ్ ఆ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది కూడా ఎవరూ చెప్పలేం. నిజానికి.. అఖండ 2 రిలీజ్ కు ముందు ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఆ సమయంలో మ్యాంగో రామ్ రంగంలోకి దిగి సహాయం చేశారు. దీంతో ఆయనకు సినిమా ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన ఉందన్న ప్రచారంలో ఉంది. ఏ ఏ ప్రాంతాల్లో హక్కులు ఎంతకు అమ్మారో, ఎంత మొత్తాన్ని రికవర్ చేసుకున్నారో, ఎంత నష్టం వాటిల్లిందన్న వివరాలన్నీ ఆయనకు తెలిసి ఉండవచ్చు. అందుకే బయ్యర్లను బోయపాటి ఆయనను సంప్రదించమని సూచించారని సమాచారం.

# ఎన్టీఆర్ కోసం నీల్ ఫస్ట్ టైమ్ ఇలా...!



ఎన్టీఆర్ అండ్ నీల్ సినిమాల్లో ఇదొక యాక్షన్ ఎపిక్ అని ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ స్టార్ టొవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'డ్రాగన్'. క్రేజీ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ యాక్షన్ డ్రామాని నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. ఎన్టీఆర్ అండ్ నీల్ సినిమాల్లో ఇదొక యాక్షన్ ఎపిక్ అని ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ స్టార్ టొవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ూశ్రీంశీ =ఘుఃం - రోషన్ ధైర్యానికి ఫలితం? కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదొక ఎపిక్ యాక్షన్ సాగా. సున్నితమైన భావోద్వేగాలకు రా అండ్ రస్టిక్ యాక్షన్ సన్నివేశాలని జోడించి దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీలో ఎన్టీఆర్ ఇంత వరకు చేయని, ఊహించని పవర్‌ఫుల్ పాత్రలో బీస్ట్‌గా కనిపిస్తాడని తెలుస్తోంది. ఇక స్టోరీ నేపథ్యం 1969లో చైనా, భూటాన్, ఇండియా గోల్డెన్ ట్రయాంగిల్ సరిహద్దుగా పిలిచే ప్రాంతం చుట్టూ సాగుతుందని ఇన్ సైడ్ టాక్. పీరియాడిక్ ఫిక్షనల్ స్టోరీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ూశ్రీంశీ =ఘుఃం - హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ ల ఫస్ట్ కాంబినేషన్ అనగానే ఈ మూవీపై అంచనాలు తారా స్థాయికి చేరాయి. దానిపై మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఉంటుందని, ఇది ప్రత్యేకమైన స్క్రిప్ట్ అని, ఇంత వరకు ఇండియన్ సినిమాల్లో చూడని యునిక్ స్టోరీ అని, దీనికి ఆకాశమే హద్దు అన్నారు. అంతే కాకుండా ఈ మూవీ ఎలా ఉంటుందన్నది మీ ఊహకు కూడా అందదని, అంచనాలకు మించి ఉంటుందని హైప్ ఇచ్చారు. దానికి ఏమాత్రం తగ్గని స్థాయిలో సినిమా షూటింగ్ జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ూశ్రీంశీ =ఘుఃం - గూండాలా ఉన్నాడనే సినిమాల్లో రౌడీ వేషాలు! కొంత విరామం తరువాత తిరిగి షూటింగ్ ప్రారంభం అయిన ఈ మూవీ కోసం ఫస్ట్ టైమ్ భారీ స్థాయిలో హైదరాబాద్ పరిసరాల్లో సెట్‌ని నిర్మించి అందులో షూటింగ్ చేస్తున్నారట. ప్రశాంత్ నీల్ సినిమాల్లో భారీ సెట్‌లని నిర్మించడం అనేది చాలా అరుదు. కేజీఎఫ్ నుంచి సలార్ వరకు ఎలాంటి సెట్‌లు వాడకుండా రియల్ లొకేషన్‌లలోనే షూటింగ్ చేశారు. కానీ ఫస్ట్ టైమ్ ఎన్టీఆర్ 'డ్రాగన్' కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌లో సెట్ వేయడం ఆసక్తికరంగా మారింది. తాజాగా నిర్మించిన భారీ సెట్‌లో నెల రోజుల పాటు షూటింగ్ చేయనున్నారట. ూశ్రీంశీ =ఘుఃం - ఓటీటీలోనే కాదు అవార్డ్‌లోనూ అదే జోరు ఇందులో ఎన్టీఆర్‌పై పలు కీలక ఘట్టాలని షూట్ చేస్తారని ఇన్ సైడ్ టాక్. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సెట్ వేయడమే ఫస్ట్ టైమ్ అంటే అది కూడా తెలుగు స్టేట్‌లోని హైదరాబాద్‌లో వేయడం తొలి సారని చెబుతున్నారు. రుక్మిణీ వాసంత్ తో పాటు కయదు లోహర్ కూడా మరో హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని, పవర్‌ఫుల్ క్యారెక్టర్లలో అనిల్ కపూర్, మలయాళ స్టార్ టొవినో థామస్ నటిస్తున్నారని, ఎన్టీఆర్‌పై షూట్ చేసే యాక్షన్ ఘట్టాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది

# దీపిక బర్త్ డే స్పెషల్.. తెలుగు ఫేవరెట్ హీరో ఎవరంటే?

బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ అందుకొని.. కెరియర్లో ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు టాప్ మోస్ట్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది దీపికా పదుకొనే. ఈరోజు ఆమె పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధించిన కొన్ని విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. 2006లో ఇంద్రజిత్ లంకేష్ దర్శకత్వం వహించిన కన్నడ సినిమా 'ఐశ్వర్య' ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఈ సినిమా తెలుగు చిత్రం మన్మధుడుకి రీమేక్. ఇందులో ఉపేంద్ర హీరోగా నటించారు. ఈ సినిమా కమర్షియల్ గా మంచి విజయం సాధించింది. ూశ్రీంశీ =ఘుఃం - రోషన్ ధైర్యానికి ఫలితం? ఇక తర్వాత 2007లో ఓం శాంతి ఓం అనే సినిమా ద్వారా బాలీవుడ్ సినీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఏకంగా మూడు ఫిలింఫేర్ అవార్డులు దక్కించుకుంది. ఇకపోతే బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకోవడమే కాకుండా అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోయిన్గా కూడా పేరు సంపాదించింది. ప్రస్తుతం ఒక్కో చిత్రానికి 15 నుండి 20 కోట్లు తీసుకుంటున్న ఈమె బాలీవుడ్ లోనే కాదు తెలుగులో కూడా సినిమాలు చేస్తోంది. హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! అలా తొలిసారి కల్కి 2898ూాణ చిత్రంలో కనిపించింది. అక్కడ తన అద్భుతమైన నటనతో యాక్షన్ పర్ఫామెన్స్ తో అందరి దృష్టిని ఆకర్షించింది దీపికా పదుకొనే. ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో వస్తున్న ూూా 22 ఇూా6 అనే సినిమాలో నటిస్తోంది. హాలీవుడ్ వీఎఫ్ఎక్స్ సంస్థలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నాయి. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్లో నిర్మిస్తున్న ఈ చిత్రంలో దీపికా పదుకొనే హీరోయిన్గా నటిస్తోంది. గూండాలా ఉన్నాడనే సినిమాల్లో రౌడీ వేషాలు! ఇదిలా ఉండగా ప్రస్తుతం తెలుగు సినిమాలలో అవకాశాలు అందుకుంటున్న ఈమెకు.. తెలుగులో ఉన్న స్టార్ హీరోలు అందరి కంటే ఆ హీరో అంటే చాలా ఇష్టమని చెప్పుకొచ్చింది. అసలు విషయంలోకి వెళ్తే.. అర్జున్ కపూర్ హీరోగా, దీపికా పదుకొనే హీరోయిన్గా హోమీ అదాజానియా దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఫైండింగ్ ఫెనీ. ఈ సినిమా ప్రమోషన్ కోసం హైదరాబాద్ కి వచ్చిన ఈమె టాలీవుడ్ లో తన ఫేవరెట్ హీరో గురించి చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది ఆమె మాట్లాడుతూ..“ తెలుగులో నాకు ఇష్టమైన హీరో మహేష్ బాబు. తెలుగు సినిమాలలో నటించాలని నేను గతంలో చాలా ఎదురు చూశాను. కానీ ఇప్పుడు అవకాశాలు వస్తున్నా.. నాకు సమయం లేక నటించడం లేదు అంటూ చెప్పుకొచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం వరుసగా తెలుగులో అవకాశాలు అందుకోవడమే కాకుండా అందులో నటిస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది దీపిక పదుకొనే. ఇక దీపికా పదుకొనేకి మహేష్ బాబు ఇష్టమని తెలియడంతో అటు మహేష్ బాబు అభిమానులు కూడా ఈమెకు



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com